Published from Eluru PRGI NO:APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

ఏలూరు ELURU | సంపుటి:01 | సంచిక:241 | మంగళవారం | సెప్టెంబరు 16, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :12 | వెల: 3 రూ

Vol.No.01 Issue No.241 Tuesday 16,September 2025 Editor: Ankireddypalle Ramamohan Reddy Pages 12 Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana


## ఎన్టీఆర్ వైద్య సేవలకు బ్రేక్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ వైద్య సేవల ఓపీడీని నిలిపివేస్తున్నట్లు ప్రైవేటు ఆస్పత్రుల అసోసియేషన్(ASHA) ప్రకటించింది. అన్ని అస్పత్రుల్లో ఎన్టీఆర్ వైద్య సేవలు ఇప్పటి వరకూ కానసాగించామని, రూ.2,000 కోట్ల వరకూ చెల్లించాలని కోరింది. పలుమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ బకాయిలు విడుదల చేయకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ప్రభుత్వానికి లేఖ రాసింది. ఆస్పత్రుల నెలవారీ నిర్వహణను చేయలేకపోతున్నామని, బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరింది. ఇప్పటికే సామర్థ్యానికి మించి సేవలు అందించామని, బకాయిలు ఇవ్వలేని నేపథ్యంలో ఎన్టీఆర్ వైద్య సేవల ఓపీడీని కొనసాగించలేమని స్పష్టం చేసింది.

# యూరియా కొరత లేదు

## యూరియా వినియోగం తగ్గించే రైతులకు ప్రోత్సాహకాలు



**❖ బస్తాకు రూ.800 ప్రొత్సాహకం రైతులకు ఇద్దాం ❖ రాష్ట్రానికి కేంద్రమిచ్చే ప్రొత్సహాకాలను రైతులకే ఇద్దాం ❖ సెంటు పట్టా తీసుకోవడానికి ముందుకురాని వారికి ప్రత్యామ్నాయం చూపండి ❖ నియోజకవర్గానికో యానిమల్ హాస్టల్ ❖ కలెక్టర్ల సదస్సులో ప్రాథమిక, పరిశ్రమలు, సేవల రంగాలపై సీఎం చంద్రబాబు సమీక్ష**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

కలెక్టర్ల కాన్ఫరెన్స్ తొలిరోజు సమావేశంలో ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. రైతులు, యూరి యా వినియోగం, ఆక్వా రైతులు, సెంటు పట్టా లబ్దిదారులకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన నిర్ణయాలను సీఎం చంద్రబాబు తీసుకున్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఐదో బ్లాకులో జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్సులో ప్రాథమిక, పరిశ్రమలు, సేవల రంగాలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు.

☞ 2వ పేజీలో

# మానవీయ కోణంలో పని చేయండి... క్షేత్ర స్థాయిలో పర్యటించండి



**❖ డబుల్ ఇంజిన్ సర్కార్.... డబుల్ డిజిట్ గ్రోత్ ❖ వారసత్వ ఆస్తులను ఆక్రమించే వాళ్ల ఆటలు కట్టించాలి ❖ జీఎస్టీ సంస్కరణల ఫలాలు అందరికీ అందాలి ❖ నాలుగో కలెక్టర్ల కాన్ఫరెన్స్ తొలి రోజు సమావేశంలో సీఎం దిశా నిర్దేశం ❖ కొత్తగా నియమితులైన కలెక్టర్లకు ప్రజల తరపున అభినందనలు తెలిపిన సీఎం**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

"కలెక్టర్లు, అధికారులు మానవీయ కోణంలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. ఆఫీసులో కూర్చొని పేపర్ మీద చూస్తే అంతా చక్కగా ఉంటుంది.. సవ్యంగానే కన్పిస్తుంది. క్షేత్ర స్థాయిలో పర్యటించాలి. వాస్తవాలు గ్రహించాలని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. సచివాలయంలోని ఐదో బ్లాకులో సోమ వారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్ ప్రారంభం అయింది. తొలి రోజున వివిధ అం శా లపై చర్చించారు. జి ల్లాల్లో ప్రగతి, సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్షించడంతో పాటు... కేటగిరీల వారీగా శాఖలపై సీఎం సమీక్షిం చారు. లాజిస్టిక్స్, ఇన్ఫ్రా, స్వచ్ఛాంధ్ర, సర్క్యులర్ ఎకానమీ వంటి అంశాలపై చర్చించారు. సూపర్ సిక్స్, పీ4 అమలు వంటి అంశాల అమలు ఏ విధంగా జరుగుతున్నాయోననే అంశాన్ని కలెక్టర్లకు వివరించారు. నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగు ణంగా పని చేయాలని, అలాగే జీఎస్డీపీ గ్రోత్ వంటి అంశాలపై సీఎం దిశా నిర్దేశం చేశారు. ఈ సంద ర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడు తూ.. ." కొత్తగా నియమితులైన కలెక్టర్లకు ప్రజలు,కేబినెట్ తరపున శుభాభినందనలు. కలెక్టర్లు తమను తాము నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది.

☞ 2వ పేజీలో



## ప్రతి మంగళవారం 'ఇండస్ట్రీ డే'

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడిదారుల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పెట్టుబడిదారుల సమస్యలను నేరుగా పరిష్కరించడానికి ప్రతి మంగళవారం 'పరిశ్రమ దినోత్సవం'గా పాటిస్తుంది. రాష్ట్రం రూ.10.06 లక్షల కోట్ల పెట్టుబడులను ఆమోదించింది. పారిశ్రామిక వృద్ధి, ఉద్యోగ సృష్టిని పెంచడానికి ఐదు ప్రధాన రక్షణ క్లస్టర్‌లను ప్రకటించింది. పరిశ్రమల శాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్ యువరాజ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో సోమవారం జరిగిన ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని అనుసరించి ఈ చొరవ చేపట్టామని, పరిశ్రమలు ఎదుర్కొంటున్న క్షేత్ర స్థాయి సమస్యలకు త్వరిత పరిష్కారం లభిస్తుందని అన్నారు. జిల్లా కలెక్టర్లు తమ జిల్లాల్లో పెట్టుబడులు పెట్టే ప్రతి వ్యవస్థాపకుడిని వ్యక్తిగతంగా కలవాలని, భూసేకరణ విధానాలను సరళీకృతం చేయాలని, ప్రాజెక్టు అమలుకు కఠినమైన కాలపరిమితిని నిర్ణయించాలని, జాప్యాలను నివారించడానికి ప్రతి ఆర్థిక కేంద్రానికి నోడల్ అధికారులను నియమించాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర GSDPలో పారిశ్రామిక రంగం 44 శాతం వాటా కలిగి ఉందని, ముఖ్యంగా పారిశ్రామిక అభివృద్ధికి

☞ 2వ పేజీలో

## నేపాల్ లో కొలువుదీరిన మధ్యంతర ప్రభుత్వం.. నూతన మంత్రివర్గాన్ని ప్రకటించిన ప్రధాని సుశీల

**❖ తాత్కాలిక ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన మాజీ సీజే సుశీల కర్కి ❖ కొత్త మంత్రివర్గంలో ముగ్గురు కీలక మంత్రుల నియామకం ❖ విద్యుత్ కష్టాలు తీర్చిన కుల్మాన్‌కు కీలకమైన ఇంధన, మౌలిక శాఖ**

ఖాట్మాండు : నేపాల్ తాత్కాలిక ప్రధాని సుశీల్ కర్కి మంత్రివర్గ విస్తరణ చేపట్టారు. రామ్‌షోర్ ఖనాల్, కుల్మాన్ ఘిసింగ్, ఓంప్రకాష్ ఆర్యల్‌లతో నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ సోమవారం మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయించారు. ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రెండు రోజుల తర్వాత కర్కి ఆదివారం రామెషోర్ ఖనాల్‌ను ఆర్థికమంత్రిగా, విద్యుత్ మంత్రిగా కుల్మాన్ ఘిసింగ్ మరియు హోంమంత్రిగా ఓం ప్రకాష్ ఆర్యల్‌లతో మంత్రివర్గాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే.ఆర్థికమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రామ్‌షోర్ ఖనాల్ , మాజీ ఆర్థిక కార్యదర్శిగా విధులు నిర్వర్తించారు. ఆర్థిక సంస్కరణలకు సంబంధించి 400 పేజీలకు పైగా సిఫారసును ఇటీవల నేపాల్ మాజీ ప్రధాని కె.పి.శర్మ ఓలి ప్రభుత్వాని కి సమర్పించారు. నేపాల్ రాష్ట్ర బ్యాంక్, నేపాల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ, వ్యవసాయ అభివృద్ధి బ్యాంక్, నేపాల్ టెలికాం కంపెనీ, మరియు నేపాల్ ఎయిర్‌లైన్స్ కార్పోరేషన్ సహా పలు ప్రముఖ ప్రభుత్వ రంగ సంస్థల్లో కీలక పదవులు చేపట్టిన ఖనాల్ నేపాల్ ఆర్థికరంగంలో సవరణల కోసం దీర్ఘకాలంగా పోరాటం చేస్తున్నారు.విద్యుత్ మంత్రి కుల్మాన్ ఘిసింగ్ నేపాల్ విద్యుత్ అథారిటీ మాజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా పనిచేశారు. దీర్ఘకాలిక విద్యుత్ అంతరాయాలకు చెక్‌పెడుతూ.. 2016 తర్వాత మొదటిసారిగా ప్రజల కు 24 గంటల పాటు విద్యుత్‌ను అందించారు. ఈ విజయాన్ని పలు వురు ' అద్భుతం'గా అభివర్ణించా రు. హోంమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆర్యల్ సుప్రీం కోర్టు న్యాయ వాదిగా, అవినీతిని సవాలు చేయడంలో మరియు ఉన్నత స్థాయి ప్రజా ప్రయోజన





వ్యాజ్యాలను దాఖలు చేయడంలో ప్రసిద్ధి పొందారు. నేపాల్ ప్రధాని కార్కికి సన్నిహితులైన ఆయన, పార్లమెంట్ రద్దుపై ప్రతిష్టంభనను పరిష్కరించేందుకు అధ్యక్షుడు రామ్ చంద్ర పౌడెల్‌తో చర్చలుజరపడంలో కీలక పాత్ర పోషించారు.

## వికసిత్ భారత్‌కు మహిళల నేతృత్వంలోని అభివృద్ధి ప్రధానం: లోక్‌సభ స్పీకర్

ప్రజాభూమిప్రతినిధి,తిరుపతి

ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో 'తిరుపతి తీర్మానం' అవలంబనతో ముగిసిన మహిళా సాధికారతపై పార్లమెంటరీ మరియు శాసనసభ కమిటీల మొదటి జాతీయ సమావేశంలో మహిళలకు స్థిరమైన ఆర్థిక సాధికారత నమూనాల అవసరాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నొక్కిచెప్పారు.. మహి ళా సాధికారతకు అంకితమైన చారిత్రాత్మక పార్లమెం టరీ సమావేశ వేడుకలో లోక్‌సభ స్పీకర్ తన వ్యాఖ్యలను చేస్తూ, మహిళా సాధికారత సామాజిక ఆవశ్యకత మాత్రమే కాకుండా ఆర్థిక అవసరం కూడా అని నొక్కి చెప్పారు. మహిళల ఆరోగ్యం, విద్య, నైపుణ్యాలు మరియు వ్యవస్థాపకతలో పెట్టుబడి పెట్టడం ద్వారా, భారతదేశం మానవ మూలధనం యొక్క విస్తారమైన రిజర్వాయర్‌ను అన్‌లాక్ చేయగలదని, అలాగే అభివృద్ధి యొక్క స్థిరమైన సామాజిక-ఆర్థిక నమూనాను నిర్మించగలదని ఆయన అన్నారు.2047 నాటికి వికసిత్ భారత్ దిశగా భారతదేశం సాగించే ప్రయాణంలో మహిళల నాయకత్వం మరియు సహకారం




చాలా కీలకమైనదని శ్రీ బిర్లా ఈ సందర్భంగా నొక్కిచెప్పారు. కేంద్రం మరియు రాష్ట్రాలలో తమ అనుభవాల ద్వారా శాసనసభ్యులు సమావేశమై తమ ఆలోచనలను పంచుకోవడానికి ఇటువంటి సమావేశాలు ఒక చక్కని వేదికను అందిస్తాయని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ ముగింపు ప్రసంగం చేశారు.

☞ 2వ పేజీలో

## వక్ఫ్ సవరణ చట్టం-2025పై మొత్తంగా స్టే విధించేందుకు నిరాకరించిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : వక్ఫ్ సవరణ చట్టం-2025పై మొత్తంగా స్టే విధించేందుకు సుప్రీంకోర్టు సో మ వారం నిరాకరించింది. మొత్తం చ ట్టాన్ని నిలిపివేయడానికి ఎటువంటి కేసు వేయలేదని, కానీ కొన్ని విభాగాలకు కొంత రక్షణ అవ స రం భారత ప్రధాన న్యాయమూర్తి బి. ఆర్. గవాయ్, జస్టిస్ ఎ.జి.మసిహ్‌లతో కూడి న ధర్మాసనం వ్యాఖ్యానించింది.చట్టం రా జ్యాం గ బద్ధతను సవాలు చేసే పిటిషన్లు నిర్ణయించబడి వరకు ఈ నిబంధనలను నిలిపి వేశారు. కోర్టు తన అంచనా ఎప్పుడూ చట్టం యొక్క రాజ్యాంగ బద్ధతకు అనుకూలంగా ఉంటుందని, అరుదైన కేసుల్లో మాత్రమే కోర్టు జోక్యం చేసుకోవాలని పేర్కొంది.వ్యక్తిగత పౌరుల హక్కులపై తీర్పు చెప్పడానికి జిల్లా కలెక్టర్ అనుమతించబడరని, ఇది అధికారాల విభజనను ఉల్లంఘిస్తుందని పేర్కొంది. కలెక్టర్‌కు అధికారాలను కట్టబెట్టిన ఈ నిబంధనను నిలిపివేస్తున్నట్లు తెలిపింది.




## కృత్రిమ మేధపై కేంద్రం కీలక వైఖరి.. నిర్మల సీతారామన్ స్పష్టత

న్యూఢిల్లీ:కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ - AI) సాంకేతికత ఒక స్ప్రింటర్ వలె వేగంగా పరుగెడుతోందని, దానికి అనుగుణంగా నియంత్రణ వ్యవస్థ కూడా అంతే వేగంతో కదలాల్సి ఉంటుందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూనే నైతిక విలువలను విస్మరించకుండా బాధ్యతాయుతమైన వినియోగాన్ని నిర్ధారించాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు.సోమవారం ఢిల్లీలో నీతి ఆయోగ్ రూపొందించిన "వికసిత భారత్ కోసం ఏఐ: ఆర్థిక వృద్ధికి అవకాశాలు" అనే నివేదికను ఆమె ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ, కృత్రిమ మేధ నిరంతరం అభివృద్ధి చెందుతున్న సాంకేతికత అని, దాని విష యంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "సాంకేతికతను పూర్తిగా తుడిచి పెట్టేలా నియంత్రణ ఉండకూ డదు. బాధ్యతాయుతమైన వినియోగాన్ని ప్రోత్సహించేందుకే మాకు నిబం ధనలు అవసరం" అని ఆమె వివరించారు.ఏఐ రంగంలో ప్రపంచ పరిణామాలకు అనుగు ణంగా వెళ్లడమే కాకుండా ఈ సాంకేతికత వినియోగంలో భారత్ నాయకత్వ పాత్ర పోషించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ దిశగా నాస్కామ్ వంటి భాగస్వామ్య పక్షాలతో ప్రభుత్వం నిరం తరం చర్చిస్తోందని అన్నారు. కేంద్ర బడ్జెట్ లో ప్రకటించిన విధంగా విద్య, వ్యవసాయం, ఆరోగ్యం, పట్టణ మౌలిక సదుపాయాల వంటి రంగాల్లో ప్రత్యేక ఏఐ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు గుర్తుచేశారు. మెరుగైన నగరాలు, జీవన ప్రమాణాల కోసం ఏఐ పరిష్కారాలను అందిం చాలని ఆమె ఆకాంక్షించారు.అదే సమయం లో ఏఐ వల్ల ఎదురయ్యే సవాళ్ల పట్ల కూడా మంత్రి హెచ్చరించారు. ముఖ్యంగా ఉద్యోగా లపై దాని ప్రభావాన్ని జాగ్రత్తగా గమనించాలని, దేశ జనాభా ప్రయోజనానికి ఎలాంటి నష్టం కలగకుండా చూసుకోవాలని అన్నారు. వివిధ ఏఐ అప్లికేషన్లను పరీక్షించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఒక ప్రత్యేక శాండ్ బాక్స్‌ను అభివృద్ధి చేస్తోందని ఆమె వెల్లడించారు. వికసిత భారత్ లక్ష్య సాధనలో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందని, అయితే ఆ ప్రయాణం బాధ్యతాయుతంగా సాగాలని ఆమె పునరుద్ఘాటించారు.

**❖ వేగంగా విస్తరిస్తున్న కృత్రిమ మేధ ❖ సాంకేతికతతో పాటే నియంత్రణ పరుగెత్తాలన్న నిర్మలా సీతారామన్ ❖ ఆవిష్కరణలను అడ్డుకోని రీతిలో నిబంధనలు ఉండాలని స్పష్టీకరణ ❖ ఏఐలో భారత్ నాయకత్వ పాత్ర పోషించడమే లక్ష్యమన్న కేంద్ర మంత్రి ❖ ఉద్యోగాలపై ఏఐ ప్రభావాన్ని జాగ్రత్తగా అంచనా వేయాలని సూచన ❖ నీతి ఆయోగ్ నివేదిక విడుదల కార్యక్రమంలో మంత్రి కీలక వ్యాఖ్యలు**

## చరిత్ర చెరిపేస్తే చెరగదు: విడదల రజని

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-

వైసీపీ హయాంలో రాష్ట్రంలో ప్రారంభించిన ఐదు ప్రభుత్వ మెడికల్ కాలేజీల అంశంపై మాజీ మంత్రి విడదల రజని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "చరిత్ర చెరిపేస్తే చెరగదు" అంటూ ఆమె ఎక్స్ వేదికగా ఒక పోస్ట్ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో తీసుకున్న కీలక నిర్ణయాలను, సాధించిన ప్రగతిని ప్రజల ముందు ఉంచే ప్రయత్నం చేశారు.సరిగ్గా రెండేళ్ల క్రితం, అంటే 2023 సెప్టెంబర్ 15న, వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒకే సారి ఐదు ప్రభుత్వ వైద్య కళాశాలలను చారిత్రాత్మక రీతిలో ప్రారంభించుకున్నామని తెలిపారు. విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల పట్టణాల్లో ఈ కళాశాలలు ప్రారంభమైనట్లు తన పోస్టులో పేర్కొన్నారు.ఈ మెడికల్ కాలేజీల ఏర్పాటును



కేవలం విద్యా సంస్థల ప్రారంభోత్సవంగా చూడకూడదని విడదల రజని అభిప్రాయపడ్డారు. "ఇవి కేవలం కాలేజీలు కావు.... రాష్ట్ర ప్రజల ఆరోగ్య భవిష్యత్తు కోసం వైఎస్ జగన్ తీసుకున్న చారిత్రక నిర్ణయం.. ఇది వైసీపీ ముద్ర" అని ఆమె తన పోస్టులో స్పష్టం చేశారు. ఈ కళాశాలల ఏర్పాటు వెనుక జగన్ దార్శనికత ఉందని ఆమె కొనియాడారు.

# సంపాదకీయం

## జూబ్లీహిల్స్ ఉపపోరుపై హైప్ పెంచి రేవంత్ రిస్కు తీసుకుంటున్నారా?



అనూహ్య రీతిలో అనారోగ్యానికి గురైన జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చౌదరి మరణంతో ఉప పోరును తెర మీదకు తీసుకొచ్చింది. త్వరలో జరిగే ఈ ఉప ఎన్నికలో విజయం సాధించేందుకు ముఖ్య మంత్రి రేవంత్ పెద్ద ఎత్తున కసరత్తు చేస్తున్నారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా.. హైదరాబాద్ మహాన గరం నుంచి ఒక్కరంటే ఒక్క ఎమ్మెల్యే కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి గెలవకపోవటం తెలిసిందే. అనూహ్య రీతిలో కారు ప్రమా దంలో కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మరణం నేపథ్యంలో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీగణేశ్ విజయం సాధించటం ద్వారా కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ మహాన గరంలో ఖాతా తెరిచింది.త్వరలో జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవటం ద్వారా.. తన సత్తా చాటాలని భావిస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఆసక్తికరమైన అంశం ఏమంటే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోకే వస్తుంది. దీనికి తోడు నగరంలో కాంగ్రెస్ పట్టు సాధిస్తుందన్న సంకేతాల్ని ఇచ్చేందుకు జూబ్లీహిల్స్ ఉప పోరును సంకేతంగా చూపిం చాలని రేవంత్ తపిస్తున్నారు. నిజానికి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పెద్దగా క్యాడర్ లేదు.అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిగా మాజీ క్రికెటర్ అజారుద్దీన్ ను రంగంలోకి దించినప్పటికీ ఓటమి తప్ప లేదు. ఇటీవల ఆయన్ను ఎమ్మెల్సీగా ఎంపిక చేసిన నేపథ్యంలో మరో అభ్యర్థి రంగంలోకి దిగటం ఖాయమని చెప్పక తప్పదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో జూబ్లీహిల్స్ ఉపపోరులో కాంగ్రెస్ విజయం సాధించాలంటే ప్రస్తుతం బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూ.. అనర్హత వేటు వేలాడుతున్న దానం నాగేందర్ సరైన అభ్యర్థిగా చెబుతున్నారు. మిగిలిన ఆశావాహులతో పోలిస్తే ఈ నియోజకవర్గం మీద దానంకు పట్టు ఉండటం.. ఇక్కడి ఓటర్లలో ఫలితాన్ని డిసైడ్ చేసే మైనార్టీ ఓటు బ్యాంకును తన వైపునకు మళ్లించే సత్తా దానంకు మాత్రమే ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అభ్యర్థి ఎవరన్న దానిపై స్పష్టత రానప్పటికి.. జూబ్లీహిల్స్ ఉప పోరును తాను వ్యక్తిగతంగా తీసుకుంటున్న విషయాన్ని సీఎం రేవంత్ తన చేతలతో స్పష్టం చేస్తున్నారు. హైదరాబాద్ మహానగరంలో మరే నియోజకవర్గంలో లేని విధంగా జూబ్లీహిల్స్ మీద ప్రత్యేకంగా ఫోకస్ చేస్తున్నారు. పలువురు మంత్రుల్ని తరచూ నియోజకవర్గంలోఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహించేలా ప్లాన్ చేయటమే కాదు.. ఉపపోరులో పార్టీ గెలుపు కోసం పార్టీలోని ప్రతి ఒక్కరూ పని చేయాలన్న పిలుపును ఇస్తున్నారు ముఖ్యమంత్రి రేవంత్.నిజానికి ఆయన వ్యక్తిగతంగా ప్రదర్శిస్తున్న ప్రత్యేక ఆసక్తితో జూబ్లీహిల్స్ ఉపపోరు మీద హైప్ అంతకంతకూ పెరుగుతోంది. ఇలా వ్యవహరించటం ద్వారా సీఎం రేవంత్ రిస్కు తీసుకుంటున్నారా? అన్న వాదన వినిపిస్తోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఉపపోరు ఫలితం ముఖ్యమంత్రి భావిస్తున్నట్లుగా కాకుండా ప్రతికూల ఫలితమే ఏర్పడితే.. ఆయన ఇమేజ్ కు భారీ డ్యామేజ్ తప్పదని చెప్పాలి. సీఎమ్మే ప్రత్యేకంగా ఫోకస్ చేసిన తర్వాత పార్టీ ఓటమి.. ముఖ్యమంత్రి మీదనే కాదు.. ప్రభుత్వం మీదా పడుతుంది. అందుకే.. తెర వెనుక పక్కాగా ప్లానింగ్ చేసుకొని ఉపపోరు షెడ్యూల్ విడుదలైన నాటి నుంచి అస్త్రాల్ని ఒక్కొక్కటిగా బయటకు తీయటం ఒక ఎత్తు. అందుకు భిన్నంగా జూబ్లీహిల్స్ ఉపపోరు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ ఆలోచనలు వేరుగా ఉన్నట్లు చెబుతున్నారు. ఉపపోరు వేళకే అధికార పార్టీకి ఫీల్ గుడ్ ఫ్యాక్టర్ గా తీసుకురావటం.. ప్రత్యర్థులను ఆత్మరక్షణలో పడేసేలా కార్యక్రమాల్ని చేపట్టటం ద్వారా వారిలో ఓటమి భయాన్ని ప్రచారంలోనే కనిపించేలా చేస్తే.. తాము విజయాన్ని సొంతం చేసుకునే అవకాశం ఉంటుందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. సీఎం రేవంత్ వ్యూహంలో భాగంగా జూబ్లీహిల్స్ ఉపపోరు అధికార పార్టీకి అనుకూలంగా ఉంటుందన్న హైప్ తీసుకొచ్చే దిశగా అడుగులు పడుతున్నాయి. అదెంతవరకు వర్కువుట్ అవుతుందన్నది తేలాలంటే మరికొంత కాలం వెయిట్ చేయక తప్పదు.

## యూరియా వినియోగం తగ్గించే రైతులకు ప్రోత్సాహకాలు

మొదటిపేజీ తరువాయి

జీఎస్డీపీ పెంపునకు ఆయా రంగాల్లో అభివృద్ధి సాధించాలని సూచించారు. సమావేశంలో ప్రస్తావనకు వచ్చిన వివిధ అంశాలపై చర్చించారు. వ్యవసాయంపై చర్చ సందర్భంగా యూరియా సరఫరా గురించి ప్రస్తావనకు వచ్చింది. రాష్ట్రంలో యూరియా కొరత లేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మరింత పక్కా ప్రణాళికతో వెళ్లాలని సీఎం అధికారులకు, కలెక్టర్లకు సూచించారు. ఈ క్రమంలో యూరియా వినియోగం వల్ల ప్రజారోగ్యం దెబ్బతింటుందనే అంశం సద స్సులో చర్చకు వచ్చింది. యూరియా వినియోగం పెరిగితే.. క్యాన్సర్ వ్యాధి వచ్చే ప్రమాదం చాలా ఎక్కువగా ఉందని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. యూరియా విని యోగం ఎక్కువైతే... ప్రమాదం ఏ స్థాయిలో ఉంటుందోననడానికి పంజాబ్ రాష్ట్రం ఓ కేస్ స్టడీ అని సీఎం చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రం క్యాన్సర్ కేసుల్లో టాప్-5లో ఉందని... యూరియా వినియోగం మరింతగా పెరిగితే.. టాప్-1కు వెళ్లిపోతుందని చంద్రబాబు అన్నారు. ఈ క్రమంలో యూరియా వాడకం తగ్గించే అంశంపై రైతుల్లో అవగాహన కల్పించాల్సిన అవ సరం ఉందని చంద్రబాబు సూచించారు. ఇదే సందర్భంలో యూరియా వినియోగం తగ్గించిన రైతులకు ప్రోత్సహకాలిచ్చే విధానం తీసుకురావాలని చంద్రబాబు సూచించారు. యూరి యా వినియోగం తగ్గిస్తే... పీఎం ప్రణామ్ కింద బస్తాకు రూ. 800ను ప్రోత్సాహకంగా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తుంది కానీ... రైతులకు ఇవ్వడం లేదని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం ఆ డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం కంటే... రైతులకు ఇవ్వడం ముఖ్యమన్నారు. రాష్ట్రానికి వచ్చే సబ్సిడీని రైతులకే ఇవ్వాలని చంద్రబాబు సూచించారు. దీనికి సంబంధించిన విధి విధానాలను త్వరలో రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

### బలభద్రపురంపై అధ్యయనం చేయండి

బలభద్రపురంలో క్యాన్సర్ కేసుల నమోదు అవుతున్న అంశాన్ని మంత్రి నాదెండ్ల ప్రస్తావించారు. ఆ గ్రామంలో ఎరువులు, యూరియా వినియోగం కూడా ఎక్కువగా ఉందనే రీతిలో అధికారులు చెబుతున్నారని మంత్రి పేర్కొన్నారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందించారు. బలభద్రపురంలో క్యాన్సర్ కేసుల నమోదు కావడంపై అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఎరువులు, పురుగుమందుల వినియోగం వల్లే ఈ పరిస్థితి వచ్చిందా..? అనే అంశాన్ని కూడా పరిశీలించాలని సీఎం సూచించారు. రసాయన ఎరువుల కారణంగా మన మిరపను చైనా తిరస్కరించిందని, ప్రజలు తినే వెరైటీలనే పండించేలా రైతుల్లో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి చెప్పారు. డిమాండ్, సప్లైకి అనుగుణంగా పంటలు పండించేలా రైతులను చైతన్య పరచటంలో కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఉద్యాన ఉత్పత్తులు, ఎగుమతుల విషయంలో క్లస్టర్ అప్రోచ్ ఉండాలని చెప్పారు. కోనసీమ కంటే అనంతపురం తలసరి ఆదాయం, జీఎస్డీపీ ఎక్కువ ఉందని గుర్తు చేశారు. వివిధ వాణిజ్య, ఉద్యాన పంటల కారణంగా ఆయా జిల్లాల్లో పరిస్థితి మారుతుందని వివరించారు. ఆయిల్ పామ్ తోటల సాగు ఉమ్మడి గోదావరి జిల్లాలకు గేమ్ ఛేంజర్ గా మారిందని చెప్పారు. ఇక ఏజెన్సీలో కాఫీ కంటే మిరియాలు ఎక్కువ ఆదాయం తెచ్చిపెడుతున్నాయని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా వస్తున్న సమస్యలతో కొన్ని పంటలపై ప్రభావం పడుతోందని అన్నారు. హెచ్డీ బర్లీ పొగాకు 20 మిలియన్ కేజీలు కొనుగోలు చేశామని చెప్పారు. మామిడికి కిలో రూ.4 చొప్పున రూ.200 కోట్ల వరకూ రైతులకు చెల్లించామన్నారు. ఉల్లి పంట కొనుగోలు విషయంలో ప్రతిపక్షం డ్రామాలు ఆడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం క్వింటాను రూ.1200తో కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. ఏం చేస్తే రైతులకు లాభం వస్తుందో అధ్యయనం చేసి ఆయా మార్గాలు రైతులు అనుసరించేలా చైతన్యపర్చాలని సీఎం చెప్పారు. రైతులకు నష్టం రాకుండా రవాణా ఛార్జీలు భరించి ప్రాసెసింగ్ కు పంపించేందుకు అవకాశం ఉందని.. ఈ తరహాలోనే కలెక్టర్లు ఆలోచనలు చేయాలని చంద్రబాబు సూచించారు.

### ఆక్వా పరిశ్రమను ఆదుకుంటాం... పాడి పరిశ్రమను అభివృద్ధి చేస్తాం

ఇక రాష్ట్రంలో ఆక్వా రంగాన్ని ఆదుకునేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. ఇప్పటికే కేంద్రానికి లేఖలు రాశామని చెప్పారు. ఏపీలో 5 లక్ష ల ఎకరాల్లో ఆక్వా కల్చర్ ఉందని... ఇప్పటికే రూ. 1.50కే యూనిట్ విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించిన విషయా న్ని సీఎం గుర్తు చేశారు. రాయితీ విద్యుత్ అందించేందుకు జోన్-నాన్ జోన్ కింద విభజించారని... రిజిస్ట్రేషన్ చేయిం చుకోని వారికి ఇంకా రాయితీ విద్యుత్ అందడం లేదని.. నెల రోజుల్లో రిజిస్ట్రేషన్లు పూర్తి చేయించాలని చంద్రబాబు ఆదేశించారు. ఇక ఆక్వా ఉత్పత్తులకు ట్రేసబులిటీ, సర్టిఫికేషన్ తప్పకుండా ఉండాలని స్పష్టం చేశారు. సర్టిఫికేషన్ లేకుండా ఆక్వా సాగు చేస్తే... వాటికి డిమాండ్ ఉండదని చెప్పారు. అలాగే పౌల్ట్రీ వేస్ట్ ఇష్టానుసారంగా పడేయకుండా చూసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. నియోజకవర్గానికో యానిమల్ హాస్టల్ నిర్మాణం చేపట్టాలని చంద్రబాబు ఆదేశించారు. అర్బన్ నియోజకవర్గాలను మినహాయించి 157 నియోజకవర్గాల్లో యానిమల్ హాస్టళ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. గోశాలల నిర్మాణం వల్ల పశు సంపద రాష్ట్రానికి రిటన్ గిఫ్ట్ ఇస్తోందని చెప్పారు. జీఎస్డీపీ కాంట్రిబ్యూషనులో పశు సంవర్ధక శాఖదేనని ముఖ్యమంత్రి చెప్పారు. పాడి పరిశ్రమ అనేది చక్కటి ఆదాయ మార్గంగా ఉంటుందని... దాణా ఉత్పత్తిని డ్వాక్రా గ్రూపులకు అనుసంధానం చేస్తే వారికి మంచి ఆదాయం వచ్చేలా చేయగలమని ఆ దిశగా ఆలోచన చేయాలని చంద్రబాబు ఆదేశించారు.

### పేదలకు ఇల్లు... ఇంటి స్థలం ఇదే ప్రయార్టీ

వచ్చే నాలుగేళ్లల్లో ప్రతి అర్హుడికీ ఇల్లు లేదా ఇంటి స్థలం ఇచ్చేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీన్ని హై ప్రయార్టీగా తీసుకోవాలని ఆదేశించారు. పేదలకు ఇల్లు లేదా ఇంటి స్థలం అందించే అంశంపై అందుబాటులో ఉన్న డేటాను వినియోగించుకుని... అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు లేదా ఇంటి స్థలం అందించాలన్నారు. అర్బన్ ఏరియాలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇచ్చేలా ఇప్పటికే నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ మేరకు భూమిని గుర్తించాలని సూచించారు. ఇక అర్బన్ ప్రాంతాల్లో భూ లభ్యత లేకుంటే గ్రూప్ హౌసింగ్ విధానాన్ని అవలంభించాలని చెప్పారు. ఇక కొన్ని చోట్ల సెంటు పట్టా తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదని అధికారులు, మంత్రులు చెప్పారు. దీనిపై స్పందించిన సీఎం... సెంటు పట్టా తీసుకోవడానికి ఆసక్తి చూపని లబ్దిదారులకు ప్రత్యామ్నాయం చూపాలని స్పష్టం చేశారు. సెంట్ పట్టా భూమి నిరుపయోగంగా ఉంటే... ఆ భూమిని ఎంఎస్ఎంఈలు వంటి వాటికి కేటాయించాలని సూచించారు. పోర్టులు, ఎయిర్ పోర్టుల వద్ద పర్యాటకం పెరిగేలా ఎకోసిస్టం రూపొందించాలని చంద్రబాబు ఆదేశించారు. ఆర్థిక లావాదేవీల కేంద్రంగా టౌన్ షిప్‌లను అభివృద్ధి చేయాలని సూచించారు. పర్యాటక ప్రాజెక్టుల ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయని ముఖ్యమంత్రి చెప్పారు.

## మాననీయ కోణంలో పని చేయండి

మొదటిపేజీ తరువాయి

ప్రధాని, సీఎం తర్వాత కలెక్టర్లే అత్యంత కీలకమైన వ్యక్తులు. జిల్లా రూపు రేఖల్ని మార్చటంలో వారిదే ప్రధాన బాధ్యత. ప్రభుత్వం రూపొందించిన విధానాలను సక్రమంగా అమలు చేసేది కలెక్టర్లే. సీఎస్, డీజీపీల నుంచి క్షేత్రస్థాయి వరకూ సరైన వ్యక్తి సరైన చోట ఉండాలనే లక్ష్యంతో నియమాకాలు చేశాం. అన్ని కోణాల్లో ఆలోచించి ఎమ్మెల్యేల అభ్యర్థుల ఎంపిక, కేబినెట్ కూర్పు చేశాం. అదే తరహాలో సమర్థులైన వారి కోసం కలెక్టర్ల పోస్టింగులు చేపట్టాం. దీనికి అనుగుణంగా పని చేయాలి. మంచి పేరు తెచ్చుకునేలా కలెక్టర్లు పని చేయాలి. పని తీరు చక్కగా ఉన్నవాళ్లను నేను ఎప్పుడూ మార్చలేదు. ప్రభుత్వం అందించే సేవలన్నిటిలోనూ సంతృప్త స్థాయే కొలమానం అవుతుంది. సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలకు ఎంతటి ప్రాధాన్యం ఇస్తారో... శాంతి భద్రతల విషయంలో కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలి. ఇక్కడ పని చేసిన అధికారులు ఆర్బీఐ లాంటి సంస్థలకు వెళ్లారు. నేను అధికారులకు పూర్తిగా సపోర్ట్ అందిస్తాను. కానీ విఫలమైతే మాత్రం కఠినంగానే నిర్ణయాలు తీసుకుంటా. కలెక్టర్ల సదస్సు కొత్త ట్రెండ్‌ను సృష్టించాలని కోరుతున్నాను." అని సీఎం చెప్పారు.

**ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యత మాది... మీది...** "ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని అమలు చేస్తున్నాం. అందరినీ సాధికారిత దిశగా నడిపిస్తామని చెప్పిన హామీని విశ్వసించే ఎన్డీఏ కూటమికి 94 శాతం స్ట్రైక్ రేట్ ఇచ్చారు. సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచి సంక్షేమం అమలు చేస్తామని చెప్పాం. కలెక్టర్లు, అధికారులు ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలి. చెప్పినట్టుగా సూపర్ సిక్స్‌ను సక్సెస్ చేశాం. దేశంలోనే అతిపెద్ద సంక్షేమ పథకం పెన్షన్లు. 64 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్ ఇస్తున్నాం. తల్లికి వందనం ద్వారా చదువుకునే ప్రతి విద్యార్థికి ఆర్థిక సాయం చేస్తున్నాం. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు వెళ్లే పరిస్థితులు వచ్చాయి. ఉచిత బస్సు అమలు చేయలేమని కొందరు విమర్శించారు. కానీ స్త్రీశక్తి పథకం సక్సెస్ అయింది. 50 శాతం మహిళల్ని వంటింటికే పరిమితం చేస్తే వారి శక్తియుక్తులు వృధా అవుతున్నాయి. రాష్ట్రాభివృద్ధికి మహిళా శక్తి కీలకం. ఉచిత బస్సు ప్రయాణం-స్త్రీశక్తి పథకం ఆర్థిక వ్యవస్థలో చాలా మార్పు తెస్తుంది. పథకం అమలు తర్వాత 90 శాతం మేర ఆర్టీసీలో ఆక్యుపెన్సీ పెరిగింది. ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలుపుతున్నా. దీపం2 పథకం ద్వారా ఏడాదికి ఉచితంగా 3 సిలిండర్లు ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ ద్వారా మొదటి విడతలో రూ.7 వేలు ఇచ్చాం. ఆటో డ్రైవర్లకు కూడా రూ.15 వేలను అక్టోబరు 1 తేదీన ఇస్తాం. సమాజంలోని అన్ని వర్గాలకూ అవకాశాలు రావాలి... ప్రతిఫలాలు అందాలి. గతంలో గడ్డు పరిస్థితుల్లో ఉన్న రాయలసీమ... ఇప్పుడు కోనసీమతో సమానంగా ఉంది. రాయలసీమలో డ్రిప్ ఇరిగేషన్ లాంటి విధానాలతో సమర్థనీటి నిర్వహణ ద్వారా మంచి ఫలితాలు సాధించాం. పట్టిసీమతో డెల్టాలో వాడే కృష్ణానీటిని పొదుపు చేసి శ్రీశైలం ద్వారా రాయలసీమకు నీళ్లు ఇవ్వగలిగాం. ప్రస్తుతం హంద్రీనీవా ప్రధాన కాలువను 100 రోజుల్లో పూర్తి చేసి కుప్పం వరకూ కృష్ణా నీళ్లు తీసుకెళ్లాం. గోదావరిలో వేలాది టీఎంసీల నీళ్లు సముద్రంలోకి వృధాగా పోతున్నాయి. సమర్థ నీటి నిర్వహణతో రిజర్వాయర్లు నింపాం. వాణిజ్య పంటల విషయంలోనూ సరైన సమయానికి నిర్ణయాలు తీసుకుని లాభం వచ్చేలా చేయాలి." అని సీఎం వివరించారు.

**జీఎస్టీ సంస్కరణలపై క్షేత్రస్థాయి ప్రచారం** .."వారసత్వంగా వచ్చిన ఆస్తులను వివాదాలను సృష్టించి కాజేసే పరిస్థితి నుంచి మార్చాలి. గతంలో భూ వివాదాలను సృష్టించారు. రెవెన్యూ వ్యవస్థను చిన్నాభిన్నం చేశారు. దీన్ని సరి చేయాలి. రిజిస్ట్రేషన్ పత్రాలను ట్యాంపర్ చేయకుండా ఉండేలా రూపొందించే విధానం ఉండాలి. ఇక జీఎస్టీ రెండో దశ సంస్కరణల ఫలాలు ప్రజలందరికీ అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి. దీనిపై ఒక నెలపాటు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. దేశంలోనే అతితక్కువ లాజిస్టిక్స్ వ్యయం ఏపీలో ఉండాలి. జాతీయ, రాష్ట్ర రహదారులపై గుంతలు ఉండటానికి వీల్లేదు. మానవ వనరుల నైపుణ్యంపై కూడా దృష్టి సాధించాలి. స్వచ్ఛభారత్, సర్క్యులర్ ఎకానమీ కూడా మనకు కీలకం అవుతుంది. కాలుష్య రహిత పర్యావరణం ఉండాలి. ఐటీ సేవల్లో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలి. ఆదాయార్జన శాఖలు మరింత సమర్థవంతంగా పని చేయాలి. హెల్త్, వెల్త్, హ్యాపీతో పాటు ఈజ్ ఆఫ్ లివింగ్ ముఖ్యమైన అంశం కావాలి." అని చంద్రబాబు చెప్పారు.

**విజన్ డాక్యుమెంటే... భగవద్గీత, ఖురాన్, బైబిల్...** "డబుల్ ఇంజన్ సర్కార్- డబుల్ డిజిట్ గ్రోత్ ఉండాలన్న లక్ష్యంతోనే పని చేస్తున్నాం. 2047 వరకూ 15 శాతం వృద్ధి రేటు సాధించాలన్న లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. ప్రస్తుతం వృద్ధిరేటు 10.5 శాతం ఉంది. ఈ ఏడాది తలసరి ఆదాయాన్ని రూ.3.47 లక్షలకు తీసుకెళ్లాలని ప్రయత్నిస్తున్నాం. 2029 నాటికి రూ.29 లక్షల జీఎస్డీపీ లక్ష్యం. అప్పటికి రూ.4.67 లక్షల తలసరి ఆదాయం లక్ష్యంగా మనం పని చేయాలి. భారత్ నెంబర్ 1 కావాలన్న ఆకాంక్షతోనే ప్రధాని మోదీ పని చేస్తున్నారు. భారత ఆర్థిక వ్యవస్థ 11వ స్థానం నుంచి 4 స్థానానికి చేరుకుంది. మరో 22 ఏళ్లలో స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తి అవుతుంది. ఆ సమయానికి భారత్ కూడా అగ్రస్థానానికి చేరుకుంటుంది. కేంద్రం 2047 వికసిత్ భారత్ ప్రణాళిక తయారు చేస్తే... ఏపీ 2047 స్వర్ణాంధ్ర విజన్ రూపొందించింది. ఇది అధికారులందరికీ భగవద్గీత, బైబిల్, ఖురాన్ కావాలి. భారత్ అభివృద్ధికి తోడుగా ఆంధ్రప్రదేశ్ కూడా అగ్రస్థానానికి ఎదగాలి." అని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. కలెక్టర్ల సమావేశంలో మంత్రులు, సీఎస్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్‌కు మహిళల నేతృత్వంలోని అభివృద్ధి ప్రధానం

మొదటిపేజీ తరువాయి

అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా, లోక్‌సభ స్పీకర్ భారతదేశంలో ప్రజాస్వామ్యం కేవలం ఒక రాజకీయ ఏర్పాటు మాత్రమే కాదని, అది ఒక నాగరిక విలువ మరియు జీవన విధానం అని నొక్కి చెప్పారు. ప్రజాస్వామ్యానికి తల్లిగా పిలువబడే భారతదేశం శతాబ్దాలుగా సమానత్వం, సంభాషణ మరియు భాగస్వామ్యం అనే సూత్రాలను సమర్థిస్తోందని, ప్రజాస్వామ్యం దేశ సాంస్కృతిక మరియు సామాజిక నిర్మాణంలో లోతుగా వేళ్లూనుకుందని ఆయన పేర్కొన్నారు.. మహిళా సాధికారతను కేవలం సంక్షేమానికి సంబంధించిన అంశంగా మాత్రమే చూడకూడదని, జాతీయ అభివృద్ధికి పునాదిగా చూడాలని శ్రీ బిర్లా నొక్కి మరీ చెప్పారు. విద్య ద్వారా మహిళా విముక్తి కోసం పాటుపడిన సావిత్రిబాయి పూలే వంటి సంస్కర్తల మార్గదర్శక పాత్రను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు; అలాగే 100 శాతం అక్షరాస్యత సాధించడంలో గ్రామాల్లోని వృద్ధ మహిళలకు విద్యను అందించిన మహారాష్ట్రలోని పాఠశాలల ఉదాహరణను ఉదహరించారు. ఇటువంటి చొరవలు సమకాలీన విధానాలకు ప్రేరణగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు.గ్రామీణ మరియు వెనుకబడిన నేపథ్యాల నుండి వచ్చిన మహిళల విజయాలను ప్రస్తావించిన స్పీకర్, విద్య, వ్యవస్థాపకత మరియు సమాజ నాయక త్వంలో వారి నైపుణ్యతకు అవకాశాలు కల్పించినప్పుడు, పరివర్తన ఫలితాలను ఇస్తుందని చూపిస్తుందని అన్నారు. ఈ అవకాశాలను సమాజంలోని ప్రతి భాగానికి విస్తరించేందుకు పునరుద్ధరణకు కృషి చేయాలని, తద్వారా భారతదేశ పురోగతిలో మహిళలు సమాన వాటాదారులుగా పూర్తిగా పాలుపంచుకోవచ్చని ఆయన పిలుపునిచ్చారు.. లింగ ప్రతిస్పందన బడ్జెటింగ్ కేవలం ఆర్థిక యంత్రాంగం మాత్రమే కాదు, జాతీయ అభివృద్ధి అజెండాలో మహిళల అవసరాలను ఏకీకృతం చేసే సామాజిక-ఆర్థిక నమూనా సైతం అని స్పీకర్ ఈ సందర్భంగా హైలైట్ చేశారు. మహిళలకు ఆరోగ్య సంరక్షణ, విద్య, నైపుణ్యాలు మరియు జీవనోపాధికి సమాన ప్రాప్తిని నిర్ధారించడం ద్వారా, వారు దేశ వృద్ధి ప్రయాణంలో పూర్తిగా పాల్గొనడానికి మరియు నాయకత్వం వహించడానికి వీలు కల్పించడం ద్వారా బడ్జెట్‌లు సామాజిక న్యాయానికి సాధనంగా పనిచేయాలని నొక్కి చెప్పడం జరిగింది. వనరుల కేటాయింపులో లింగ దృష్టిని వర్తింపజేయడం వల్ల మహిళల ఆందోళనలు పరిధీయమైనవిగా పరిగణించబడకుండా ప్రధాన స్రవంతి ప్రణాళికలో కలిసిపోతాయని ఆయన అన్నారు. మంత్రిత్వ శాఖలు, అలాగే రాష్ట్ర విభాగాలలో లింగ బడ్జెట్ సెల్స్‌ని సంస్థాగతీకరించాలని, మహిళల ఆరోగ్య సంరక్షణ, విద్య, నైపుణ్యాలు, వ్యవస్థాపకత మరియు రుణ ప్రాప్యత కోసం కేటాయింపులను పెంచాలని మరియు లింగ-విభజిత డేటా ద్వారా ఫలితాలను పర్యవేక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇటువంటి చర్యలు, బడ్జెట్‌ను సామాజిక న్యాయం మరియు సమ్మిళిత వృద్ధికి సాధనంగా మారుస్తాయని ఆయన పేర్కొన్నారు.అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాల అవకాశాలు మరియు సవాళ్లను ప్రస్తావించిన శ్రీ బిర్లా, డిజిటల్ యుగంలో మహిళలు వెనుకబడి పోకూడదని అన్నారు. డిజిటల్ అంతరాన్ని తగ్గించడం, సైబర్ భద్రతను నిర్ధారించడం, అలాగే డిజిటల్ అక్షరాస్యత కార్యక్రమాలను విస్తరించడం వంటివి మహిళలను సాంకేతికత యొక్క చురుకైన సృష్టికర్తలుగా శక్తివంతం చేయడానికి చాలా అవసరం. మహిళా సాధికారతను ముందుకు తీసుకెళ్లడానికి స్పష్టమైన రోడ్ మ్యాప్‌ను నిర్దేశించిన 'తిరుపతి తీర్మానం'ను సమావేశం ఏకగ్రీవంగా అవలంబించింది. అన్ని మంత్రిత్వ శాఖలు మరియు విభాగాలలో లింగ దృష్టిని వర్తింపజేయడం, ఆరోగ్యం, విద్య, నైపుణ్యాలు మరియు వ్యవస్థాపకతకు కేటాయింపులను పెంచడం, లింగ ప్రతిస్పందనాత్మక బడ్జెటింగ్‌ను సంస్థాగతీకరించడం, అలాగే జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలో సాంకేతిక సామర్థ్యాన్ని బలోపేతం చేయడం గురించి తీర్మానం నొక్కి చెప్పింది. డిజిటల్ అంతరాన్ని తగ్గించడం, STEM రంగాలలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, సైబర్ భద్రతను నిర్ధారించడం, డిజిటల్ అక్షరాస్యత కార్యక్రమాలను విస్తరించ డం, అలాగే మహిళలను సాంకేతికత యొక్క చురుకైన సృష్టికర్తలుగా మార్చడం వంటి వాటికి కూడా ఇది కట్టుబడి ఉంది. మహిళల నేతృత్వంలోని అభివృద్ధి కేంద్రీకృత స్థానాన్ని పునరుద్ఘాటిస్తూ, 2047 నాటికి వికసిత్ భారత్ సాకారం కావడానికి మరియు జాతీయ పురోగతికి మూలస్తంభంగా మహిళల విద్య, ఆరోగ్యం, భద్రత, గౌరవం మరియు స్వావలంబనను ముందుకు తీసుకెళ్లాలని తీర్మానం ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేసింది.

## ప్రతి మంగళవారం 'ఇండస్ట్రీ డే'

మొదటిపేజీ తరువాయి

అత్యంత కీలకమైన అంశంగా ఆయన అభివర్ణించిన భూమి కేటాయింపులో ప్రత్యేక శ్రద్ధ అవసరమని డాక్టర్ యువరాజ్ చెప్పారు. జూన్ 2024లో సంకీర్ణ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి, ఆంధ్రప్రదేశ్ మొత్తం రూ. 10.06 లక్షల కోట్ల పెట్టుబడి విలువ కలిగిన 122 ప్రాజెక్టులను ఆమోదించింది మరియు ఇప్పటికే ఉన్న మరియు రాబోయే క్లస్టర్ల కోసం లక్ష ఎకరాలకు పైగా భూమిని కేటాయించింది. ఈ పారిశ్రామిక ప్రయత్నంలో భాగంగా, రాష్ట్రం ఐదు ప్రధాన రక్షణ క్లస్టర్‌లను ఏర్పాటు చేస్తోంది: విశాఖపట్నం మరియు శ్రీకాకుళం మధ్య 3,000 ఎకరాలకు పైగా నావల్ క్లస్టర్, ఎన్టీఆర్ జిల్లాలోని జగ్గయ్యపేటలో 3,000 ఎకరాలకు పైగా క్షిపణి మరియు మందుగుండు సామగ్రి క్లస్టర్, కర్నూలు జిల్లాలోని ఓర్వకల్ వద్ద 3,000 ఎకరాలకు పైగా మానవ రహిత వ్యవస్థల క్లస్టర్, అనంతపురం జిల్లాలోని మడకశిర మరియు లేపాక్షి మధ్య 4,000 నుండి 5,000 ఎకరాలకు పైగా ఏరోస్పేస్ మరియు ఎలక్ట్రానిక్స్ క్లస్టర్‌లు మరియు ప్రకాశం జిల్లాలోని దొనకొండలో 4,000 ఎకరాలకు పైగా విమాన భాగాల తయారీ క్లస్టర్.

ప్రజాభూమి



మంగళవారం , 16 సెప్టెంబర్, 2025

## అమలక లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం నందు శ్రీకృష్ణాష్టమి జయంతి ఉత్సవాలు



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం జవహర్ నగర్ కాలనీ నందు వెలసిన శ్రీదేవి భూదేవి సమేత ఆమలక లక్ష్మీనారాయణ స్వామి వారి దేవస్థానము . నందు జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు శ్రీ కృష్ణాష్టమి శ్రీజయంతి రెండు ఒకరోజు ముందు వెనుక ప్రతి సంవత్సరము వచ్చును కానీ ఈ సంవత్సరం అధికమాసము అగుటవలన ఒక నెల తరువాత శ్రీజయంతి వచ్చినది శ్రీజయంతి ప్రత్యేకంగా శ్రీ వైష్ణవులు శ్రీకృష్ణ.జయంతి.గాజరుపుకుంటారు ముందుగా వేద పండితులు శ్రీకృష్ణ భగవానునికి పూజలు నిర్వహించారు అనంతరం వికాస తరంగిణి సభ్యులు ఆనంద ఉత్సాహాలతో కోలాటం వేశారు తరువాత ఉట్టి కొట్టు కార్యక్రమము నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదముల వితరణ కావించారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డాక్టర్ డివి కృష్ణారెడ్డి గోళ్ళ వరలక్ష్మి ఏరువ సత్యనారాయణ రెడ్డి మల్లారెడ్డి యోగి రెడ్డి లక్ష్మిరెడ్డి మరియు అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు

## దున్నపోతు దాడిలో పశువుల కాపరి మృతి

ప్రజాభూమి, బుట్టాయగూడెం



దున్నపోతు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన పశువుల కాపరి మృతి చెందిన సంఘటన బుట్టాయగూడెంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం బుట్టాయగూడెం కి చెందిన బడుగు సత్యనారాయణ పశువుల కాపరిగా జీవనం గడుపుతుంటాడు. పశువులను మేపే క్రమంలో సత్యనారాయణ ఆదివారం ఉదయం పశు వులను తోలుకొని ఊరి బయట పొలాలలోకి వెళ్ళాడు. అక్కడ మందలోని దున్నపోతు ఒక్కసారిగా సత్యనారాయణ పై దాడి చేసి, నేలపై పడవేసి తీవ్రంగా పొడిచి, కుమ్మడంతో తీవ్ర గాయాల పాలైన సత్యనారాయణ సంఘటన స్థలంలోనే చనిపోయినట్లు తెలుస్తుంది. దూరం నుండి దున్నపోతు దాడి సంఘటన గమనించిన స్థానికులు సంఘటన స్థలానికి వెళ్లేటప్పటికీ సత్యనారాయణ మృతి చెందినట్లు చెబుతున్నారు. సంఘటనపై మృతుడి భార్య దుర్గ ఫిర్యాదు మేరకు బుట్టాయిగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని జంగారెడ్డిగూడెం ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

## ఆర్కేవ్యాలీలో ఇంజనీర్స్ డే వేడుకలు

### - విధ్యార్థుల ప్రతిభపై ప్రశంస




ప్రజాభూమి, వేంపల్లె

ఆర్జియూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో ఇంజనీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పిఆర్ శాఖ ఏఇఇ హరీష్ మాట్లాడారు. అధ్భుతాలు సృష్టించేది ఇంజనీర్లే అని, మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితంలో చేసిన అనేక అధ్భుతాలు ఇంజనీరింగ్ యువతకు ఆదర్శమన్నారు. అలాగే ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, ఏఓ రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, స్టూడెంట్ వెల్ఫేర్ వెంకటేష్, సివిల్ విభాగం హెచ్ఓడి ధనుంజయ్, ఎస్ఓ శరవణ్ విధ్యార్థుల ప్రతిభపై ప్రశంగించారు. ఈ కార్యక్రమంలో తదితర అధ్యాపకులు పాల్గొన్నారు

## ఆధునిక యుగంలో మరొక విశ్వకర్మ మోక్షగుండం విశ్వేశ్వరయ్య

### - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్

ప్రజాభూమి, వేంపల్లె



ఆధునిక యుగంలో మరొక విశ్వకర్మ మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక పట్టణంలో రోడ్డు రహదారుల భవనముల అతిధి గృహము ఆవరణంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ భారత దేశ నిర్మాణ రంగంలో గొప్ప పాత్ర పోషించిన ఘనత వారికి దక్కుతుందని తెలిపారు. ఆయన చొరవతో విశాఖపట్టణాన్ని సముద్రం కోతనుండి కాపాడాగలిగారని చెప్పారు. తిరుమల కు రెండవ ఘాట్ నిర్మాణం చేయడం జరిగిందని అన్నారు. హైదరాబాద్ లో హిమాయత్ సాగర్ నిర్మించి వరదలను నివారించడం జరిగిందని చెప్పారు. ప్రపంచంలోనే తొలిసారిగా జలాశయాలకు ఆటోమేటిగ్గా వరద గేట్లు తెరిచే విధానాన్ని తీసుకొచ్చారని చెప్పారు. ఆయన దేశానికీ చేసిన సేవలను భారత ప్రభుత్వం గుర్తించి భారతరత్నతో ఆయనను సత్కరించి ఆయన జయంతిని ఇంజనీర్స్ డే గా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మునగల చంద్ర, ఎర్రబోయిన రవి యాదవ్, జనసేన నాయకులు శోక్క%శీ% మల్లికార్జున, పసుపులేటి శ్యామ్, లక్ష్మీనారాయణ, దేవా, మనోజ్ రెడ్డి, జయచంద్రుడు, నందు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నడ్డా ఆధ్వర్యంలో విశాఖలో ఫార్మా రంగ స్టేక్‌హోల్డర్స్ సమావేశం

### ఫార్మా, మెడికల్ డివైసెస్ అభివృద్ధిపై డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి విన్నపం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఫార్మా రంగ అభివృద్ధి, భవిష్యత్ అవకాశాలపై హెూటల్ దేవి గ్రాండ్ ఇన్ లో జరిగిన స్టేక్‌హెూల్డర్స్ సమావేశానికి కేంద్ర మంత్రి జేపీ నడ్డా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఫార్మా పరిశ్రమల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విస్తృత చర్చలు జరిపారు. ఈ కార్యక్రమానికి ఎస్ ఆర్ సి లాబొరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి కూడా పాల్గొని మంత్రికి పలు అంశాలపై విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను ఫార్మా రంగంలో జాతీయ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కేంద్రం నుంచి మరింత సహకారం అవసరమని కోరారు. పరిశ్రమల విస్తరణతోపాటు మెడికల్ డివైసెస్ తయారీని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. ప్రస్తుతం దేశంలో మెడికల్ డివైసెస్ మార్కెట్ సుమారు 12 బిలియన్ డాలర్ల విలువ కలిగి ఉండగా, 2030 నాటికి అది 50 బిలియన్ డాలర్లకు పైగా పెరుగుతుందని అంచనా వేయబడిందని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖ, అనకాపల్లి, కాకినాడ ప్రాంతాలు మెడికల్ డివైసెస్ తయారీకి అనువైన క్లస్టర్లుగా అభివృద్ధి చేయవచ్చని ఆయన పేర్కొన్నారు. దీని వలన వేలాది కొత్త ఉద్యోగాలు రావడంతో పాటు దేశీయ ఉత్పత్తి పెరుగుదల మరోవైపు ఎగుమతుల వృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.

ఫార్మా వ్యర్థాలను శుద్ధి చేసే కామన్ ఎఫ్లుయెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్స్ బలోపేతం చేసి, పర్యావరణ అనుకూల ఉత్పత్తికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అలాగే ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఆరోగ్యరంగం ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలను చేరుకుంటోందని అన్నారు. ఔషధాల తయారీలో భారత్ ప్రపంచానికి 'ఫార్మసీ ఆఫ్ ది వరల్డ్'గా నిలిచిందని, ఇప్పుడు అదే స్థాయి విజయాన్ని మెడికల్ డివైసెస్ రంగంలో సాధించాల్సిన సమయం వచ్చిందని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ , రాష్ట్ర భారీ పరిశ్రమల మంత్రి టీజీ భరత్ , అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడు సిఎం. రమేష్, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.....

### 83 మందికి 32 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన మంత్రి రామానాయుడు



ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు :

రాష్ట్రంలో పేద మధ్యతరగతి వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని... అటువంటి మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని రాష్ట్ర జలవనుర్ల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులోని కార్యాలయంలో పాలకొల్లు నియోజకవర్గానికి చెందిన పేద మధ్యతరగతి వర్గాల 83 మందికి వైద్య సాయంగా 32 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను కూటమి నాయకులతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ



పేద మధ్యతరగతి వర్గాలు ఆరోగ్యవంతంగా సంతోషంగా ఉండాలని ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎంఆర్ఎఫ్ ను పునరుద్ధరించి ఎంతోమందికి వైద్యసాయం అందిస్తున్నారన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలోనే వారం వారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వైద్యసాయంగా 14 నెలల్లో ఆరు కోట్ల 81 లక్షలు అందజేశామన్నారు. వైద్య సాయం కోసం ఒక్కసారి దరఖాస్తు చేసుకుంటే ఎటువంటి కష్టం లేకుండా పిలిచి అందిస్తున్నామని చెప్పారు. మరోపక్క అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు, పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలను తీసుకువచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నిటిని నెరవేర్చిన ఘనత చంద్రబాబుదే అన్నారు. తల్లికి వందనం, అన్నా క్యాంటీన్లు, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు 20వేలు సాయం, పెన్షన్ల పెంపు ఇలా అనేక పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రధానంగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ పోస్టులను నియమిస్తున్నట్లు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం లో ఇసుక, లిక్కర్, గనులు, విలువైన భూములను కబ్జా ద్వారా ఆ నాయకులు దోచుకోగా నేటి కూటమి ప్రభుత్వంలో నాయకులు ప్రజలకు బాధ్యతగా పనిచేస్తున్నారని మంత్రి రామానాయుడు తెలిపారు. వైద్యసాయం అందుకున్న పలువురు లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ మంత్రి రామానాయుడు దయ వల్లనే తమకు ఆర్థిక సహాయం అందిందని గత ప్రభుత్వంలో ఎటువంటి సాయం అందలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి గండేటి వెంకటేశ్వరరావు, ధనాన్ని ప్రకాష్ మండాది అవినాష్ మహమ్మద్ జానీ అల్లం తాతాజీ పొట్నూరి శ్రీనివాస్ జగ్రోత్ రాంబాబు మల్లంపల్లి పకీర్ బాబు బిరుదుకోట సోమశేఖర్ జనసేన నాయకులు ఉన్నమట్ల ప్రేమ్ కుమార్ సెడగం సూరి మామిడి శెట్టి పెద్దిరాజు పాముల రజిని కోడి విజయభాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక దందాను అరికట్టాలంటూ సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా.

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం డివిజన్ కేంద్రంలో కూటమి నేతలు ఇసుక దందా చేస్తున్నారని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు సోమయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం పాత బస్టాండ్‌లో భవన నిర్మాణ కార్మికులతో ధర్నా నిర్వహించిన ఆయనమాట్లాడుతూ గత ఎన్నికల్లో ఉచిత ఇసుక హామీ ఇచ్చిన కూటమి నేతలు ఇప్పుడు లారీ యజమానులను బెదిరించి టన్ను 800 రూపాయలకు కొనుగోలు చేసి, 1400కి అమ్ముతూ కోట్లు సంపాదిస్తున్నారని విమర్శించారు. ఇసుక కొరత, అక్రమ దందా తక్షణం ఆపి ప్రజలకు ఉచిత ఇసుక ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు, కార్మికులు పాల్గొన్నారు.

## కసెట్టి జగన్ బాబు రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందుల

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మన తెలుగు" పుస్తకాన్ని స్వగృహంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ నేటి ఇంగ్లీష్ మీడియం చదువుల్లో విద్యార్థులు మాతృభాష తెలుగు ను సరిగ్గా రాయడం, చదవడం రావడం లేదని ఈ పుస్తకాన్ని విద్యార్థులు శ్రద్ధతో పఠనం చేస్తే తెలుగు పై మంచి పట్టులభిస్తుందని విద్యార్థులకు రాయడం చదవడం తెలుగు సులభంగా వస్తుందని అన్నారు. ఈ పుస్తకాన్ని తర్లుపాడు జగన్నాధపురం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అయిన కసెట్టి వెంకట జగన్ రచించి దాతల సహాయంతో దాదాపు 1500 పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేయనున్నారనివారుఅభినందనీయులని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్గుంతక.సుబ్బారెడ్డి ఆలంపల్లి శ్రీనివాసులు.తెలుగుదేశం మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

### మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా

## పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను సత్కరించిన వాసవి విజన్ క్లబ్ సభ్యులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం వాసవి విజన్ క్లబ్, మార్కాపురం వారు ప్రపంచ నిర్మాణానికి దోహదపడుతున్న ఇంజనీర్స్ డే మరియు ప్రపంచం గర్వించదగ్గ భారతరత్న అవార్డును అందుకున్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భముగా వారికి ఘనమైన జోహార్లు అర్పించి, మార్కాపురం, పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ గా పనిచేస్తూ ఎన్నో ఉత్తమ అవార్డులను కైవసం చేసుకున్న సాధు వెంకటేశ్వర్లుని మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూ శాలువాతో సత్కరించి మిఠాయిలు ఇవ్వడము జరిగినది,ఈ కార్యక్రమములో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు: వెలుగూరి వెంకటేశ్వర్లు, క్లబ్ వ్యవస్థాపక కార్యదర్శి మరియు ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్: పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, నారాయణ లావణ్య,ఇంజనీర్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## కె 9.. కష్టం వస్తే....కాపు కాస్తుంది...

### కె 9 స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు తొమ్మిదేళ్ల శ్రీనివాసరావు.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.

కె 9..కష్టం వస్తే.... కాపు కాస్తుంది... అనే మంచి ఆశయంతో జంగారెడ్డిగూడెం కేంద్రంగా ఏర్పాటైన సేవా సంస్థ నిస్సహాయులను ఆదుకోవడంలో ముందుంటుందని ఆ సంస్థ అధ్యక్షుడు తొమ్మిదేళ్ల శ్రీనివాసరావు అన్నారు. బుట్టాయగూడెంకు చెందిన ఎర్రమళ్ళ అశోక్ కుమార్ సుమారు నెలరోజుల క్రితం పేరుపాలెం బీచ్ కు స్నేహితులతో వెళ్లి, అక్కడ జరిగిన మోటార్ సైకిల్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో అశోక్ కుమార్ మెడ నరాలు గాయపడి, వెన్నుపూసకు గాయం కావడంతో సుమారు ఆరు లక్షల రూపాయల వ్యయంతో చికిత్స అందించినప్పటికీ, మంచానికి పరిమితమయ్యాడు. అశోక్ కుమార్ దినస్థితి తెలుసుకున్న కె 9 సేవా సంస్థ అతనికి సహాయం అందించడానికి ముందుకు వచ్చింది. ఈ క్రమంలో సంస్థ సభ్యులు సోమవారం బుట్టాయగూడెంలో బాధితుని కుటుంబాన్ని, బాధితుని పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరు పట్ల తీవ్ర విచారం వ్యక్తం



చేశారు. బాధితులు కుటుంబానికి 5000 రూపాయల నగదు ఆర్థిక సహాయం, మరో ఐదు వేల రూపాయల నిత్యావసరాలను అందించారు. ఈ సందర్భంగా కె 9 సంస్థ అధ్యక్షుడు తొమ్మిదేళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ కె 9 సంస్థ ద్వారా అశోక్ కుమార్ కు మరింత సహాయం అందించడానికి ప్రయత్నిస్తామని చెప్పారు. బాధితుని వైద్యం కోసం ప్రజాప్రతినిధుల ద్వారా ప్రభుత్వ నుండి సహాయం కోసం ప్రయత్నిస్తామని కూడా చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి శీలం కృష్ణంరాజు, కోశాధికారి పి. మోహన్, సహాయ కార్యదర్శి మనికే సత్యనారాయణ, న్యాయభాగం అధ్యక్షుడు ఉద్దండం ఏసుబాబు, మీడియా అధ్యక్షుడు కె.ఎస్. శంకర్రావు, ఆకుల ఏసుబాబు, మద్రి రమేష్, స్థానిక కాపు కుల ప్రతినిధులు కట్రెడ్డి సురేష్ గరికపాటి రవీంద్ర, దండా బత్తుల ఫణి కుమార్, కరిమికొండ శివాజీ, నూకల కాంతినాథ్, తదితరులు పాల్గొన్నారు.


## పాలకొల్లు మెడికల్ కళాశాల పైన కూటమి పార్టీ ,వైసీపీ మధ్య కొనసాగుతున్న రగడ




ప్రజాభూమి ప్రతి నిధి, పాలకొల్లు:

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మెడికల్ కళాశాల పైన కూటమి , వైసిపి మధ్య రగడ కొనసాగుతోంది. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మండలం దగ్గులూరు గ్రామంలో గత వైసిపి ప్రభుత్వం లో మెడికల్ కాలేజీ మంజూరు చేసి దానికోసం 60 ఎకరాలు, ఎకరం రూ.54 లక్షల పైబడి ఉన్న ధరతో సేకరించిన విషయం తెలిసిందే. అప్పట్లో ఈ కళాశాల నిర్మాణానికిరూ.475 కోట్లు అంచనాలుగా నిర్ధారించి అందులో రూ.23 2. 64 కోట్లు నాబార్డ్ నుంచి రుణంగా తెచ్చినట్లు పలకంలో పేర్కొన్నారు.ది. 3-2-2023 కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేసి, ది. 2-8-2025 కి పూర్తయ్యేలా పలకమ్ ఏర్పాటు చేశారు. అయితే ఇప్పటికి వాస్తవానికి కొన్ని భవనాలు బేస్మెంట్ పిల్లర్స్, భీములు వరకే నిర్మాణాలు జరిగాయి. ఇందుకోసం 30 కోట్లు రూపాయలు ఖర్చు అయినట్లు సమాచారం.

**కూటమి ,వైసిపి మధ్య రగడ ఇలా :**పాలకొల్లు మెడికల్ కళాశాల విషయమై అధికార పార్టీ కూటమి , వైఎస్ఆర్సిపి నేతల మధ్య తీవ్రవాగ్వాదం నెలకొంది. ఈ మెడికల్ కళాశాల కోసం 232 కోట్లు రూపాయలు నా బోర్డు రుణం తెచ్చి కేవలం 30 కోట్ల రూపాయలు వరకే ఖర్చు చేసి మిగిలిన 200 కోట్లు రూపాయలు ఏం చేశారని టిడిపి నాయకులు ఏ ఏం సి చైర్మన్ కోడి విజయభాస్కరరావు, మండల టిడిపి అధ్యక్షుడు పాముల రజిని, కార్యదర్శి రామచంద్ర రాజు, టిడిపి నాయకులు జీవి, అందే కోటి



వీరభద్రరావు, సెగ సత్యనారాయణ, పాలవలస తులసిరావు ప్రశ్నించారు. అయితే వైఎస్ఆర్సిపి మహిళా కార్యదర్శి కర్ర జై చరిత, వైసిపి నాయకులు ఎడ్ల తాతాజీ, నడపన గోవిందరాజు నాయుడు, జోగాడ ఉమామహేశ్వరరావు, తదితరులు మాట్లాడుతూ తమ నేత జగన్ మోహన్ రెడ్డి పాలకొల్లు మెడికల్ కళాశాలను ప్రభుత్వ కళాశాల గా తీసుకొస్తే దానిని కూటమి ప్రభుత్వం ప్రైవేట్ పరం చేసిందని, దీని వల్ల కోటేశ్వర్లు పిల్లలు కు తప్ప సామాన్యప్రజల విద్యార్థులకు మెడికల్ సీట్లు ఉండవని ఆరో పించారు. కావున తక్షణమే మంత్రి డాక్టర్ నిమ్మల కలగజేసుకుని పాలకొల్లు మెడికల్ కళాశాలను ప్రభుత్వ కళాశాల గానే కొనసాగించాలని డిమాండ్ చేశారు. పాలకొల్లు మెడికల్ కళాశాల విషయమై కూటమి ప్రభుత్వం, వైఎస్ఆర్సిపి మధ్య జరుగుతున్న రగడ నేపథ్యంలో పాలకొల్లు మెడికల్ కళాశాల నిర్మాణాలు కూటమి ప్రభుత్వం ప్రకటించినట్లు పి పి పి పద్ధతిలో పూర్తవుతాయా లేక వైఎస్ఆర్సిపి చెప్పినట్లు ప్రభుత్వ కళాశాలగా నిర్మాణాలు పూర్తవుతాయా అనేది వేచి చూడాల్సిందే మరి.

# ప్రజాభూమి

## ఏలూరు, పశ్చిమగోదావరి 4

మంగళవారం , 16 సెప్టెంబర్, 2025


## రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన గుర్రం హని

టి. నరసాపురం, ప్రజా భూమి



రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 7వ తరగతి విద్యార్థిని గుర్రం హని గొల్డ్ మెడల్ సాధించినట్లు ఆమె తండ్రి గుర్రం నాగరాజు సోమవారం. తెలిపారు. మండలంలోని పుట్రేపు గ్రామానికి చెందిన గుర్రం నాగరాజు, భారతి దంపతుల చిన్న కుమార్తె హనీ చింతలపూడి లోని మేరీ ఇమ్మాక్యులేట్ హైస్కూల్లో 7వ తరగతి చదువుతోంది. పాఠశాల లో కరాటే మాస్టారుగా పనిచేస్తున్న పి.సుమన్ రాజ్ ద్వారా కరాటే శిక్షణ పొందిన కొందరు విద్యార్థులు ఈనెల 14 ఆదివారం అమలాపురం లో జరిగిన రాష్ట్ర స్థాయి 5వ ఇంటర్ స్టేట్ ఇన్విటేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్షిప్ -2025 పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హనీ బంగారు పతకం సాధించింది. ఆమెను పాఠశాల హెచ్ ఎం సిస్టర్ సోఫియా, కరస్పాండెంట్ సిస్టర్ దినియ మరియు పాఠశాల సిబ్బంది కుటుంబీకులు, పుట్రేపు గ్రామపెద్దలు అబినందించారని తెలిపారు. చిన్న తనంలోనే కరటే లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించడం ఆనందంగా ఉందని కుటుంబీకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు

## ఘనంగా 58వ ఇంజనీర్స్ డే కార్యక్రమం

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.



సోమవారం నాడు ఏలూరు ఇరిగేషన్ డేటా కాంప్లెక్స్ లో భారత రత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 164 జయంతి ని పురస్కరించుకుని 58 వ ఇంజనీర్స్ డే కార్యక్రమాన్ని రాష్ట్ర ఇరిగేషన్ ఎన్ జి ఓ అసోసియేషన్ అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ మరియు ఇంజనీర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించి విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలను కొనియడాడుతూ .బ్రిటిష్ ప్రభుత్వం లో మైసూర్ సంస్థానంలో దివాన్ గా పనిచేస్తూ ఇంజనీర్ గా ప్రసిద్ధి చెంది కావేరి నది పై కృష్ణ రాజ సాగర్ ని నిర్మించి, నిజాం ప్రభుత్వం లో మూసి నది కి వరదల వచ్చినప్పుడు హైదరాబాద్ నగరం ,మూసి నది పరివాహక ప్రాంతంలో వరద నివారణ చర్యలు. బంగాళాఖాతం వలన సముద్రంలో రాకాసి అలలు విశాఖపట్నం ప్రాంతాన్ని అతలాకుతలం చేస్తున్న పరిస్థితుల్లో అక్కడ కి వెళ్లి అలలు ఒడ్డు దాటి రాకుండా ప్రాణ రక్షణ.ఆస్తి రక్షణ కి తనకున్న ఇంజనీరింగ్ పరిజ్ఞానం తో ప్రతిపాదనలు తయారు చేసిన గొప్ప ఇంజినీరని పొగిడారు.ఈ కార్యక్రమంలో నీరు. ప్రగతి ఎస్ ఈ వెంకటస్వామి. పోలవరం కుడి ప్రధాన కాల్వ డిప్యూటీ ఎస్ ఈ కె.రాజు.డీఈఈ లు పి.గనిరాజు,దేవరకొండ వెంకటేశ్వర్లు,జేఈఈ లు దేవర రాజశేఖర్ ,మాధవరావు, ఎన్జీవో సంఘ నాయకులు నెరుసు రామారావు, సత్య భారతి. రిటైర్డ్ ఇంజినీర్లు రేవు సతీశ్ కుమార్, ముక్కామల కృష్ణా రావు..వై. శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి భరోసాగా కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



పోలవరం నియోజకవర్గంలోని బర్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో సోమవారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు లబ్ధిదారులకు స్వయంగా చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "గత ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యం గురించి పెద్దగా శ్రద్ధ చూపలేదు. అనేక పేద కుటుంబాలు చికిత్స కోసం డబ్బులు లేక ఇబ్బందులు పడాల్సి వచ్చింది. కానీ కూటమి ప్రభుత్వం మాత్రం పేదల గుండె చప్పుడుగా అడుగులు వేస్తోంది. పేదల ఆరోగ్యం, సంక్షేమం మా ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యత. ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుంది" అని తెలిపారు.నియోజకవర్గంలోని 23 మంది లబ్ధిదారులకుమొత్తం రూ.19 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు చెప్పారు.ప్రతి లబ్ధిదారు కుటుంబం వైద్య చికిత్సకు నేరుగా ఉపయోగించుకునే విధంగా ప్రభుత్వం ఈ నిధులు అందజేస్తోందని వివరించారు."ప్రభుత్వం పేదల ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, భవిష్యత్తులో కూడా మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తుంది. నియోజకవర్గంలోని ప్రతి ఒక్క పేద కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తాము. ఎవరూ అనారోగ్యంతో ఇబ్బందులు పడకుండా చూడటమే మా లక్ష్యం" అని హామీ ఇచ్చారు.అదేవిధంగా, ప్రజలు ఎమ్మెల్యేను కలుసుకుని తమ సమస్యలను వివరించగా, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

## కూటమి పాలనా లో అన్ని పారదర్శక విధానాలే : ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమాల ట్రీట్ అధికారంలో ఉన్నప్పుడు అరాచకాలు చేసేసిన వైసిపి నాయకులకు ట్రీట్‌మెంట్ ఏకకాలంలో కొన సాగుతున్నాయనీ ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి చెప్పారు. ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రజలకు అందుబాటులో ఉన్న ఎమ్మెల్యే చంటి తనను కలిసేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించీ, వారినుండి వినతులు స్వీకరించారు. వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకునీ, భరోసా కల్పించారు. అండగా ఉంటాననీ ధైర్యం చెప్పారు. అనంతరం ఆయా సమస్యల్ని సత్వరమే పరిష్కరించాలనీ సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో అన్నీ పారదర్శక విధానాలే అమలవుతున్నాయనీ చెప్పారు. దాంతోపాటూ ప్రజాసమస్యల పరిష్కారంపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందన్న ఆయన భవిష్యత్తులో ప్రజా సమస్యలన్నింటికీ పరిష్కారాలు చూపనున్నట్లు స్పష్టం చేశారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్

**- సెప్టెంబర్ 17నుండి 2అక్టోబర్ వరకు ప్రత్యేక వైద్య శిబిరాలు పోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డా డి సుప్రజ.**



పోడూరు ప్రజాభూమి ప్రతినిధి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు రెండు వారాలపాటు స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ (ఆరోగ్యవంతమైన మహిళ-శక్తివంతమైన కుటుంబం)అను సమగ్ర ఆరోగ్య ప్రచార సేవా కార్యక్రమము పోడూరు మండలం లో నిర్వహిస్తామని పోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిణి డాక్టర్ :డి.సుప్రజ తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్యాన్ని కాపాడి కుటుంబం బలపరిచే లక్ష్యాలు పై అవగాహన కల్పిస్తాము అని పేర్కొన్నారు.మహిళ ఆరోగ్యం పై అవగాహన పెంచడం మహిళలకు సమయానుకూల వైద్య సేవలు అందించడం, పోషక ఆహారాన్ని ప్రోత్సహించడం, కుటుంబాలను స్వశక్తి, చేయడం అనగా తమ జీవనోపాధికి శక్తివంతంగా,పని చేసి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవడానికి దోహదం పడుతుందని అని సూచించారు.ఈ కార్యక్రమం మహిళలు కు చాలా ఉపయోగపడుతుంది అనితెలియజేశారు.మహిళల ఆరోగ్యం బలపడితే కుటుంబం మొత్తం సంతోషంగా ఉంటుంది అని,తల్లి ఆరోగ్యంగా ఉంటే తన పిల్లలు ఆరోగ్యంగా పెరుగుతారని అన్నారు.అలాగే మహిళా శక్తి సమాజ శక్తి కి పునాది అవుతుంది అని తెలిపారు.ఇంకా ఆమె మాట్లాడుతూ పోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,ప్రతి హెచ్ డబ్ల్యూ సెంటర్ వద్ద సెప్టెంబర్, 17, నుండి అక్టోబర్, రెండవ తేదీ వరకు నిర్దేశించిన తేదీల్లో ప్రతిరోజు ప్రత్యేక వైద్య శిబిరాలు వైద్య నిపుణులు పారా మెడికల్ సిబ్బంది ద్వారా నిర్వహించడం జరుగుతుందని వైద్యాధికారి డా సుప్రజ తెలిపారు ఈ వైద్య శిబిరాలు నిర్వహణ సంబంధిత ఆరోగ్య కేంద్ర ఆస్పత్రివైద్యాధికారులు నేతృత్వంలో నిర్వహించ బడుతుంది,అన్నారు. అంతేకాకుండా పోడూరు మండలం మరియు గ్రామస్థాయిలో వైద్యశాఖ,, మహిళా శిశు సంక్షేమ శాఖ, పంచాయితీ రాజ్ శాఖ, మున్సిపల్ శాఖ, డి ఆర్ డి ఏ, మొదలగు శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది, అని తెలిపారు మండలం వ్యాప్తంగా ప్రజలందరూ స్వస్థ్ నారి -సశక్త్ పరివర్ అభియాన్"( ఆరోగ్యవంతమైన మహిళా శక్తి వంతమైన మహిళా కుటుంబం) అను కార్యక్రమం లో మండలం లో ఉన్న అందుబాటులో ఉన్న ఆరోగ్య కేంద్రాలలో పాల్గొని అవసరమైన ఆరోగ్య సేవలు పొందాలని , వైద్యాధికారిణి, డాక్టర్.సుప్రజ తెలిపారు.తదనంతరం సిహెచ్ఓ రమేష్ రెడ్డి కార్యక్రమానికి సంబంధించిన పలు ఆసక్తికరమైన విషయాలను తెలియజేశారు.

## నాన్ రెసిడెన్స్ పేరుతో నరకం అనుభవిస్తున్న నిర్వాసిత ప్రజలు

### వాస్తవ పరిస్థితిని ధ్రువీకరించటములో అధికారుల తాత్సర్యం

### మనోవేదనతో కునారిల్లుతున్న ముంపు బాధితులు.

ప్రజాభూమి, వేలేరుపాడు





పోలవరం ప్రాజెక్టు కారణంగా సర్వం కోల్పోయి నిరాశ్రయులుగా మారే బాధిత ప్రజల విషయంలో అధికార యంత్రాంగం చూపుతున్న నిర్లక్ష్యం అంతా ఇంతా కాదు. నాన్ రెసిడెన్స్ పేరుతో ఎప్పుడైతే కొందరిని ప్యాకేజీలకు అనర్హులుగా ప్రకటించారో వారి పరిస్థితి నేటి వరకు అగమే గోచరంగా మారింది. గత ఐదు సంవత్సరాల నుంచి వారు వందలాది దరఖాస్తులను స్థానిక రెవిన్యూ కార్యాలయంతో పాటు కె.ఆర్ పురం ఐటీడీఏ లోను, ధవలేశ్వరం అడ్మినిస్ట్రేటర్ కార్యాలయంలోనూ, ఏలూరులోని కలెక్టర్ కార్యాలయంలోనూ, సమర్పిస్తూనే ఉన్నారు ఇంకా అదే పని కొనసాగిస్తూ ఉండటం విశేషం! అయినప్పటికీ సంబంధిత ఉన్నతాధికారులు ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప వాస్తవంగా నిర్వాసితులను గుర్తించడంలో వారు చూపే నిర్లక్ష్యం అంతా ఇంత కాదన్నది స్పష్టంగా కనిపిస్తుంది. గత వైసిపి పాలనలో గోదావరి వరదలు చుట్టుముడుతున్న సమయంలో, అధికార యంత్రాంగం గ్రామాలు వీడి పునరావాసాలకు వెళ్ళండి. మీకు పరిహారాలు ఇస్తామని చెప్పటంతో, కోయిదా, కట్కూరు, చిగురుమామిడి వంటి తదితర గ్రామాల ప్రజలు, ప్యాకేజీలతోని సంబంధం లేకుండా, అధికారుల మాట నమ్మి చల్ల వారి గూడెం పునరావాస కాలనీలకు బ్రతుకు జీవుడా అంటూ తరలి వెళ్లారు. ఈ విధంగా వెళ్లిన వారిలో ఎంతో కొంత మంది నాన్ రెసిడెన్స్ పేరుతో ప్యాకేజీలకు నోచుకోలేదు. అయినప్పటికీ వారు అధికారులు హామీ ఇచ్చారు కదా! మనకు వస్తాయి, అనే నమ్మకంతో నాటి నుంచి నేటి వరకు అదే కాలనీలో వేరే వారి గృహాల్లో నెలకు ఒక్కంటికి 12 వందల రూపాయలు అద్దె చెల్లిస్తూ జీవిస్తూ వస్తున్నారు. ఈ విషయం ప్రజా ప్రతినిధులతో సహా అధికారులకు తెలిసిందే! వచ్చిన ప్రతి ప్రజాప్రతినిధికి దరఖాస్తులు ఇచ్చి మాకు పరిహారాలు ఇప్పించండి మా గోడు వినండి అని వారి వారి ఆవేదనలను వెలు బుచ్చుతూనే ఉన్నారు. అయినా ఏ విధమైన స్పందన లేకపోవడంతో మేము ఏమి పాపం చేశాము మా గోడు ఎవరూ వినటం లేదని వాపోవటం వారివంతయింది. ఇదే విషయంపై ఇటీవల కట్కూరు, నడిమిగుమ్ము కాలనీ గ్రామస్తులు జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసు తదితరులు అందరి వద్ద విలపించారు. వీరి గోడు విన్న ప్రతి ఒక్కరూ అజంత పని అయిపోతుంది అని చెప్తున్నారు తప్ప ప్రధాన కార్యాలయాల్లో ఏ విధమైన కదలికలు లేవని, అక్కడ అధికారులు పేర్కొనడంతో మనోవ్యాధనకు గురై మంచం పట్టడం వీరి వంతైతుంది. కొందరైతే ఇటీవల ప్రాణాలే పోగొట్టుకున్నారు. ఉదాహరణకు రుద్రంకోట గ్రామానికి చెందిన సారే రామారావు అనే వ్యక్తి ఇదే బెంగతో మంచం పట్టిన విషయం అందరికీ తెలిసిందే! ప్రస్తుతం కట్కూరు ,చిగురుమామిడి, రుద్రంకోట తదితర గ్రామాల ప్రజలు అనునిత్యం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగేందుకే సమయం కేటాయించటం జరుగుతుంది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం పోలవరం ప్రాజెక్టు విషయంలో సర్వం కోల్పోయి నిరాశ్రయులుగా మారే వారికి సంపూర్ణ న్యాయం చేయాలని మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు.

## పిజిఆర్ యస్ లో అందిన అర్జీలు పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

**- పిజిఆర్ యస్ లో అందిన అర్జీలు 268. జిల్లా జాయింటు కలెక్టరు పి.ధాత్రిరెడ్డి ...**



ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి

జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా స్థాయీ అధికారులతో జిల్లా జాయింటు కలెక్టరు పి.ధాత్రిరెడ్డి నిర్వహించారు. జిల్లా జాయింటు కలెక్టరుతో పాటు జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడి యం. ముక్కంటి, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు యల్.దేవకిదేవి, డిఆర్డిఏ పిడి ఆర్.విజయ రాజు, జడ్పీ సిఇవో యం.శ్రీహరి, నగర పాలక సంస్థ కమీషనరు ఏ.భాను ప్రతాఫ్ , సర్వే ఎడి అన్సారీలు అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు పి.ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ఈ రోజు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు నుండి 268 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని తెలిపారు.ప్రజా సమస్యలు పరిష్కారంపై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నందున జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువు లోగా త్వరితగతిన, సత్వర పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదులు తమ పరిధిలోనివి కానప్పుడు వెంటనే సంబంధిత శాఖలకు ఎండార్స్ చేసి పంపాలని ఆదేశించారు. జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులతో సమావేశాలు నిర్వహించి ఫిర్యాదులు పరిష్కారంపై ఎప్పటికప్పుడు సమీక్షలు చేసినప్పుడే ప్రతి అర్జీకి నాణ్యమైన పరిష్కారం జరిగి అర్జీదారులు సంతృప్తి చెందుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా కలెక్టరేటు సూపర్డెంట్లు, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## వరదల సమయంలో ఏజెన్సీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజా భూమి, జీలుగుమిల్లి



ఏజెన్సీలో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సూచించారు.వర్షాల తీవ్రత కొనసాగుతున్నందున వ్యవసాయ పనుల కోసం వెళ్లే రైతులు, కూలీలు అలాగే ప్రయాణాలు చేసే వారు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పొంగిపొర్లుతున్న వాగులు, చెరువులు దాటే ప్రయత్నం చేయరాదని, ప్రమాదకర ప్రయాణాలకు పాల్పడకూడదని హెచ్చరించారు.వర్షాలు తగ్గే వరకు అవసరం తప్ప ఇంటి బయటకు వెళ్లకూడదని ప్రజలకు ఎమ్మెల్యే సూచించారు. ప్రాణభద్రత కోసం ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

## అధ్వానంగా తయారైన టీ నర్సాపురం అంబేద్కర్ సెంటర్ నుండి సినిమా హాల్ సెంటర్ వరకు రోడ్డు అభివృద్ధి చేయాలి

**టీ నర్సాపురం పి జి ఆర్ ఎస్ లో వినతి పత్రాలు అందజేసిన సామాజిక కార్యకర్తలు**





టి. నరసాపురం, ప్రజా భూమి

అధ్వానంగా తయారైన టీ నర్సాపురం అంబేద్కర్ సెంటర్ నుండి సినిమా హాల్ సెంటర్ వరకు రోడ్డు అభివృద్ధి చేయాలనీ కోరుతూ టి నరసాపురానికి చెందిన సామాజిక కార్యకర్తలు సోమవారం మండల కేంద్రం టీ నర్సాపురం ఎంపీడీవో కార్యాలయం మరియు తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎంపీడీవో నగరాజ కుమారి గారికి,తహశీల్దార్ తోట సాయిబాబా గారికి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ జిల్లా పరిధిలోని మండల కేంద్రం టీ నర్సాపురం అంబేద్కర్ సెంటర్ నుండి బంధం చర్ల రోడ్డులో సినిమా హాల్ సెంటర్ వరకు రోడ్డు అద్వానంగా తయారయిందనీ డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక వర్షపునీరు మూడు అడుగులకు పైగా (గుంతలలో)రోడ్డుపై నిలిచి పంట కాలువను తలపిస్తోందనీ ఈ రోడ్డులో వాహనాల సంగతి సరేసరి ప్రజల కాలినడక కూడా ఇబ్బంది అవుతున్న పరిస్థితనీ తూర్పు గూడెం, గండిగూడెం, కొరివి గూడెం,బంధం చర్ల , కే జగ్గవరం, అల్లం చర్ల, కొత్తగూడెం , తెడ్లెం, జీలకర్రగూడెం, కామవరపుకోట కు చెందిన ప్రజలు ఈ రహ దారి గుండానే ప్రయాణించాల్సి ఉందనీ ఈ అంశంపై ఇప్పటికే పలుమార్లు ప్రజా ప్రతినిధులకు అధికారులకు వినతి పత్రాలు అందజేసి ఉన్నాం తాత్కాలిక మరమ్మతులు చేసినప్పటికీ తిరిగి యధా స్థితి వర్షపు నీరు రోడ్డుపై నిలవడంతో దుర్గంధంతోపాటు రోడ్డు పక్కన ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు . దయచేసి జిల్లా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతుకు అనగా అంబేద్కర్ సెంటర్ నుండి సినిమా హాల్ సెంటర్ వరకు సిసి రోడ్డు మరియు రెండు వైపులా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలి దీనికై జిల్లా కలెక్టర్ గారు స్పందించి తగు చర్యలు చేపట్టాలని ఈ ప్రక్రియ జాప్యం అనుకుంటే అప్పటివరకు తగు మెటీరియల్ తో తాత్కాలిక మరమ్మత్తులైనా చేయాలని మండల ప్రజల తరపున ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జమీల బేగం, సామాజిక కార్యకర్తలు కొరివి వెంకటేశ్వరరావు, కొరివి నాగేశ్వరరావు, పింగుల మధు, రెడ్డి శ్రీనివాస్, బొడ్డపాటి రమేష్, నార్లపాటి ప్రసాద్ పాల్గొన్నారు.

## ఏలూరు మెడికల్ కాలేజీకి రెండేళ్లు..

**కాలేజీలోనే కేక్ కట్ చేసిన వైయస్ఆర్‌సీపీ నేతలు**

ప్రజాభూమి ఏలూరు ప్రతినిది

వైయస్ జగన్ హయాంలోనే ఏలూరు మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తి చేసి 2023 నుంచి క్లాస్‌లు కూడా ప్రారంభం అయ్యాయి.కానీ.. అసలు మెడికల్ కాలేజీనే అక్కడ కట్టలేదనేలా టీడీపీ నేతలు గత వారం రోజులుగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు.దాంతో మెడికల్ కాలేజీ ఆవరణంలోనే కేక్‌ను కట్ చేసిన ఏలూరు నియోజకవర్గ ఇంచార్జ్ మామిళ్ళపల్లి జయప్రకాష్ (%జీూ%),దెందులూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కొట్టారు అబ్బయ్య చౌదరి చౌదరి,నగర అధ్యక్షులు గుడిదేసి శ్రీనివాస్,రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నుకపెయ్యి సుధీర్ బాబు,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు నేరుసు చిరంజీవి,జిల్లా ప్రధాన కార్యదర్శి లంకలపల్లి గణేష్ జిల్లా అధికార ప్రతినిధి జాన్ గురునాథ్,రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి ఇమ్మాన్యుయేల్ జైకర్, నగర మహిళా అధ్యక్షురాలు జిజ్జువరపు విజయ నిర్మల, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇనుపనూరి జగదీష్, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కొల్లిపాక సురేష్ బాబు, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు డింపుల్ జాబ్,నగర లీగల్ సెల్ అధ్యక్షులు తంబి, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి బోగాది ప్రభాకర్, నగర యూత్ అధ్యక్షులు ఘంటా సాయి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



## మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలను భావితరాలు గుర్తుపెట్టుకోవాలి

### జీసస్ ఇంగ్లీష్ మీడియం- ప్రిన్సిపల్ యోహాను బాబు

ప్రజాభూమి, కామవరపుకోట



ప్రముఖ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలను భావితరాల యువత గుర్తు పెట్టుకోవాలి ప్రిన్సిపాల్ యోహాను బాబు.కామవరపు కోట మండలంలోని స్థానిక తడికలపూడిలో జీసస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు జాతీయ ఇంజనీర్స్ డే కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ యోహాను బాబు మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈరోజు హైదరాబాదులోని సాగు, త్రాగు నీరుతో సుఖశాంతులతో ఉంది అంటే అది మోక్షగుండం విశ్వేశ్వర పుణ్యమే అని తెలియజేశారు.1955 భారతరత్న పురస్కారాన్ని ఇచ్చే ఆయనను గౌరవించింది. అంతేగాక అనేకమైన నదులకు ఆనకట్టలు కట్టి వరద ఉధృతి తగ్గించాలని అందుకే సెప్టెంబర్ 15న ఆయన పుట్టినరోజును"జాతీయ ఇంజనీర్స్ డే" గా భారత గవర్నమెంటు ప్రకటించింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ రాంబాబు, ప్రిన్సిపాల్ యోహాను బాబు, మణికుమార్ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

కాకినాడ, కోనసీమ 

మంగళవారం , 16 సెప్టెంబర్, 2025

## బాక్సింగ్ పోటీలో కుమారి పల్ల మహాలక్ష్మి గోల్ మెడల్ విజేత



ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం ఆర్ఆర్బి హెచ్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఇంటర్ కాలేజీ యూత్ బాక్సింగ్ పోటీల్లో ఆర్ఆర్బి హెచ్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థిని కుమారి పల్ల మహాలక్ష్మి ప్రథమ స్థానం సాధించారు. . ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా స్థాయిలో జరుగుచున్న ఇంటర్ కాలేజ్ యూత్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆటల పోటీలో భాగంగా రాజమండ్రి లో వి.టి కాలేజ్ జరిగిన బాక్సింగ్ పోటీల్లో పిఠాపురం ఆర్ఆర్బి హెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని కుమారి పల్ల మహాలక్ష్మి 60 64 కేజీలు బాక్సింగ్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించారు ఈ విద్యార్థిని ఆర్ఆర్బి హెచ్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపిసి ప్రథమ సంవత్సరం చదువుతున్నది ఈ అమ్మాయి తండ్రి లక్ష్మణరావు ప్రైవేట్ కోచ్గా అతి పేదవాడైనప్పటికీ తన పిల్లలను కళాశాలలో చదువుతున్న ఇతర విద్యార్థులను తన పిల్లలను కళాశాలలో చదువుతున్న ఇతర విద్యార్థులను ప్రోత్సహిస్తూ తెల్లవారుజామున ఐదు గంటలు నుండి ఉదయం 8 గంటల వరకు శిక్షణ ఇప్పించారు బాక్సింగ్ పోటీల్లో పోటీపడేంత ఆర్థిక స్తోమత లేనప్పటికీ తన కుమార్తె ప్రతిభను గమనించి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఊటుకూరు కేశవరావు మరియు ఇతర అధ్యాపకులు బృందం సహాయ సహకారాలతో బాక్సింగ్ పోటీల్లో ఇచ్చారు కళాశాల ప్రిన్సిపాల్ మరియు తండ్రి లక్ష్మణరావు ఆశించిన రీతిగా కుమారి మహాలక్ష్మి రాజమండ్రి వీ.టి. జూనియర్ కళాశాల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల ఇంటర్ కాలేజ్ జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అండర్ 19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కాంపిటీషన్లో బాక్సింగ్ 60. 64 కేటగిరిలో ప్రథమ స్థానం సాధించారు . కళాశాలలో జరిగిన అభినందన సభలో ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఊటుకూరు కేశవరావు, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ శారద,ఎం అరుణ చిన్నబ్బాయి ఎస్.కె హుస్సేన్ మోద్దీన్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కాశీ విశ్వనాథం, ఆఫీసు ఇంచార్జ్ పల్లా సురేష్ అమ్మాయిని,తండ్రి లక్ష్మణరావు అమ్మాయి తండ్రి లక్ష్మణరావుని అభినందించారు.

## పశు వ్యాధి నిరోధిక టేకాలు

యు.కొత్తపల్లి. ప్రజా భూమి ప్రతినిధి



జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం కింద ఈనెల 15వ తేదీ నుంచి వచ్చే నెల 15వ తేదీ వరకు పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని సోమవారం ప్రారభించారు. కొత్తపల్లి మండల పశు సంవర్ధకశాఖ డాక్టర్లు హిమజ, ప్రత్యూష, శ్రీమన్నారాయణ మూర్తి తెలిపారు. గాలికుంట వ్యాధి నిరోధక టీకాలు మండలంలోని మూడు బృందాలను ఏర్పాటుచేసి నాగులపల్లి, కొమరగిరి,కొత్తపల్లి పరిధి లో గల మండల వ్యాప్తంగా 10,350 పశువులకు ఈ గాలికుంటు వ్యాధి టీకాలు వేయాలనిలక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. గాలికుంటువ్యాధి సోకిన పశువుల్లో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోవడంతో పాటు అశ్రద్ధ చేస్తే మరణాలు సంభవిస్తాయన్నారు.ఆరోగ్యంగా ఉండి నాలుగు నెలల వయసు పైబడిన అన్ని ఆవు, గేదె జాతి పశువులకు ఈ టీకాలువేయించాలని పశుపోషకాలకు సూచించారు.4 నుంచి 8 నెలల లేగదూడలకు నెలరోజుల వ్యవధిలో మరోసారి బూస్టర్ డోస్ వేయించుకుంటే వాటిలో వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అన్నిగ్రామాల పాడిరైతులు నిర్ధేశిత తేదీల్లో తప్పనిసరిగా ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



23 సంవత్సరాల క్రితం వరకు కలిసి ఆడారు, కలిసి చదివారు కలిసి కష్టసుఖాలు పంచుకున్నారు. వాళ్లంతా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2001-2002 సంవత్సరంలో పదో తరగతి పూర్తయ్యాక ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు, అనేక విధులు నిర్వహణలకు దూర దూర ప్రాంతాలకు వెళ్లిపోయారు. తమ చిన్నతనం నుండి 10 సంవత్సరాల పాటు కలిసి ఆడి పాడి చదువుకున్న వారంతా 20 సంవత్సరాలు పాటు ఎడబాటు తర్వాత ఒకసారి కలిసే సరికి మరల చిన్నతనాన్ని నెమరు వేసుకుంటూ ఆడుతూ పాడుతూ తమ పూర్వ పాఠశాల ఆవరణలోనే ఈ ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. వీరిలో అనేకమంది ఇంజనీర్లు, డాక్టర్లు, ఉపాధ్యాయులు గాను , గృహిణిలుగాను స్థిరపడ్డవారే. తమకు పాఠాలు చెప్పి, సరిగ్గా చదవకపోయినా, పాఠశాలకు డుమ్మా కొట్టిన తమ మంచి కోసమే వీపి పగులగొట్టి ఈ స్థాయికి తీసుకొచ్చిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడంతో పాటు వారితో ఉన్న జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం ద్వారా మరోసారి చిన్నపిల్లలు గా మారిపోయారు. ఈ సంవత్సరం డీ ఎస్ సి పాసై ఉపాధ్యాయుడిగా బాధ్యతలు చేపడుతున్న తమ బ్యాచ్ కు చెందిన విప్పర్తి విజయ్ కుమార్ ను కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు ఎండి ఇబ్రహీం ఖాన్, జహురుద్దీన్, జ్యోతి రాజు, సుబ్బారావు, అప్పాజి, రామనాథం, వెంకటరెడ్డి, సంజీవయ్య వీరభద్ర రావు ఉన్నారు. వారిని ఈ పూర్వ విద్యార్థులు అంతా కలిసి చిరు సత్కారం చేసి తమ గురువులకు మెమొంటోని అందజేసి కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

## ఆదిత్య లో వేద-2కె 25 జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం

ప్రజా భూమి గండేపల్లి.



గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ :భారతదేశపు తొలి ఇంజనీర్ అయిన శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని ఇంజనీరింగ్ డే సందర్భంగా విద్యా స్ఫూర్తితో జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం (వేద ) ఘనంగా ప్రారంభమైంది. ఈ సంవత్సరం వేదను స్ఫూర్తిదాయకమైన అంశంతో నిర్వహించారు. ఆదిత్య యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డా.నల్లమిల్లి సతీష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి జె.ఎన్.టి.యు.కె వైస్ ఛాన్సలర్ చేకూరి శివరామకృష్ణ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరు కాగా యూనివర్సిటీ డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. మేడపాటి శ్రీనివాస రెడ్డి,వైస్ ఛాన్సలర్ ప్రో. ఎం.బి.శ్రీనివాస్, ప్రో . వైస్ ఛాన్సలర్ (అకడమిక్) డా. ఎస్. రమాశ్రీ,డా. ఆదిరెడ్డి రమేష్,డా. రవి తంగజన్,రిజిస్ట్రార్ డా. జి. సురేష్,వేద - 2కె 25కో. ఆర్డినేటర్ డా. డి.కిషోర్ పాల్గొన్నారు. జ్యోతిప్రజ్వలన తో ప్రారంభమైన కార్యక్రమంలో ప్రో చాన్సలర్ డా. ఎన్. సతీష్ రెడ్డి వేద ప్రారంభం మరియు దాని స్థిరమైన వృద్ధిని గుర్తుచేసుకుంటూ, ఇది జాతీయ స్థాయిలో సాంకేతిక ప్రతిభను మరియు ఆవిష్కరణలు పెంపొందించే వేదికగా ఎలా రూపుదిద్దుకుంది అనే వివరాలు వివరించారు. వేద యొక్క వ్యాప్తి మరియు ప్రభావాన్ని ప్రతి సంవత్సరం విస్తరింపజేసి నిర్వాహక బృందం కృషిని ఆయన ప్రశంసించారు. ముఖ్య అతిథి డా. సి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ తన ప్రధానోపన్యాసంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక యుగంలో పోటీతత్వాన్ని కొనసాగించడానికి ఉత్తమ సాధన, నిరంతర నైపుణ్యాభివృద్ధి అవసరాన్ని పునరుద్ఘాటించారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణలను చేసి భవిష్యత్కు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. వేద కన్వీనర్ డా. కిషోర్ తన ప్రసంగంలో, ఈ సంవత్సరం దేశ నలుమూలలనుండి నుండి 14,340 మంది విద్యార్థులు వేదలో వివిధ సాంకేతిక పోటీలకు, ఈవెంట్లకు నమోదు చేసుకున్నారని తెలిపారు. విద్యార్థుల సాంప్రదాయ నృత్య ప్రదర్శన ఎంతో ఆకట్టుకుంది ఆదిత్య యాజమాన్యం తరుపున అతిథులను ఘనంగా సత్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రాజెక్టులు పరిశీలించిన ప్రతినిధులు విద్యార్థులను అభినందించారు. ఇంజనీర్ల ప్రతిభకు అద్దం పడుతూ ద్వితీయ సంవత్సరం సీఎస్.ఈ విద్యార్థి చి. డొంకిన వీర భాగ్యేష్ వ్రాసిన కవిత విశేషంగా ఆకట్టుకుంది.





## ఆర్థిక, విద్యా రంగ సమస్యలపై 'రణభేరి'

### కార్యక్రమం లో భాగంగా బైక్ జాతాను తుని నుండి ప్రారంభించిన ఎమ్మెల్సీ బి. గోపిమూర్తి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



తుని గర్ల్స్ హైస్కూల్ నందు ఉపాధ్యాయులను ఉద్దేశించి ఎమ్మెల్సీ గోపీమూర్తి మాట్లాడుతూ సంవత్సరాల తరబడి అపరిష్కృతంగా వున్న ఆర్థిక, విద్యారంగ సమస్యలు పరిష్కారం కోరుతూ ఈరోజు సెప్టెంబర్ 15 నుండి 19 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న యుటియఫ్ రణభేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. సోమవారం జాతా తుని నుండి తేటగుంట, అన్నవరం, బెండపూడి, కత్తిపూడి,చేబ్రోలు, గొల్లప్రోలు, పిఠాపురం, కాకినాడ, సామర్లకోట, పెద్దాపురం, జగ్గంపేట, ఏలేశ్వరం వరకూ సాగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి సర్వీసు రూల్సు సమస్యకు పరిష్కారం చూపడం లేదని, బదిలీలు, ప్రమోషన్లు పూర్తయి మూడు నెలలు కావస్తున్నా ఉపాధ్యాయులు ఇంకా పాత స్థానాల్లో కొనసాగుతున్నారని పేర్కొన్నారు. మూడు నెలలుగా మినిమం టైం స్కేలు టీచర్లకు జీతాలు లేకున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. హైస్కూళ్లలో పని చేయాల్సిన స్కూలు అసిస్టెంట్లు సర్ ప్లస్ పేరుతో క్లస్టరు టీచర్లుగా, ప్రైమరీ స్కూలు హెడ్మాస్టర్లుగా పనిచేయాల్సిన పరిస్థితులు కల్పించారని తెలిపారు. నాణ్యమైన విద్యనందిస్తామని చెబుతూనే ప్రభుత్వ పాఠశాలల నుండి విద్యార్థులు ప్రైవేటుకు తరలిపోయేలా కార్యక్రమాలు రూపొందిస్తున్నారని విమర్శించారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే 'యోగాంధ్ర', 'మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్' అంటూ బోధనకు ఆటంకం కలిగించే పని కావాలని చేస్తున్నారని ఆరోపించారు. ఎన్రోల్మెంట్ డ్రైవ్'కు పిలుపు ఇచ్చి తల్లుల ఖాతాలో డబ్బులు జమ చేయడం, అదే సమయంలో ట్రైనింగ్ పేరుతో ఉపాధ్యాయులను బడికి దూరం చేసశారని, తద్వారా తల్లిదండ్రులకు, సమాజానికి ప్రభుత్వ బడి పట్ల నమ్మకం లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. నిరంతరం బోధనేతర కార్యక్రమాల చుట్టూ ఉపాధ్యాయులను ఊపిరి అడకుండా చేస్తున్నారని విమర్శించారు. ఆన్లైన్, అప్లోడింగ్ కార్యక్రమంగా 'విద్యాశక్తి' కార్యక్రమాన్ని మార్చివేసి, స్వచ్ఛందం అంటూనే ఉపాధ్యాయులను ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. పరీక్షల మూల్యాంకనాన్ని ఉపాధ్యాయులకే పరీక్షగా మార్చేసారన్నారు. మరోవైపు ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయంగా ఇవ్వాల్సిన 12వ పిఆర్సీ ఊసే లేదని, ఈ కాలంలో కనీసం ఒక్క డిఏ కూడా ఇవ్వకపోగా, వేలాది కోట్లుగా పేరుకుపోయి బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో తెలియని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. సిపిఎస్ రద్దు విషయం మాట్లాడక పోగా , కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 సైతం అమలు చేయడం లేదని తీవ్రంగా విమర్శించారు.ఈ జాతా కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు టి రవి చక్రవర్తి, ఎన్ అరుణకుమారి, కె శ్రీదేవి, బి సుభాషిణి, యూటీఎఫ్ కాకినాడ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సీ హెచ్ సూరిబాబు, కె వి వి నగేష్, కాకినాడ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎమ్ వి సాయిరాం కాకినాడ జిల్లా కార్యదర్శి పి వి సత్యనారాయణ, తూర్పు గోదావరి జిల్లా నాయకులు పి జయకర్, షరీఫ్ , పశ్చిమ గోదావరి నాయకులు విజయరామరాజు, కోనసీమ అధ్యక్షులు పి సురేంద్ర కుమార్ , యుటియఫ్ పూర్వపు రాష్ట్ర కార్యదర్శి జి ప్రభాకర వర్మ, అన్నారం సీనియర్ నాయకులు రూపస్ రావు,, జిల్లా కార్యదర్శులు కె పెద్దిరాజు, టి సీతారామయ్య, ఏ సీతారామరాజు,డి కనక దుర్గా దేవి,కె సువర్ణరాజు,పి రాజబాబు, సిహెచ్.వి.రమణ, ఎస్ శ్రీరాములు, బి ధర్మరాజు, జగ్గంపేట మండల శాఖ అధ్యక్షులు జి వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి బాలాజీ కోశాధికారి కే సూర్యనారాయణ జిల్లా ఎడిట్ కమిటీ మెంబర్ %ా%. నాగేశ్వరరావు, జగ్గంపేట మండలం నుంచి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొన్నారుకాకినాడ జిల్లా అన్ని మండలాల నుండి అధిక సంఖ్యలో యూటీఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుపతి వేదిక గా మహిళా సాధికారతపై నిర్వహిస్తున్న జాతీయ సదస్సు కు

### ఏపీ శ్రీ సంక్షేమ వికలాంగుల సంక్షేమ కమిటీ సభ్యురాలు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



తిరుపతి రాహుల్ కన్వెన్షన్ సెంటర్ లో పార్లమెంట్ మరియు శాసనసభ కమిటీల జాతీయ సదస్సు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతోంది. ఇందులో శాసనసభ్యురాలు, ఆంధ్ర ప్రదేశ్ స్త్రీ, శిశు మరియు వికలాంగుల సంక్షేమ కమిటీ సభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా పాల్గొన్నారు .ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. లోక్సభ స్పీకర్ ఓం బిర్లా రాజ్యసభ ఉపాధ్యక్షుడు హరివంశ్ పార్లమెంటరీ మహిళా సాధికారత కమిటీ అధ్యక్షురాలు డి. పురందేశ్వరి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ సి. అయ్యన్నపాత్రుడు ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత మహిళా సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ గౌరు చరితారెడ్డి , ఇతర ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అధికారులు హాజరయ్యారు.

## కాంట్రాక్టు లెక్చరర్స్ రెగ్యులరైజేషన్ ప్రక్రియ పునఃప్రారంభించాలని కోరుతూ 17,18 తేదీల్లో 36 గంటలు మహిళల ఆక్రందన దీక్ష

### విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాణిక్యంగొర్ల పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఎలక్షన్ కోడ్ కారణంగా చిట్ట చివరి దశకొచ్చి నిలిచిపోయిన కాంట్రాక్టు లెక్చరర్స్ సర్వీస్ రెగ్యులరైజేషన్ ప్రక్రియను వెంటనే పునఃప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ మహిళా కాంట్రాక్టు లెక్చరర్స్ ఈ నెల 17 మరియు 18 తేదీల్లో 36 గంటలు పాటు విజయవాడ ధర్నా చౌక్ లో ఆక్రందన దీక్ష చేపడుతున్నామని కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు డా.వై.జాన్ బాబు,మాణిక్యం గొర్ల కలిసి సంయుక్తంగా సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం దాటిపోయిందని కనీసం ఇప్పటికైనా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని కోరారు.ఈ ఏడాది కాలంగా ముఖ్యమంత్రి,ఉపముఖ్యమంత్రి మంత్రుల్ని, ఉన్నతాధికారుల్ని పలుమార్లు కలిసి విన్నవించుకున్నప్పటికీ ప్రయోజనం లేకపోయిందని వాపోయారు.గత నెల 11న ఇంటర్మీడియట్



బోర్డు దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించామని,ఈ నెల 13 న ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మిక,విద్యార్థి,ప్రజా సంఘాలు మరియు మేధావులతో విజయవాడ,మాకినేని బసవ పున్నయ్య భవన్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించామని తెలిపారు.17 మరియు 18 తేదీల్లో నిర్వహించ తలపెట్టిన మహిళల ఆక్రందన దీక్ష కి ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని కోరారు.అప్పటికి ప్రభుత్వం న్యాయం చేయకపోతే ఛలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిస్తామన్నారు.ఏది ఏమైనా ప్రభుత్వం న్యాయం చేసే వరకు దశల వారీగా ఉద్యమాలు చేస్తూనే ఉంటామని,ఎట్టి పరిస్థితుల్లోనూ ఉద్యమాల్ని ఆపే ప్రశక్తేలేదన్నారు.ప్రకటన విడుదల చేసిన వారిలో రాష్ట్ర నాయకులు బిజె గాంధీ,కె.రత్నకుమారి,ఉమాదేవి,లతా,ఎన్.శ్యాం కిరణ్,వేణు గోపాల్ రాజు,శేషగిరి,ఖాదర్ వల్లీ,కాశీ రత్నం తదితరులున్నారు.

## ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయలో ఘనంగా హిందీ భాషా దినోత్సవ వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు ఆదేశాలతో ఘనంగా హిందీ భాషా దినోత్సవ వేడుకలు నిర్వహించాము.ముందుగా హిందీ పండిట్ సూర్నీడి నందిబాబు,హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు దాకే సత్యనారాయణలు మాట్లాడుతూ 1949లో హిందీ భారతదేశ అధికారిక భాషగా గుర్తింపబడినదని,హిందీ భాష దేశ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని, మాతృభాషలతో పాటు హిందీకి ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు.ఏవో నాగేశ్వరరావు హమ్ సబ్ భారతీయ హై అంటూ పాట పాడించి,జై హిందీ,జై భారత్ అంటూ నినాదాలతో హోరెత్తించారు.చిన్నారులు పాడిన హిందీ పాటలు,పద్యాలు అందరినీ అలరించాయి.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసిన అఖిల్ విద్యాసంస్థల చైర్మన్ ఇనకోటి గంగాధర్

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ని ప్రత్తిపాడు అఖిల్ విద్యాసంస్థల అధినేత ఇనకోటి గంగాధర్ మర్యాద పూర్వకంగా కలిశారు.సోమవారం ఉదయం కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా ప్రైవేటు విద్యా సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎంపీతో చర్చించారు.ఈ సందర్భంగా ఎంపీ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఇంటర్ స్టేట్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో ప్రథమ స్థానంలో ఒమ్మంగి శ్రీ భారతి విద్యానికేతన్





ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో బిఆర్కే రాజు కన్వెన్షన్ సెంటర్లో ఆదివారం నిర్వహించిన ఇంటర్ స్టేట్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి శ్రీ భారతి విద్యానికేతన్ విద్యార్థులు ప్రతిభ చాటి ప్రతిభ అవార్డులు, సర్టిఫికెట్లు అందుకున్నారు.ఈ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని వి.పావని అలాగే విద్యార్థులు ఎస్ సూర్య,ఎస్ కార్తీక్, బి.చైతన్యలు ద్వితీయ స్థానంలో నిలిచినట్లు శ్రీ భారతి విద్యా నికేతన్ కరాటే మాస్టర్ పి.బుజ్జి తెలియజేశారు.ఈ కరాటే పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానంలో అవార్డులు గెలుచుకున్న విద్యార్థులను శ్రీ భారతి విద్యాసంస్థల అధినేత సుంకర వీరబాబు ఉపాధ్యాయులు అభినందించారు.

## మర్రి వీడు లో ముద్రగడ పర్యటన



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం లో వైసీపీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పర్యటించి వైసీపీ నాయుకులును, కార్యకర్తలులను కలిశారు.ఏలేశ్వరం మండలం మర్రివీడు గ్రామానికి చెందిన కీ "శే " సఖిరెడ్డి చిట్టీబాబు కుమారుడు వంశీకృష్ణ ఇటీవల కాలంలో గాయపడడంతో వంశీకృష్ణను వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

## పలువురిని పరామర్శించిన ముదునూరి మురళీకృష్ణంరాజు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో ధర్మవరం,అన్నవరం గ్రామాల్లో నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు పలువురిని పరామర్శించారు.ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో సిద్ద రామకృష్ణ భార్య మృతి చెందడంతో వారి కుటుంబాన్ని, బొల్లు కిట్టయ్య కుమారుడు నూకరాజు మృతి చెందడంతో వారి కుటుంబాన్ని వైసీపీ నాయకులతో కలిసి పరామర్శించారు.అలాగే శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో మున్నూరు నాయుడు గుండెపోటుతో మరణించడంతో వారి కుటుంబాన్ని,అదే గ్రామానికి చెందిన కంచి రంగారావు రోడ్డు ప్రమాదంలో గాయపడంతో వారి కుటుంబాన్ని ముదునూరి పరామర్శించారు.వారందరికీ ఈ సందర్భంగా ముదునూరి మురళీకృష్ణంరాజు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నానిపల్లి చంటి,అన్నవరం ఎంపీటీసీ దడాల సతీష్,కొండపల్లి అప్పారావు,బొబ్బిలి వెంకన్న బాబు,కోలా తాతబాబు,ముచ్చర్ల దాసు,ముచ్చర్ల రాజుగ,దాడి పుత్రయ్య,నల్ల వెంకటేష్,బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

మంగళవారం , 16 సెప్టెంబర్, 2025


## యల్లమ్మ దేవాలయానికి సీసీ కెమెరాల వితరణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఎరుకల సంఘం అభ్యర్థన మేరకు హిందూపురం పట్టణంలోని నింకంపల్లి రోడ్డు లో ఉన్న యల్లమ్మ దేవాలయానికి వైకాపా నేత గుడ్డంపల్లి వేణురెడ్డి సోమవారం సీసీ కెమెరాలు వితరణగా అందజేశారు. సంఘం నాయకులు దేవాలయానికి సీసీ కెమెరాలు అందివ్వాలని కోరగా ఇందుకు స్పందించిన ఆయన వెంటనే నాలుగు సీసీ కెమెరాలను అందించారు. సీసీ కెమెరాలు ఇవ్వడం పట్ల ఎరుకుల సంఘం నాయకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎరుకల సంఘం అధ్యక్షులు పిటి రమేష్, కార్యదర్శి బిజి యల్లప్ప, మాజీ అధ్యక్ష, కార్యదర్శులు మొలోజ్ హనుమంతప్ప, కేఆర్ హనుమంతరాయప్ప, ఆలయ కమిటీ సభ్యులు హనుమయ్య, మంజునాథ్, హనుమంతప్ప, కేటి యల్లప్ప, విశ్వనాథ్, వైకాపా నాయకులు కేబి శంకరయ్య, విశ్రాంత రైల్వేఉద్యోగి కేదిరి రమణ, లేపాక్షి మండల కన్వీనర్ నిసార్, మండల ఉపాధ్యక్షులు అంజనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ జయప్ప కు ఘన సత్కారం




ప్రజాభూమి, లేపాక్షి

మండల కేంద్రమైన లేపాక్షిలో నూతనంగా నియమింపబడ్డ రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ ఈడిగ జయప్పను టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. సోమవారం రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ జయప్ప టీడీపీ శ్రేణులతో కలిసి దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేశారు. ఘనంగా నివాళులర్పించారు. భారీ కేకును కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం జయప్ప మాట్లాడుతూ, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు అధిష్టానం తనను టూరిజం శాఖ రాష్ట్ర డైరెక్టర్ గా ఎంపిక చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారిని ఎమ్మెల్యే బాలకృష్ణ, రాష్ట్ర అధిష్టానం ఎప్పటికీ మరవదన్నారు. తనకు డైరెక్టర్ పదవి రావడానికి సహకరించిన టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, నాయకులు సూర్య ప్రకాష్, మాలక్క, నరసింహారెడ్డి, అంగడి అంజి, పరిగి టిడిపి కన్వీనర్ గోవిందరెడ్డి, హిందూపురం టిడిపి నాయకులు అమర్నాథ్, ఆవుల రెడ్డి లతోపాటు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెత్త సేకరణకు వీల్ బారోస్-పరిశీలించిన చైర్మన్, కమిషనర్ -సచివాలయాలకు పంపిణీ




ప్రజాభూమి, హిందూపురం టౌన్

వార్డుల్లో చెత్త సేకరణ కోసం ప్రత్యేకంగా వీల్ బారోస్ కొనుగోలు చేసినట్లు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. కొనుగోలు చేసిన సంబంధిత వీల్ బారోస్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వార్డుల పరిధిలో ఉన్న సచివాలయాలకు క్రొత్త వీల్ బారోస్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వార్డుల్లో చెత్త సేకరణకు ఈ వీల్ బారోస్ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని చెప్పారు. మున్సిపల్ పరిధిలోని 38 వార్డులలో 43 సచివాలయాలు ఉండగా ఒక్కొక్క సచివాలయానికి ఒకటి చొప్పున మొత్తం 43 వీల్ బారోస్ పంపిణీ చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దుర్గా నవీన్, అంజి, మున్సిపల్ ఇంజనీర్ దస్తగిరి, డిఈఈలు వాణి, లోకేష్, ఏఈ.లు జనార్దన్, శంకర్, రాజేంద్ర, శానిటరీ ఇన్స్ పెక్టర్ లు శంకర్, నిజాముద్దీన్ పాల్గొన్నారు.

## మోదాలో ఘనంగా హిందీ దివస్ వేడుకలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పరిగి మండల పరిధిలోని మోదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 'హిందీ దివస్' వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు హిందీ ప్రాముఖ్యతను గురించి, హిందీని జాతీయ అధికార భాషగా ఎప్పుడు గుర్తించారు అన్న విషయాలను విద్యార్థులకు వివరించారు. హిందీ భాషను నేర్చుకోవడం ద్వారా ప్రపంచంలో ఎక్కడైనా సులువుగా పర్యటించవచ్చని తెలిపారు. ఇందులో భాగంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, పాఠశాల సీనియర్ ఆంగ్ల ఉపాధ్యాయులు కరణం గురురాజారావు, పాఠశాల సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు మదన్ మోహన్ రెడ్డిలను హిందీ ఉపాధ్యాయురాలు డాక్టర్ హెబ్జిబా గ్రేసి ఘనంగా సన్మానించారు. అలాగే పాఠశాలకు దాదాపు రూ. 20 వేల విలువచేసే పోడియంను ఆమె వితరణగా అందజేశారు. హిందీ భాష ప్రాముఖ్యతపై విద్యార్థులచే నాటికలు, సాంస్కృతిక నృత్యాలు, ప్రముఖ హిందీ కవుల వేషధారణ తదితర కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ వైద్య సేవల విషయంలో వైసీపీ దుష్ప్రచారం చేస్తోంది

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ధర్మవరం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్

### 10మందికి రూ.9.95లక్షల చెక్కులు పంపిణీ చేసిన..శ్రీరామ్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ఎన్టీఆర్ వైద్య సేవల విషయంలో ప్రభుత్వంపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ధర్మవరం టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ సూచించారు. ధర్మవరం నియోజకవర్గంలోని పలువురికి ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మొత్తం 10మందికి 9.95 లక్షల రూపాయల చెక్కులను శ్రీరామ్ అందజేశారు. చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు ఆయనతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ, ఎన్టీఆర్ వైద్య సేవలు అందక ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ముఖ్యమంత్రి ఆదుకుంటున్నారన్నారు.అయితే గత కొన్ని రోజులుగా మెడికల్ కళాశాలల నిర్మాణాలు, ఎన్టీఆర్ వైద్య సేవల విషయంలో దుష్ప్రచారం చేస్తోందన్నారు. ఇలాంటి ప్రచారాలను నమ్మవద్దని మెడికల్ కళాశాలలతో పాటు ఎన్టీఆర్ వైద్య సేవల్ని ఎక్కడా ప్రైవేటుపరం చేయడం లేదన్నారు. పేదలకు వైద్యాన్ని మరింత చేరువ చేసే విధంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయాలు ఉంటాయని శ్రీరామ్ స్పష్టం చేశారు.

## విద్య తోనే సమాజాభివృద్ధి- చాణిక్య యూనివర్సిటీ ఛాన్సెలర్ శ్రీధర్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విద్య ద్వారానే సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందని పద్మశ్రీ అవార్డు గ్రహీత, చాణిక్య యూనివర్సిటీ వ్యవస్థాపకులు ఛాన్సెలర్, న్యూ నేషనల్ ఎడ్యుకేషన్ రిఫార్మసీ సభ్యులు యం. కె. శ్రీధర్ పేర్కొన్నారు. స్థానిక సరస్వతీ విద్యా మందిరంలో సోమవారం ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సహచర ఉద్యోగులు, స్నేహితులు, విద్యార్థులు వేడుకల్లో పాల్గొని శ్రీధర్ విద్యాభివృద్ధి కోసం చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా సరస్వతీ విద్యా మందిరం రాయలసీమ కార్యదర్శి రాధాకృష్ణ, శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి పరమేశ్వర, బెంగళూరుకు చెందిన వాణిజ్య అల్యూమిని అధ్యక్షులు విజయ, జగదీష్, నారాయణ మాట్లాడుతూ, విద్యార్థులు అన్నిచోట్ల గౌరవం పొందాలంటే విద్య ఎంతో అవసరమన్నారు. విద్య ద్వారా వ్యక్తిత్వ వికాసం తో పాటు సమాజంలో గౌరవ మర్యాదలు కూడా పెరుగుతాయని తెలిపారు. సమాజంలో మార్పు ఒక్క విద్య ద్వారానే సాధ్యమవుతుందన్నారు. తల్లి తరహాలో కాపాడడంతోపాటు, అన్ని కాలాల్లోనూ ప్రతిఫలం ఇస్తుందని పేర్కొన్నారు. ఇందుకు నిదర్శనం ఎన్నో డిగ్రీలు చేసి విద్యతో శోభిస్తున్న శ్రీధర్ అందరికి ఆదర్శప్రాయుడని, అందుకే ఆయనకు కేంద్ర ప్రభుత్వ పద్మశ్రీ పురస్కారంతో సత్కరించిందనిపేర్కొన్నారు. శ్రీధర్ దివ్యంగుడైనా గొప్ప ప్రతిభాశాలి సరస్వతీ పుత్రుడని కీర్తించారు. అనంతరం శ్రీధర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చారుకీర్తి, మురళీధర్, దేవాంగం శంకరప్ప, వెంకటరాముడు, హెచ్. యం. ప్రశాంతి, కళ్యాణి, సత్యవతి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆరోగ్య సంరక్షణపై అవగాహన సిడిపిఓ వరలక్ష్మి

ప్రజా భూమి, లేపాక్షి



మండల పరిధిలోని సిరివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సిడిపిఓ వరలక్ష్మి ఆధ్వర్యంలో ఆరోగ్య సంరక్షణ పై అవగాహన కార్యక్రమం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనాథ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అంగన్వాడి సూపర్వైజర్ శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ, పౌష్టికాహారాన్ని సమతుల్యంగా తీసుకున్నప్పుడు అనారోగ్యం బారిన పడకుండా ఉంటారు. అనీమియా వంటి వ్యాధులకు గురికాకుండా ఉంటారన్నారు. సఖి కేంద్ర సిబ్బంది ఉమాదేవి, జిల్లా బాలల సంరక్షణ విభాగం కౌన్సిలర్ శివలత మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి బాలల హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బాల్య వివాహాలపై విద్యార్థినులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. పోక్సో యాక్ట్ పై పలు విషయాలను వివరించారు. బాలికలకు ఎటువంటి సమస్య ఎదురైన చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి కాల్ చేయాలని సూచించారు. లేపాక్షి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ గంగాధర్, శక్తి టీం లింగమూర్తి, చైత్ర విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వచ్చినా 100, 112 నంబర్లకు తెలపాలన్నారు. శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. హెచ్ఎం శ్రీనాథ్ మాట్లాడుతూ, విద్యార్థులు చెడుకు దూరంగా ఉం టూ విద్యాభ్యాసాన్ని కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా పోలీసులు శ్రీలక్ష్మి, శిరీష, అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య

### -ఘన నివాళులర్పించిన మున్సిపల్ ఇంజనీర్లు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



నేటితరం ఇంజనీర్లకు మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఆదర్శప్రాయుడని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. సోమవారం మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజనీర్స్ డే వేడుకలను మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, కమీషనర్ ల సమక్షంలో ఇంజనీర్లు మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఇందులో భాగంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, భారతరత్న, ఇంజనీరింగ్ పితామహుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని ఇంజనీరింగ్ డే గా ఘనంగా నిర్వహించడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇరిగేషన్, శానిటరీ ఇంజనీర్ గా అనేక కార్యక్రమాలు చేపట్టి నిర్ణీత కాలం కంటే పనులను ముందుగా పూర్తి చేశారని కొనియాడారు. ఆయన గొప్ప మేధాశక్తితో నిస్వార్థంగా సేవలందించి నేటికి సజీవంగా నిలిచిన విశ్వేశ్వరయ్య జీవితం నేటి ఇంజనీయర్లకు ఆదర్శమని తెలియజేశారు. నాగార్జునసాగర్, ప్రకాశం బ్యారేజ్ వంటి గొప్ప ప్రాజెక్టులు నిర్మించి రైతులకు ఎంతో ఆదర్శంగా నిలిచారని తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు నిర్వహిస్తున్న ఇంజనీర్ల ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ దస్తగిరి, డిఈఈలు వాణి, లోకేష్, ఏఈలు జనార్ధన్, శంకర్, రాజేంద్ర, ఏసిపి చంద్రమ్మ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ధర్మవరం లో మెగా రక్తదాన శిబిరం విజయవంతం

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు సత్య కుమార్ యాదవ్ జన్మదినోత్సవం సందర్భంగా ధర్మవరం పట్టణంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా, సత్యన్నసేన ఆధ్వర్యంలో ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం ప్రాంగణంలో ఉదయం మెగా రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వందలాది మంది కార్యకర్తలు, యువతీ యువకులు, సామాజిక సేవా నిబద్ధత కలిగిన ప్రజలు పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను రక్షించే అవకాశం లభించిందని, రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి తమ హృదయపూర్వక కృతజ్ఞతలు మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు.ఈ సందర్భంగా హరీష్ బాబు , సత్యన్నసేన ప్రతినిధులు మాట్లాడుతూ,రక్తదానం అనేది ప్రాణదానం మంత్రి సత్య కుమార్ యాదవ్ స్ఫూర్తితో సత్యన్నసేన చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలు సమాజానికి దోహదపడుతున్నాయి అని తెలిపారు. ధర్మవరం ప్రజలు ఇంత ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయం అని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నాం అని పేర్కొన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన ఈ రక్తదాన శిబిరం ధర్మవరం పట్టణంలో ఒక గొప్ప సేవా యజ్ఞంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు,సత్యన్నసేన ప్రతినిధులు బాలు, విక్రమ్ పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ హుండీ చోరీ

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



పట్టణంలోని సిద్దయ్య గుట్టలో గల శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ఉండి రెండవసారి దొంగతనమునకు గురైంది.ఆలయ కమిటీ అధ్యక్షురాలు సంకారపు జయ శ్రీ, ఉపాధ్యక్షులు పుట్లూరు నరసింహులు మాట్లాడుతూ, గతంలో హుండీని పగలగొట్టి, అందులో డబ్బులు కూడా దొంగతనం చేయడం జరిగిందని, తర్వాత ఆ దొంగ తెలివిగా తన దగ్గర ఉన్న బీగమును వేసి వెళ్లిపోయాడు అని తెలిపారు. మామూలుగా 15 రోజులకు ఒకసారి ఉండి లెక్కింపు చేయడం జరుగుతుండేదని తెలిపారు. కొద్దిరోజుల తర్వాత చూడగా బీగం తేడా ఉండడంతో తిరిగి నూతన బీగమును వేయడం జరిగిందన్నారు. హుండీ దొంగతనమునకు గురికావడం జరిగిందని తెలిపారు. హుండీలో బీగాన్ని పగలగొట్టి, సొమ్ముతో పరారయ్యాడని తెలిపారు. అనంతరం చోరీ జరిగిన విషయాన్ని తెలుసుకొని దాన్ని పరిశీలించగా హుండీలో డబ్బు దొంగతనానికి గురైందని గుర్తించడం జరిగిందన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి లెక్కింపు జరుగుతుండేదని, దాదాపుగా 3000 రూపాయల వరకు వచ్చేదని తెలిపారు. రెండవసారి కూడా హుండీ దొంగతనంకు గురి కావడం జరిగిందన్నారు. దీంతో ఆలయ కమిటీ వారు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. రాత్రిపూట గస్తీ ఉండేలా చూడాలని సీఐను కోరడం జరిగింది అన్నారు.

## దేవాలయ నిర్మాణానికి రూ.2 లక్షల వితరణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణం లోని గాంధీ సర్కిల్ లో నూతనంగా నిర్వ హిస్తున్న లక్ష్మీనరసింహ దేవాలయ నిర్మాణానికి సోమవారం పిఎస్ జనార్ధన్ పూర్ణిమ వితరణ అందజేశారు. శాశ్వత సభ్యత్వం కింద ఆ కుటుంబ సభ్యులు రూ. 2,01,116/- విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. దేవాలయ నిర్మాణానికి దాతలు విరివిగా విరాళాలు అందిస్తున్న పట్ల కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయాన్ని త్వరితగతిన నిర్మిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. విరాళం అందించిన జనార్దన్ పూర్ణిమ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనోజ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం అరికట్టాలి

### -చెక్ పోస్టును తనిఖీ చేసిన ఎక్సైజ్ ఉన్నతాధికారులు

### -సమర్థవంతంగా విధులు నిర్వహిస్తే రివార్డులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఆంధ్ర ప్రదేశ్ లోకి కర్ణాటక మద్యం రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ పి. నాగమద్దయ్య డిప్యూటీ కమీషనర్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీ రామ్ పేర్కొన్నారు. సోమవారం హిందూపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఉన్న చిలమత్తూరు మండలం బెంగళూరు - హైదరాబాద్ జాతీయ రహదారిపై ఉన్న కొడికొండ చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ రికార్డులను పరిశీలించి అనంతరం వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా సిబ్బందికి వాహనాలు క్షుణ్ణగా తనిఖీ చేయాలని, కర్ణాటక రాష్ట్ర అక్రమ మద్యం రవాణా అరికట్టాలని, సిబ్బంది చెక్ పోస్ట్ లో విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. అంకితభావంతో విధులు నిర్వహించాలని, సమర్థవంతంగా పనిచేసే ఉద్యోగులకు, కేసులు నమోదు చేసిన సిబ్బందికి రివార్డులు, ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ తనిఖీలో హిందూపురం ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య, కొడికొండ చెక్ పోస్ట్ ఎస్.ఐ. విజయ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## రెచ్చగొట్టే రాజకీయాలు చేస్తే సహించే ప్రసక్తే లేదు

### జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



గత ప్రభుత్వంలో జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలను మోసం చేయడమే పనిగా పెట్టుకుని, నేడు ఓడిపోయి అధికార కూటమిలో ఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని కులాలను అడ్డుపెట్టుకొని రెచ్చగొట్టేలా రాజకీయాలు చేస్తే సహించి ఊరుకునేది లేదని, జగన్ మోహన్ రెడ్డికి,పేర్నినానికి, రోజాను తీవ్రంగా హెచ్చరించారు.ఈ సందర్భంగా వారు జనసేన పార్టీ కార్యాలయం లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకనే బురద చల్లడం సరైన పద్ధతి కాదు అని హితువు పలికారు. సైకో బ్యాచ్ ఇష్టం వచ్చిన విధంగా అసభ్య పదజాలంతో తిట్టిస్తున్నారని, ఇది ఇలాగే కొనసాగితే మా పార్టీ గట్టిగా బుద్ధి చెబుతుందని తెలిపారు.పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేసే స్థాయి మీకు లేదని నీవు జబర్దస్త్ వంటి కార్యక్రమాలు చేసుకోవడానికి సరిపోతుందని వారు హితవు పలికారు.రాష్ట్ర ప్రజలు ఛీ కొట్టి ఓడించినా కూడా వైయస్సార్ పార్టీకి బుద్ధి రాలేకపోవడం సిగ్గుచేటు అన్నారు. వైసీపీ హయాంలో ఎక్కడైనా రోడ్డు వేశారా?, పాలించిన ఐదు సంవత్సరాలు కబ్జాలు దోపిడీలు, దౌర్జన్యాలు ప్రశ్నించే వారిపై కేసులు నమోదు చేయడానికి మీకు సమయం సరిపోయిందని తెలిపారు.అందుకే ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసి ప్రతిపక్ష హోదా లేకుండా చేసినా కూడా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి బుద్ధి రాలేదని వారిపై ధ్వజమెత్తారు. జగన్ మెహన్ రెడ్డి నవరత్నాలు అంటూ ప్రజలను నవమోసాలు చేశారని,కానీ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి వాటిని ఏడాదిలోనే అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు అభినందన తెలపడం పోయి, ఇష్టానుసారంగా నూటికి వచ్చినట్లు మాట్లాడడం ఇకనైనా మానుకోవాలని, ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు సలహా సూచనలిస్తే బాగుంటుందని తెలిపారు.

## తహసిల్దార్ కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటో
### బహుకరణ చేసిన జనసేన నాయకుడు శీలంశెట్టి లక్ష్మయ్య



ప్రజాభూమి పోరుమామిళ్ల :
కడప జిల్లా, బద్వేల్ నియోజకవర్గం, పోరుమామిళ్ల మండల పరిధిలోని తహసిల్దార్ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటం లేదని గుర్తించిన జనసేన మండల నాయకులు శీలంశెట్టి లక్ష్మయ్య పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని జనసేన మండల నాయకులతో కలిసి పోరుమామిళ్ల తహసిల్దార్ చంద్రశేఖర్‌రెడ్డికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు నగిరి రమణయ్య, బొల్లు వెంకట సుబ్బయ్య, ఇమ్రాన్, మహేష్, సుదర్శన్, పవన్ కళ్యాణ్, శ్రీను జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ విడుదల చేసినటువంటి జీవోను వెనుక తీసుకోవాలి



ప్రజాభూమి, పులివెందుల
పాఠశాలల్లోకి విద్యార్థుల తల్లిదండ్రులను,స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు తప్పనిచ్చి ఇంక ఎవరు కూడా లోనికి అనుమతించొద్దని డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ విడుదల చేసినటువంటి జీవోను వెనిక్కీ తీసుకోవాలని ఏఐఎస్ఏ నాయకు డు దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలియపరిచా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగా పేరెంట్స్ మీట్ పేరుతో పాఠశాల ల్లో కేంద్రంగా మార్చుకుంటున్నారు కానీ ఆ సమావేశాల్లో విద్యా ర్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వ్యక్తపరిచిన ప్పటికీ ఏమైనా పరిష్కరించారా. ? పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసు కోవాలంటే విద్యార్థి సంఘాల నాయకులు లోనికి వెళ్ళాలని, ఇప్పటివరకు ఇలాంటి నిర్ణయాలు ఎవరు అధికారంలోకి వచ్చిన తీసుకోలేదు కానీ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎందుకు భయపడుతుందనిఅయన అన్నారు. ఇప్పటివరకు పాఠశాలలను సందర్శించి విద్యార్థులుఎదుర్కొంటు న్న సమస్యలను అనేక గుర్తించి వాటి పరిష్కారా నికి పోరాటం చేసి విజయం సాధించిన ఘన చరిత్ర కలిగినటువంటి సంఘం ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ అని అయన తెలిపారు.విద్యార్థులు ఎక్కడ ఉంటే అక్కడికి విద్యార్థి సంఘాల నాయకులు వెళ్తారు. పాఠశాలలను సందర్శిస్తారు విద్యార్థులతో సంభాషిస్తారు వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటారని, కావున ప్రభుత్వం జారీ చేసిన జీవోను వెనక్కి తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## నేటి ఇంజనీర్లు విశ్వేశ్వరయ్య ను ఆదర్శంగా తీసుకోవాలి
### - జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్



ప్రజాభూమి, వేంపల్లె
తాగునీరు, సాగునీటితో నవభారత నిర్మాణానికి రాష్ట్రంలో కృషి చేసిన మహనీయుడు ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నాయకులు డా దాసరి రవిశంకర్ కొనియాడారు. సోమవారం మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా పట్టణంలో విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఇంజనీర్ల కు విశ్వేశ్వరయ్య ఆదర్శమన్నారు. దేశ ఖ్యాతిని నలుదిశలా చాటిన మహోన్నత వ్యక్తి విశ్వేశ్వరయ్య అని చెప్పారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రాజెక్టులే ప్రధానమని భావించిన వ్యక్తి విశ్వేశ్వరయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగ మల్లిఖార్జున, గంగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పెన్షన్లు ఇవ్వరా ? కాంగ్రెస్ పీసీసీ సభ్యులు అన్వర్ మండిపాటు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న కొత్త పెన్షన్లను మంజూరు చేయకపోవడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పీసీసీ సభ్యులు పోరుమామిళ్ల మండల అధ్యక్షులు అన్వర్ మండిపడ్డారు సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటూ డబ్బా కొట్టుకుంటున్న కూటమి ప్రభుత్వం, కొత్త పెన్షన్ల అమలులో వైఫల్యం చెందిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పోరుమామిళ్ల మండలం, రంగసముద్రం గ్రామపంచాయతీ పరిధి సుందరయ్య కాలనీలో నివాసముంటున్న ఖాదర్ బాషా( 35) కుటుంబాన్ని పరామర్శించిన ఆయన, ఈ యువకుడు లారీ క్లీనర్ గా పనిచేస్తు ప్రమాదవశాత్తు మూడు సంవత్సరాల క్రితం లారీ మీద నుంచి క్రిందపడి పక్షవాతం వచ్చి మంచానికే పరిమితమై నడవలేని స్థితిలో కాలం గడుపుతున్నాడు ఇతనికి భార్య,పిల్లలు కూడా ఉన్నారు సొంత ఇల్లు కూడా లేని ఇతను తన తల్లి వృద్ధాప్య పెన్షన్ పై జీవనం సాగిస్తున్నారు. ఇలాంటివారినైనా చూసి ప్రభుత్వం చలించకపోవడం, కొత్త పెన్షన్లు మంజూరు చేయకపోవడం చాలా దారుణం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బోగస్ పెన్షన్ ల ఏరివేత పై ఉన్న మక్కువ కొత్త పెన్షన్ల చేరివేతపై లేకపోవడం సిగ్గుచేటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసిపి ప్రభుత్వం చివరి రెండుసంవత్సరాల కాలం నుంచి, ఇప్పుడు అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఒక్క కొత్త పెన్షన్ మంజూరు చేయకపోవడం దుర్మార్గమని ఆయన అన్నారు. పెంచిన నాలుగు వేల రూపాయల పెన్షన్ ని ప్రతినెలా చూపిస్తూ,భర్త చనిపోతే ఆ పెన్షన్ భార్యకిస్తూ (స్పౌస్ పెన్షన్) సంబరపడుతున్న కూటమి ప్రభుత్వం కొత్త పెన్షన్లు ఇప్పటివరకు మంజూరు చేయకపోవడం చాలా దారుణమని, ఇప్పుడైనా మేలుకొని ఇలాంటి వారికి ప్రభుత్వసాయం అందేలా కొత్త పెన్షన్లను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఏపీలో స్థానిక ఎన్నికలకు శ్రేణులు సిద్ధం కావాలి
### మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జునరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ఏపీ.లో స్థానిక సంస్థల ఎన్నికలకు వైఎస్ఆర్సిపి శ్రేణులు సిద్ధం కావాలి. అని మాజీ పంచాయతీ రాజ్ %ఽ% రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి. పిలుపునిచ్చారు. ..ఈ సందర్భంగా నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ ఏపీ ఎన్నికల షెడ్యూల్ ఎన్నికల కమిషనర్ నీలం సాహిని ప్రకటించారని అక్టోబర్ 15లోగా ఓట్ల పునర్విభజన. రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అక్టోబర్ 16 నుంచి నవంబర్ 15లోగా వార్డుల వారీగా ఓటర్ల లిస్టు సిద్ధం చేయాలని .నవంబర్ 1 నుండి 15వ తేదీలోగా అధికారుల నీ యంకమ్మ పూర్తి చేయాలి. నవంబర్ 16 నుంచి 30లోగా ఈవీఎంలు. సిద్ధం చేయాలని. డిసెంబర్ 15 లోపు పంచాయతీ సర్పంచుల రిజర్వేషన్ రిజర్వేషన్ ప్రక్రియ పూర్తిచేయాలని. 2026 జనవరిలో నాలుగు దశల్లో ఎన్నికలు పూర్తి చేస్తామని చెప్పారని. ఇప్పటి నుండే వైసీపీ శ్రేణులు కిందిస్థాయి నుండి పై స్థాయి వరకు రాష్ట్రవ్యాప్తంగా అందరూ సిద్ధంగా ఉండాలని గ్రామాల్లో పట్టణాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్నదని కూటమి ప్రభుత్వంపై ప్రజలు. అసంతృప్తిగా ఉన్నారని అందుకే కూటమి ప్రభుత్వం ముందుగానే స్థానిక సంస్థల ఎలక్షన్లకు షెడ్యూల్ ప్రకటించారని ఇది రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఎలక్షన్ కాబట్టి ఎలక్షన్ కమిషన్. మరియు న్యాయవ్యవస్థ ఉన్నది. కాబట్టి ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని. రిజర్వేషన్ ఎవరికి వచ్చిన. వైసీపీ క్యాడర్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని. పార్టీ రహితంగా జరిగే ఈ ఎన్నికలను చాలెంజిగా తీసుకోవాలని.. ఈవీఎంల ద్వారా కాకుండా టాయిలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని. నామినేషన్ ప్రక్రియ ఆన్లైన్ ద్వారా కాకుండా గతంలో మాదిరిగానే నిర్వహించాలని. ఇటీవల జరిగిన. పులివెందల. ఒంటిమిట్ట. జడ్పిటిసి. ఎన్నికల మాదిరి కాకుండా. నిష్పక్షపాతంగా. అధికారులు. పోలీసులు. నిర్వహించాలని. ప్రజల విశ్వాసాన్ని నమ్మకాన్ని పోగొట్టుకోవద్దని. ఈ జరగబోయే స్థానిక సమస్య ఎలక్షన్లో దేశం యావత్తు. విదేశాల్లో ఉన్న. మన తెలుగు ప్రజలందరూ గమనిస్తారని.నాగార్జున్ రెడ్డి తెలిపారు.

## వృత్తి ధర్మాన్ని నిర్వర్తిద్దాం హక్కుల కోసం పోరాడుదాం
### -ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి పిలుపు




ప్రజాభూమి పోరుమామిళ్ల
ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసే క్రమంలో మన వృత్తి ధర్మాన్ని శ్రద్ధతో నిర్వర్తించి, తదుపరి మన హక్కుల కోసం పోరాటాలు చేద్దామని ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి పిలుపునిచ్చారు.
సోమవారం పోరుమామిళ్లలోని వర్ష కోచింగ్ సెంటర్ నందు శిక్షణ పొంది మెగా డీఎస్సీ 2025 నందు నూతన ఉపాధ్యాయులుగా ఎంపిక కాబడిన అభ్యర్థులకు డైరెక్టర్ బి. రమేష్ ఆధ్వర్యంలో గౌరవ సలహాదారులు జి.పి.కుల్లాయప్ప అధ్యక్షతన నిర్వహించిన అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరైన మల్లు రఘునాథరెడ్డి మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన పోరుమామిళ్లలో డీఎస్సీ కోచింగ్ సెంటర్ నిర్వహించి సుమారు 125 మంది అభ్యర్థులు డీఎస్సీకి ఎంపిక కావడంలో కోచింగ్ సెంటర్ యాజమాన్యం చేసిన కృషి అభినందనీయమన్నారు. అన్ని రంగాలలో కల్లా విద్య మరియు వైద్యరంగం ప్రధానమైనవని పేర్కొన్నారు.రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాకమునుపే ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఆవిర్భవించిన ఎస్టీయూలో మీరంతా సభ్యులుగా చేరాలన్నారు. ప్రభుత్వాలు ఏవైనా పాలకులు ఎవరైనా సరియైన మార్గంలో విద్యారంగాన్ని నడిపేలా సమస్యలు పరిష్కరించేలా ప్రాతినిధ్యాలు,పోరాటాలు చేద్దామన్నారు.తదనంతరం డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులందరినీ వారి తల్లిదండ్రులతో కలిపి శాలువా,మెమెంటోళ్ళతో యాజమాన్యం రమేష్, జీపీ కుల్లాయప్ప తదితరులు అభినందనలు తెలియజేశారుఈ కార్యక్రమంలో ఎస్టియు నాయకులు చంద్రహాస్ రెడ్డి, బాలరాజు,వాకా చంద్రశేఖర్,వివి కృష్ణారెడ్డి,ఆనంద్,బాల ఓబయ్య,రమణ, రవీంద్రబాబు, రాజగోపాల్ మరియు కోచింగ్ సెంటర్ సిబ్బంది మధు నాయబ్ రసూల్ సాగర్ శీను, అభ్యర్థుల తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్ళు ఉండి కబోదిలా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి

### కాలేజీకి వచ్చిన ఎంబీబీఎస్ సీట్లను వద్దంటూ చంద్రబాబు లేఖ రాయడం దుర్మార్గం
### వైయస్ జగన్ కు పేరు వస్తుందని, చంద్రబాబు కుట్ర
### వైకాపా మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ

ప్రజాభూమి, పులివెందుల
మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తే, కూటమి నాయకులు వాటిని సందర్శించి ముందర కడిగిన మొహాన్ని చూపించకుండా వెనకాల కడగని ముడ్డిని చూపిస్తున్నారని, మాజీ ఎమ్మెల్యేలు రవీంద్రారెడ్డి, రఘురామిరెడ్డి, రాచమల్లు ప్రసాద్ రెడ్డి, అంజాద్ భాష,ఎమ్మెల్సీ లు రామ సుబ్బారెడ్డి, గోవిందరెడ్డి లు అన్నారు. ఈ సందర్భంగా సోమవా రం పులివెందుల పట్టణంలోని మెడికల్ కళాశా లను వారి సందర్శించారు .ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలో నిర్మించడం జరిగిందన్నారు. ఇంత అధునాతనమైన టెక్నాలజీతో మెడికల్ కళాశాల నిర్మిస్తే కూటమి నాయకులు అక్కడికి వెళ్లి మెడికల్ కళాశాలలు ముందర భాగం చూపించకుం డా, వెనుక భాగంలో కొంచెం పనులు ఉన్న వాటిని చూపిస్తున్నారని వారు మండిపడ్డారు. పులివెందు లకు 50 ఎంబిబిఎస్ సీట్లు వస్తే వాటిని వద్దంటూ దుర్మార్గంగా లేఖ రాయటానికి కూటమి ప్రభుత్వా నికి మనసు ఎట్లా వచ్చిందని వారు మండిపడ్డారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు సర్వాంగ సుందరంగా దర్శనమిస్తుంటే ప్రభుత్వ మెడికల్ కళాశాలలో కూటమి నాయకులకు కనిపించలేదా కనిపించ కుంటే కంటి ఆసుపత్రిలో చూపించుకుంటే మంచిది అన్నారు.దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విద్య వైద్యాన్ని చేరువ చేస్తే చంద్రబాబు వాటిని ప్రయివేట్ పరం చేసి పేదవిద్యార్థులకు వైద్యవిద్య ని దూరం చేస్తున్నారన్నారు. ప్రభుత్వాలు విద్యార్థు ల జీవితాలు బాగుండాలని కోసం ఆరాటపడతారు గాని ఇలా విద్యార్థుల జీవితాల్లో అంధకారం నింపడానికి ప్రయత్నం చేసే ప్రభుత్వం ఒక కూటమి



ప్రభుత్వం అని వారు వాపోయారు. విద్యార్థుల ఉసురు తగిలిన ఏ ప్రభుత్వాలైన బాగుపడిన రో జు లు చ రి త్ర లో లేవన్నారు. మెడికల్ కాలేజీలు ఒకేసారి పూర్తి కావని ఐదు సంవత్సరాలలో పూర్తవుతాయని వారన్నారు.
పులివెందుల మెడికల్ కాలేజీ కి ఎన్ ఎం సి 2024-25కు సంబంధించి 50 ఎమ్ బి బిస్ సీట్లు మంజూరు చేస్తే వస్తే మేము సౌకర్యాలు కల్పించలేము అని చెప్తూ మాకు సీట్లు వద్దని కేంద్రానికి లేఖ రాసి వెనక్కి పంపారని వారు తెలిపారు.చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేస్తే పేద విద్యార్థుల పొట్ట కొట్టినవాడు అవుతార న్నారు. ప్రజా ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత పాలక ప్రభుత్వంపై ఉందని,కానీ చంద్రబాబు దోచిపెట్టడమే పనిగా పెట్టుకున్నారన్నారు.రాష్ట్ర ప్రజలు ఇవన్నీ గమనిస్తూనే ఉన్నారని ప్రైవేటీకరణ చేస్తే వైకాపా ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తా మని వారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ చైర్మన్ చిన్నప్ప, మాజీ చైర్మన్ రసూల్, వేముల మండల వైకాపా కన్వీనర్ నాగెళ్ల సాంబశివా రెడ్డి,మాజీ డైరెక్టర్ అంబకపల్లి నారాయణస్వామి, కౌన్సిలర్లు కోడి రమణ, పార్నపల్లి కిషోర్,లక్ష్మీ భార్గవి, లక్ష్మీ ప్రసన్న, బొగ్గిటి పురుషోత్తం, మల్లికార్జున, వైకాపా నాయకులు పద్మనాభరెడ్డి, రవి, చెన్నకేశవులు, బాల అశ్వర్థ రెడ్డి, తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు

## మిట్టమల్లేశ్వరునికి ప్రత్యేక పూజలు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయం లో మిట్టమ ల్లేశ్వరునికి సోమవారాన్ని పురస్కరిం చుకొని ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారుజాము న నుండి స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్ర స్వామి,శివస్వాముల ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం, భస్మాభిషేకం, సహస్ర “ నామ అష్టోత్తర శతనామావళి, భష్మాభిషేకం,లింగా ష్టకం తదితర పూజా కైంకర్యాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.
ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర రెడ్డి, మాట్లాడుతూ సోమవా రాన్ని పురస్కరించుకొని ఆలయానికి పెద్ద సంఖ్య లో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకం తో భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదా లను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎండోమెంట్ సిబ్బంది ఆలయ నిర్వాహకు లు తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు



ప్రజాభూమి, పులివెందుల
భారతరత్న శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మది నాన్ని పురస్కరించుకొని స్థానిక జేఎన్టీయూ పులివెందుల ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సంద ర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి.విష్ణువర్ధన్ శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమా లవేసి నివాళులర్పించి,దేశాభివృద్ధికి ఆయన చేసిన సేవల గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. శేష మహేశ్వరమ్మ, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం.సూ ర్యనారాయణ రెడ్డి,సి.ఎస్.ఈ.విభాగా ధిపతి డాక్టర్ జి.మురళి, మెకానికల్ ఇంజనీరింగ్ అధ్యా పకులు డాక్టర్ ఏ.దామోదర్ రెడ్డి,సివిల్ ఇంజనీ రింగ్ అధ్యాపకులు మురళి,మాధవరెడ్డి, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపిస్టులకు ‘డాక్టర్’ అనేది ఎన్ సీఏ హెచ్ పి ఇచ్చిన హక్కు
### డాక్టర్. యం. ప్రభుదాస్



ప్రజాభూమి, పులివెందుల
ది ఫిజియోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్. యం. ప్రభుదాస్ మాట్లాడుతూ డిజిహెచ్ఎస్ వారు విడుదల చేసిన లేఖ వెనక్కి తీసుకోవడం జరిగింది..ఫిజియోథెరపిస్ట్ పేరుకు ముందు డాక్టర్ అని పెట్టుకోవచ్చు.పేరు చివర ఫిజయోథెరపిస్ట్ అని ఖచ్చితంగా పెట్టుకోవాలి. ఎన్ సి ఏ హెచ్ పి 2025 కరికులం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో అన్ని అనుమతులతో జీవో వచ్చిన తర్వాత కూడా ఫిజయోథెరపిస్ట్ లను అగౌరవ పరిచేలా డి జి హెచ్ ఎస్ వారు బాధ్యతాయుతమైన పదవిలో ఉండి సరైన అవగాహనా లేకుండా లేఖలు రాయడం అంటే గౌరవ పార్లమెంట్ ను, కేంద్ర ప్రభుత్వ విధానాలను అగౌరవ పరచడం అవుతుంది. డిజిహెచ్ ఎస్ వారు లేఖ ను వెనక్కి తీసుకున్నప్పటికి ఫిజియోథెరపిస్ట్ లకు అన్యాయం జరిగింది.
ఇది పునరావృతం కాకుండా చూడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి అని కోరుకుంటున్నాము అని డాక్టర్. యం. ప్రభుదాస్ కోరడమైనది.ఇప్పుడు ఫిజియోథెరపి చదివిన విద్యార్థులు, డిగ్రీ పూర్తి చేసిన వ్యక్తులు ‘డాక్టర్’ అనే పదాన్ని తమ పేరుకు ముందు ఉపయోగించచ్చు .నీట్ పరీక్షా అనివార్యంగా మారింది %-% ఫిజియోథెరపి (బిపిటి) లో ప్రవేశించాలంటే 12 వ తరగతి (బయోలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ) తో పాటు నీట్ లో ఉత్తీర్ణత అవసరం .బి పి టి డిగ్రీ (బాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపి) కాలం 5 సంవత్సరాలు (4 ఏళ్లు ం 1 ఏడాది ఇంటర్న్‌షిప్) కు పెరిగింది .నేషనల్ కమిషన్ ఫర్ ఎల్లైడ్ అండ్ హెల్త్‌కేర్ ప్రొఫెషన్స్ ( ఎన్ సి ఏ హెచ్ పి ) ప్రకారం బి పి టి పూర్తి చేసినవారు డాక్టర్ అనే పదాన్ని ముందు,పి టి అనే పదాన్ని తర్వాత ( డాక్టర్ పేరు, పి టి, ) వినియోగించవచ్చు .ఫిజియోథెరపిస్ట్‌కి ప్రస్తుతం భారతదేశంలో మరింత గౌరవం, ప్రాధాన్యం లభిం చింది .”డాక్టర్” అనే ఉపనామం వినియోగింపచేసే హక్కును అధికారికంగా గుర్తించారు .ఇతర వైద్య వృత్తిలోని డాక్టర్లతో కలికితురాలో కాకుండా, “పి టి” సఫిక్స్ ( ఫిజియోథెరపిస్ట్ ) తప్పనిసరిగా ఉపయోగించాలి .ఇది 1916 లో అడిగిన ప్రాముఖ్యతకు స్మరణగా పేర్కొంటున్నారు . ఫిజియోథెరపిస్టు ల విద్య, ప్రాముఖ్యత, స్థానాన్ని పెంచేలా ప్రభుత్వ మార్పులు చోటు చేసుకున్నాయి .గ్లోబల్ స్టాండర్డ్స్ కి భారత్ ఫిజియోథెరపీ రంగాన్ని సమం చేసింది .ఇది ఫిజియోథెరపి విద్యార్థులకు, ప్రాక్టీస్ చేస్తున్న వారికి గర్వంగా, ప్రోత్సాహంగా మారింది.ఫిజియో థెరపిస్ట్ లు కూడా జనరల్ మెడికల్ ప్రాక్టీస్ చేయ కుండా ఫిజియోథెరపి చికిత్స మాత్రమే చేయాలి అని కోరడం జరిగింది.

## భిన్నత్వంలో ఏకత్వానికి హిందీభాష దోహదం
### - ట్రిపుల్ ఐటీ అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్

ప్రజాభూమి, వేంపల్లె
హిందీ భాష దేశ ఔనత్యానికీ ప్రతికని, భిన్నత్వంలో ఏకత్వానికి దోహద పడుతుందని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్ అన్నారు. సోమవారం ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ 1,6 విభాగాల ఆధ్వర్యంలో జాతీయ హిందీ భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే ఎన్ఎస్ఎస్ అధికారి డా.కోనప్ప మాట్లాడుతూ హిందీ భాష వల్ల దక్షిణ ఆసియాలో ఎక్కడైనా మాట్లాడేందుకు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల పరీక్షలు రాసేందుకు సులభతరం ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి హిందీ భాషను రాయడం, చదవడం, మాట్లాడేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారతపై పార్లమెంటు- శాసనసభ కమిటీల జాతీయ సదస్సు










ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి: తిరుపతి జిల్లా, స్థానిక రాహుల్ కన్వెన్షన్ సెంటర్, తిరుపతిలో నిర్వహిస్తున్న "మహిళా సాధికారతపై పార్లమెంటు మరియు శాసనసభ కమిటీల జాతీయ సదస్సు"రెండవ మరియు చివరి రోజులో భాగంగా సదస్సుకు చేరుకున్న వివిధ రాష్ట్రాలకు చెందిన డెలిగేట్లు. సోమవారం తిరుపతిలోని స్థానిక రాహుల్ కన్వెన్షన్ సెంటర్ నందు జరిగిన'మహిళా సాధికారత సదస్సుకు హాజరైన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ ఉపాధ్యక్షుడు హరివంశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ స్వాగతం పలికిన పార్లమెంటరీ మహిళా సాధికారత కమిటీ అధ్యక్షురాలు డి. పురందేశ్వరి, ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ సి. అయ్యన్నపాత్రుడు, ఆంధ్రప్రదేశ్ శాసన మండలి డిప్యూటీ చైర్ పర్సన్ ఎమ్. జకియా కానం, ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజు, రాష్ట్ర మహిళా సంక్షేమకమిటీ చైర్పర్సన్ చరితారెడ్డి, ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్య దేవర, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ పోలీసుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. రెండవ రోజు నిర్వహించిన జాతీయ మహిళా సాదికారత సదస్సును జాతీయ గీతం, రాష్ట్ర గీతాలాపనలతో సభ ప్రారంభమైంది. అనంతరం వేదికపై ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ కు శాలువా కప్పి శ్రీరామ పట్టాభిషేకం చిత్ర పటాన్ని మరియు ఆంధ్రప్రదేశ్ శాసనమండలి డిప్యూటీ చైర్ పర్సన్ కు శాలువా కప్పి శ్రీ వారి చిత్ర పటాన్ని శాసన సభ సభాపతి, ఉప సభాపతులు బహుకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా సంక్షేమ కమిటీ చైర్పర్సన్ చరితారెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం ఆల్ ఇండియా ఫస్ట్ నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ పార్లమెంటరీ అండ్ లెజిస్లేటివ్ కమిటీ సదస్సు పవిత్రమైన తిరుపతి నగరంలో ముగుస్తున్న సమయంలో మనమందరం ముఖ్యమైన మార్గదర్శకత్వం సాధించామని గర్వంగా చెప్పగలమన్నారు. ఈ సదస్సు ద్వారా మనం ముఖ్యంగా తెలుసుకున్నది ఏమనగా మహిళా సాధికారత లేకుండా వికసిత భారత్ సాధ్యం కాదు అలాగే మహిళా ప్రగతి చేయకుండా వికసిత ఆంధ్రప్రదేశ్ కూడా అసాధ్యమని తెలుసుకున్నామన్నారు. ఈ రెండు రోజుల్లో మహిళా సాధికారతకు గొప్ప ఆలోచనలు అభిప్రాయాలు వినే అదృష్టం మనకందరికీ లభించిందని, భారతదేశంలో మహిళా సాధికారతను మరింత ముందుకు తీసుకువెళ్లడానికి ఈ సమీక్షా సమావేశం ద్వారా స్పష్టమైన మార్గాలను కూడా గుర్తించడం జరిగిందన్నారు. ఈ సదస్సులో జెండర్ బడ్జెటింగ్ విషయంలో స్థానిక అవసరాలకు అనుగుణంగా మహిళా సాధికారతకు ప్రతిభావంతంగా తీసుకెళ్లడానికి మన అభిప్రాయాలను పంచుకోవడం జరిగిందన్నారు. విజనరీ లీడర్ గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 30 సంవత్సరాల క్రిందనే ముందు చూపుతో మహిళా సాధికారత కోసం డ్రాక్షారామ ఉద్యమం ద్వారా కోటిమంది గ్రామీణ పట్టణ నిరుపేద మహిళలను సంఘటితం చేయడం జరిగిందన్నారు. దీనికి ఉదాహరణలే నా నియోజకవర్గంలోని ఓర్వకల్లు మండల మహిళా సమాఖ్య సాధించిన ప్రగతి మరియు విజయాలే నిదర్శనం అన్నారు. ఓర్వకల్లు ప్రాంతం ఎంతో వెనుకబడిన ప్రాంతం అని, అంతేకాకుండా అత్యధికంగా మహిళలు నిరక్షరాస్యులుగా ఉన్న ప్రాంతం కరువు కాటకాలతో ప్రజలు ఇబ్బందులు పడేవారని, అదే సమయంలో సెల్ఫ్ హెల్ప్ గ్రూపులుగా ఏర్పడి వారి ఎంతో ప్రగతిని సాధించడం జరిగిందన్నారు. వారు సాధించిన విజయాలకు యుఎన్డీపీ ద్వారా అవార్డు కూడా లభించిందన్నారు. ఆ అవార్డు లభించిన స్ఫూర్తితో మరింతగా వారు భాద్యతాయుతంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. ప్రభుత్వ సహాయం లేకుండా మంచి స్కూల్ ను ఏర్పాటు చేసుకొని మహిళా సంఘం ఆధ్వర్యంలోనే బాలబాలికల స్కూల్ నిర్వహించుచున్నారన్నారు.ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ లో ఒక ఎంఎస్ఎంఈ పరిశ్రమను ఏర్పాటు చేసుకోవడానికి కూడా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారన్నారు. అంతేకాకుండా అక్కడ ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసి ఉచితంగా శిక్షణ ఇచ్చి చదువుకున్న యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని కూడా తెలియజేయడానికి నేను ఎంతో గర్వపడుతున్నానన్నారు. మరొక కీలక అంశం మనం చర్చించినది మన భారతదేశము డిజిటలైజేషన్ వైపు వేగంగా ముందుకు వెళుతున్నదని, కానీ లక్షలాది మహిళలు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో సామాజికంగా వెనుకబడిన వర్గాల్లో ఉన్నవారు ఇంకా మొబైల్ ఫోన్లకు ఇంటర్నెట్ లకు డిజిటల్ విద్యకు దూరంగా ఉన్నారన్నారు. కావున ఈ డిజిటల్ విద్యా యుగంలో మహిళలకు సాంకేతిక విజ్ఞానం అవసరమని, సాంకేతిక అవగాహన కలిగి ఉంటె మహిళలు ఎంతో శక్తివంతమైన ఆయుధమై మహిళా సాధికారతకు అవకాశం ఇవ్వగలదని అన్నారు. ఆ దిశగా యువ నేత ఐటి సాంకేతిక మార్గదర్శి నారా లోకేష్ స్వారథ్యంలో మహిళలకు సాంకేతిక విజ్ఞానం అందించడానికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. మహిళా సాధికారత కోసం మనకు శాసనసభ మరియు పార్లమెంటరీ కమిటీల సభ్యులుగా ఈ సభా సిఫార్సులను వాస్తవ రూపంలోకి తీసుకురా వాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. భారతదేశంలో ప్రతి మహిళ గౌరవంగా స్వేచ్ఛగా ధైర్యంగా జీవించే అవకాశాన్ని పొందాలని, ఇదే ఈ సదస్సు యొక్క లక్ష్యం కావాలన్నారు. ఈ గొప్ప సదస్సును అనుగ్రహా దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువైన తిరుమల తిరుపతి నగరంలో నిర్వహిం చడానికి కారకులైన గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకి, హరివంశ్ నారాయణ్ సింగ్‌కి, అయ్యన్న పాత్రుడుకి, రఘురామ కృష్ణం రాజు కి, శ్రీమతి పురంధేశ్వరి అలాగే ఈ సదస్సును విజయవంతం కావడానికి నిర్విరామంగా కృషి చేసి అన్ని సదుపాయాలు కల్పించిన అధికారులకు అలాగే పాత్రికేయ మిత్రులకు కూడా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నా నన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ మనమందరం కలసి నడిస్తే, మహిళల సాధికారత ఒక కల కాదు –అది త్వరిలోనే ఒక సత్యం అవుతుంది. మొదటిగా ఈ రెండు రోజులు పాటు జరిగిన తొలి 'మహిళా సాధికారతపై పార్లమెంటు మరియు శాసనసభ కమిటీల జాతీయ సదస్సు విజయవంతంగా పూర్తవడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా నన్నారు. ఈ రెండు రోజులు సదస్సులో విశ్లేషించిన సమస్యలు, జరిగిన చర్చలు, పంచుకున్న అనుభవా లు –ఇవన్నీ కలిపి మనకో కొత్త దిశ, కొత్త ఆత్మవిశ్వాసాన్ని ఇస్తాయన్నారు. గిందన్నారు. 28 సంవత్సరాల తరువాత మొదటిసారిగా ఇంత విస్తృత స్థాయిలో ఈ సమావేశం జరగడం చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లోక్‌సభ స్పీకర్, దగ్గుబాటి పురంధేశ్వరి చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. 2023 –లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలలో 33% సీట్ల రిజర్వేషన్. ప్రస్తుతం లోక్‌సభలో మహిళలు 14% మాత్రమే ఉన్నారు (ప్రపంచ సగటు 26.5% కంటే తక్కువ).ఇది అమలులోకి రాగానే మహిళలకు విధాన నిర్ణయంలో సమాన భాగస్వామ్యం కలుగుతుందని, సమగ్ర పాలనకు మార్గం సుగమం అవుతుందన్నారు. రువాండా లో అమలవుతున్న మహిళా రిజర్వేషన్లను ఉదాహరిస్తూ వారు– 30% కోటా నుండి 10 ఏళ్లలో 64% మహిళా శాసనసభ్యులను పెంచారన్నారు.

## మెగా అభిమాని మా భాషకు అంబేద్కర్ జాతీయ సేవారత్న పురస్కారం

### - సేవకు ప్రతిరూపం చిరంజీవి సేవా సంఘం అధ్యక్షుడు మా భాష



ప్రజాభూమిప్రతినిధి – సూళ్లూరుపేటటౌన్

ప్రతిఫలాన్ని ఆశించకుండా అభాగ్యులకు అండగా తాను తలపెట్టిన సేవా కార్యక్రమాలకు సోమవారం విజయవాడ అక్కినేని నాగేశ్వరావు కళాకేంద్రం గ్రంథాలయంలో మహల్ మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ 3వ వార్షికోత్సవం సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక, ఒరిస్సా,రాష్ట్రాల్లో వివిధ రంగాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సేవకులను జాతీయ సేవా రత్న పురస్కారంతో సత్కరించారు. అందులో సూళ్లూరుపేట కు చెందిన చిరంజీవి సేవా సంఘం అధ్యక్షుడు మాభాషని అంబేద్కర్ జాతీయ అవార్డు పురస్కారంతో సత్కరించారు. ఈ సందర్భంగా మాభాష మాట్లాడుతూ ఈ అవార్డు రావడం మరింత బాధ్యతను పెంచింది దీని స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని. చిరంజీవి స్ఫూర్తితో సూళ్లూరుపటలో చిరంజీవి సేవ సంఘం ద్వారా మేము చేస్తున్న సేవా కార్యక్రమాలు గుర్తించి నన్ను ఈ అవార్డుకి ఎంపిక చేసిన మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ వారికి ధన్యవాదములు నాతోపాటు సేవ చేస్తున్న చిరంజీవి సేవ సంఘం సభ్యులందరికీ ఈ అవార్డు అంకితం చేస్తున్నానని అని అన్నారు.

## బ్రహ్మర్షి గురూజీ సిద్దేశ్వర తీర్థల ఆశ్రమాని సందర్శించిన మారిషస్ ప్రధానమంత్రి డాక్టర్ నవీన్ చంద్ర రామ్గోళం, వీణా రామ్గోళం దంపతులు







ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

రామచంద్రాపురం మండలం సి రామాపురంలో వున్న బ్రహ్మర్షి గురూజీ సిద్దేశ్వర తీర్థర ఆశ్రదమాని మారిషస్ ప్రధానమంత్రి డాక్టర్ నవీన్ చంద్ర రామ్గోళం, వీణా రామ్గోళం దంపతులు సందర్శించారు. సిద్దేశ్వర తీర్థ ఆశ్రమ పీఠాధిపతి బ్రహ్మర్షి గురువానంద గురుజీ, రాష్ట్రదేవాదాయ, ధర్మతదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, తిరుపతి యంపి గురుమూర్తి, చంద్రగిరి శాసన సభ్యులు పులివర్తి నాని, తుడా అధ్యక్షులు దివాకర్ రెడ్డిలతో మారిషస్ ప్రధానమంత్రికి శంఖానాధంతో అపూర్వ స్వాగతం పలికారు. ప్రధానమంత్రి దంపతులను పీఠాధిపతి బ్రహ్మర్షి గురువానంద గురూజీ శాలువాలు కప్పి ,ప్రత్యేక జ్ఞాపికలను అందించి, ఆశిర్విదించారు. ఈ సందర్భంగా బ్రహ్మర్షి గురువానంద గురూజీ మాట్లాడుతూ ఉన్నత స్థితిలో ఉండినా సింపుల్ గా జీవనం సాగించటం నవీన్ చంద్ర రామ్గోళం ప్రత్యేకత అని ప్రశంసించారు. డా నవీన్ చంద్ర రామ్గోళం తండ్రి శివశంకర్ రామ్గోళం మారిషస్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేయడం వలన"మారిషెష్ పితామహుడు"గా పేరుగాంచినట్లు తెలిపారు. నవీన్ చంద్ర రామ్గోళం చేపట్టిన ప్రజా సేవకు గుర్తింపుగా ఇప్పటికే నాలుగు పర్యాయాలు మారిషస్ ప్రధానమంత్రిగా ఎంపికయ్యారని తెలిపారు.మరింత దీర్ఘ కాలం నవీన్ చంద్ర ఉన్నత పదవిలో ఉండగలరని గురూజీ ఆశాభవం వ్యక్తం చేసారు. మారిషన్ ప్రధాన మంత్రి డా, నవీన్ చంద్ర రామ్గోళం దంపతులను "లక్ష్మీనారాయణలు"గా గురూజీ పేర్కొన్నారు. బ్రహ్మర్షి ఆశ్రమం నుంచి మారిషస్ దేశంలో విద్య వైద్య అభివృద్ధికి వెయ్యి మిలియన్ల డాలర్లను వితరణ చేస్తున్నట్లు గురూజీ ప్రకటించారు. మారిషష్ ప్రధానమంత్రి డాక్టర్ నవీన్ చంద్ర రామ్గోళం మాట్లాడుతూ హిందువుగా బ్రహ్మర్షి ఆశ్రమానికి రావటం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. గురూజీ ఆశీస్సులతో తాను నాలుగు సార్లు మారిషష్కు ప్రధానమంత్రి అయ్యానని తెలిపారు. గురూజీకి కృతజ్ఞతలు తెలియజేసి,వారి ఆశీస్సులు పొందటానికి ఆశ్రమానికి వచ్చానని మారిషన్ ప్రధాన మంత్రి డా, నవీన్ చంద్ర రామ్గోళం తెలిపారు. అనంతరం గురూజీ ఆశ్రమం నుండి తిరుమల శ్రీవారి దర్శనానికి బయలుదేరి వెళ్లారు. రామచంద్ర పురం బ్రహ్మర్షి ఆశ్రమం వద్ద తిరుపతి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ఆర్ సి పురం తహసిల్దార్, మధుసూదన్ రావు పలువురు అధికారులు మారిషన్ ప్రధాన మంత్రి డా, నవీన్ చంద్ర రామ్గోళం వీడ్కోలు పలికారు.

## బాలసుబ్రమణ్యం మృతదేహానికి శంకర్ రెడ్డి నివాళులు

ప్రజాభూమి ప్రతినిధి –సత్యవేడు ఆర్సీ ఇంచార్జి:

తిరుపతి జిల్లా సత్యవేడు మండలం ఎన్ఆర్ అగ్రహారం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ మండల ప్రధాన కే బాలసుబ్రమణ్యం(75) మృతదేహానికి టిడిపి నియోజకవర్గ కార్యక్రమ సమన్వయకర్త శంకర్ రెడ్డి నివాళులు అర్పించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో సోమవారం ఉదయం 10 గంటల సమయంలో ఎన్ఆర్ అగ్రహారం స్వగృహంలో బాలసుబ్రమణ్యం మృతి చెందారు.సమాచారం అందుకున్న శంకర్ రెడ్డి స్థానిక టిడిపి నేతలు చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణయ్య యాదవ్, రాధాకృష్ణ,శ్యాం ప్రసాద్ రెడ్డి, శివయ్య, హేమభూషణం, వాసు, మురళి( చికెన్ చిన్న) తదితరులతో కలిసి ఎన్ ఆర్ అగ్రహారం గ్రామానికి చేరుకుని బాల సుబ్రహ్మణ్యం మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. బాల సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా కల్పించారు. అక్కడినుంచి టిడిపి నేతలు వెంట రాగ కొత్తమారికుప్పం పంచాయతీ అమావాస్ రెడ్డి కండ్రికలో అనారోగ్య కారణాలవల్ల మృతి చెందిన తాండవ కృష్ణ(52) మృతదేహాన్ని శంకర్ రెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. స్థానిక టిడిపి నేతలు అమావాస్ రెడ్డి, దేవేంద్ర తదితరులు ఉన్నారు.





## స్విమ్స్ ఆధ్వర్యంలో పాకాల, దామల చెరువులో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్



ప్రజాభూమి ప్రతినిధి – చంద్రగిరి

చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని పాకాల మండల కేంద్రంలో టీటీడీకి చెందిన తిరుపతి శ్రీవెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ పిహెచ్సితో పాటు దామల చెరువులోని గ్రామ సచివాలయం –1లో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిం చినట్టు వైద్యాధికారులు డాక్టర్ బాబు అలెగ్జాండర్, రవిరామ్ తెలిపారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యల పై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతో పాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్.వి. కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్, నోడల్ ఆఫీసర్లు డాక్టర్ టివిడి.ప్రత్యూష, డాక్టర్ ఎం.లలిత్ పర్యవేక్షణలో జరిగినది. ఈ కార్యక్రమాల్లో డాక్టర్ అరవింద్ కుమార్, డాక్టర్ లక్ష్మీ పూజిత, స్విమ్స్ మెడికల్‌ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ హరిత, ఎంపిహెచ్ఈఓ వాట్కిన్స్, ఎంపిహెచ్ఎస్ లు వెంకటరమణ, చిట్టెమ్మ, అంజలీ దేవి, పిహెచ్ సి సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు...

## ఎస్ఎస్ స్పోర్ట్స్ అకాడమీ



ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు ఆర్సి ఇంచార్జి

తిరుపతి జిల్లా గూడూరు షూటింగ్ రేంజ్ నందు నిర్వహించిన అండర్–14 అండ్ 17 బాలబాలికల షూటింగ్ జిల్లా జట్టు ఎంపికల కార్యక్రమమునకు ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు, క్రీడా పోషకులు కడివేటి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా విచ్చేసినారు. జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి 40 మంది క్రీడాకారులు ఎంపికలలో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే క్రీడల్లో పాల్గొంటూ భవిష్యత్తులో చక్కని ఉద్యోగ అవకాశాలు పొందాలని సూచించారు. ఈ పోటీలకు సెలక్షన్ కమిటీ సభ్యులుగా సీనియర్ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఎస్. సుబ్రహ్మణ్యం, పిడి.కరీముల్లా, రమేష్, సురేష్, విజయలక్ష్మి, విజయ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఏంజెల్స్ కరస్పాండెంట్, శ్రీకాంత్ రెడ్డి, గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్, శివకుమార్ రెడ్డి, వారాహి ఇంగ్లీష్ మీడియం స్కూల్, చంద్రశేఖర్, మరియు ఎస్ఎస్ స్పోర్ట్స్ అకాడమీ అధినేత శంకర్, షూటింగ్ కోచ్ జయశంకర్, క్రీడాకారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు...

## దగ్గుబాటి పురందేశ్వరిని కలిసిన రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్




ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి నగరం

తిరుపతి లోని హొటల్ తాజ్ నందు నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ పార్లమెంటరీ మరియు లెజిస్లేటివ్ కమిటీస్ అండ్ ఉమెన్స్ ఎన్ఫోర్స్మెంట్ సదస్సుకు హాజరైన భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకురాలు, రాజమండ్రి పార్లమెం టరీ సభ్యురాలు దగ్గుపాటి.పురందేశ్వరిని రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్ కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జల్లి మధుసూదన్ మాట్లాడుతూ.. భారతీయ రాజకీయాల్లో మహిళా నాయకత్వానికి అగ్రగామి ఉదాహరణగా నిలిచిన పురందేశ్వరి ఎల్లప్పుడూ ఆదర్శంగా నిలుస్తారు. ఆమెకు ఉన్న విశిష్టమైన సేవా భావం, పారదర్శక రాజకీయ ధోరణి, ప్రజల పట్ల ఉన్న అంకితభావం అందరికీ స్ఫూర్తిదాయకం. రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి ఆమె కృషి అమూల్యం అని అన్నారు. పురందేశ్వరి రాజకీయ నైపుణ్యం, విలువలకు కట్టుబాటు, సమాజ హితాన్ని ముందుంచే దృక్పథం పార్టీకి ఒక అమూల్యమైన ఆస్తి. అలాంటి మహనీయ నాయకురాలి సాన్నిధ్యం నాకు గౌరవకరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పురందేశ్వరికి ఘనాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మరియు మండల నాయకులు పాల్గొన్నారు...

## శ్రీరామ్‌నగర్ చైతన్య పాఠశాలలో హిందీ దివస్ వేడుకలు

### -విద్యార్థుల నృత్యాలు, కవితా పఠనాలతో ఆకట్టుకున్న కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :

పట్టణం లోని స్థానిక శ్రీరామ్ నగర్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాలలో హిందీ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నృత్య ప్రదర్శనలతో పాటు హిందీ భాష గొప్పతనాన్ని తెలిపే గేయాలు, కవితలు, పద్యాలు, వ్యాకరణాంశాలతో అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ ఎ. రూపాదేవి మాట్లాడుతూ హిందీ భారతదేశ జాతీయ భాష కావడంతో ప్రతి విద్యార్థి దానిపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. చిన్న వయసు నుంచే హిందీ నేర్చుకోవడం ద్వారా భాష పట్ల గౌరవ భావన పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎ.జి.యం సురేష్ మాట్లాడుతూ హిందీ భాష దేశ ఐక్యతకు ప్రతీక అని, విద్యార్థులు దానిని మరింతగా అభ్యసించి ముందుకు నడపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీన్ త్రివేణి, ఇన్చార్జులు కల్పన, శ్రీహరి, వంశీ, ఉపాధ్యాయులు షేక్ అహ్మద్ తాజ్, భువనేశ్వరి, మంజు తదితరులు పాల్గొనారు



# శ్రీశ్రీ అంకాళ పరమేశ్వరి ఆలయంలో చోరీ

- మండలంలోని ఆలయాలలో చోరీల పరంపర
- స్వైర విహారం చేస్తున్న దొంగలు
- ఇటీవల గూడలి సంగమేశ్వర భీమేశ్వర స్వామి ఆలయాలలో చోరీ
- గాల్లో దీపంలా దేవుని ఆస్తులు, హుండీ కానుకలు.ఆభరణాలు
- వ్యవస్థల పై నమ్మకం కోల్పోతున్న ప్రజలు భక్తులు

ప్రజాభూమి ప్రతినిధి - కోట
తిరుపతి జిల్లా కోట మండలంలోని దేవాలయాలలో దేవుని ఆస్తులకు, నగలకు, కానుకలకు భద్రత లేకుండా పోతుంది. ఇంటి దొంగలు, బయటి దొంగలు యదేచ్ఛగా దోపిడీలకు పాల్పడుతున్నారు. మండలంలో ఎన్నడూ లేని విధంగా దొంగలు స్వైర విహారం చేస్తున్నారు. అందుకు నిదర్శనవే కోట మండలం శ్యామసుందరపురం కాలనీ చల్ల కాలువ నది ఒడ్డున వెలిసి ఉన్న శ్రీశ్రీ అంకాళ పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో చోరీ సంఘటన. శ్రీశ్రీ అంకాలమ్మ పరమేశ్వరి ఆలయంలో శనివారం




అర్ధరాత్రి చోరీకి యత్నించిన ఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఆదివారం ఉదయాన్నే ఆలయ నిర్వహకులు ఆలయం వద్దకు వెళ్లి చూడగా ఆలయ ప్రధాన తలుపులకు ఉన్న తాళమును ఇనుప రాడ్డుతో పగలగొట్టి అమ్మ వారి హుండీని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. వెంటనే కోట పోలీసులకు సమాచారం అందించడంతో ఆలయం వద్దకు కూడా పోలీసులు చేరుకుని చోరీ జరిగిన తీరును పరిశీలించి హుండీ జాడ కోసం చుట్టు పక్కల ప్రదేశం అంతా గాలించారు. హుండీ జాడ ఎక్కడ కాన రాలేదు. ఈ నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. గత వే నెలలో గూడలి సంగమేశ్వర స్వామి ఆలయంలో చోరీ జరిగిన సంఘటన సంచలనం రేపింది. చోరీ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చి గ్రామస్తులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన నేటికీ పురోగతి లేదు. చోరీ జరిగి ఐదు నెలలు కావస్తున్న దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ పూర్తి విచారణ ఇంత వరకు చేవట్టలేదు. మండలంలో దేవాలయాలు జరుగుతున్న వరుస చోరీల పై సమగ్ర విచారణ చేపట్టకపోతే ఇటువంటి చోరీలు పునరావృతం అయ్యే ప్రమాదం ఉంది...

# జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన గుండ్రా మనోజ్ కుమార్

- విద్యానగర్ టిటిసి కాలేజీలో ఉత్తమ విద్యార్థిగా గుర్తింపు
- ట్రైనింగ్ సమయంలోనే ప్రతిభ చాటిన ఘనాపాటి
- వరుసగా రెండో ఏడాది జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు
- ఉపాధ్యాయుడే ఉత్తమ సమాజ నిర్మాత
- పాన్ ఇండియా ఎడ్యుకేషన్ అవార్డు గ్రహీత గుండ్రా.మనోజ్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి - కోట
ఉపాధ్యాయ వృత్తిలో విశేష సేవలందిస్తున్న దుత్తలూరు వాసి గుండ్రా.మనోజ్ కుమార్ కు మరో ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు వరించింది. గురుపూజోత్సవం సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని సెప్టెంబర్ 5 పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ మరియు ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో తెలుగు సిని హాస్య నటుడు భద్రం. విశిష్ట అతిధిగా ఆదివారం గుంటూరులోని కెన్నెడి నెక్స్ట్ జనరేషన్ ఇంటర్నేషనల్ స్కూల్లో పాన్ ఇండియా ఎడ్యుకేషన్ అవార్డు కార్యక్రమం జరిగింది. ఈ సంవత్సరం దేశ వ్యాప్తంగా ఉన్న




ప్రైవేటు ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రొఫెసర్లు వేల సంఖ్యలో ఈ అవార్డుకు నామినేషన్లు చేసుకోగా కేవలం 1000 మంది మాత్రమే ఎన్నికయ్యారు. ఈ అవార్డులను 2021వ సంవత్సరం నుండి ఇస్తున్నారు. ఈ విద్యా సంవత్సరంలో గుండ్రా.మనోజ్ కుమార్ కూడా అవార్డు పొందడం విశేషం. ఈ సందర్భంగా మనోజ్ కుమార్ మాట్లాడుతూ..నిరంతరం నేర్చుకునే ఉపాధ్యాయులే మంచి విద్యావంతులను తయారు చేయగలరని జ్ఞానం మరియు అంకిత భావానికి ప్రతిరూపం ఉత్తమ గురువులేనని ఒక్క చదువులో మాత్రమే కాక విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడే విధంగా వినూత్నమైన ప్రయోగాలు విశిష్టమైన ప్రయత్నం పటిష్టమైన ప్రణాళికలతో అన్ని రంగాలలో విజయం సాధించే దిశగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉత్తమ గురువుల మాత్రమే ముందుంటారని అటువంటి ఉపాధ్యాయులు మాత్రమే ఉత్తమ సమాజ నిర్మాతలు కాగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ప్రొఫెసర్లు విద్యావంతులు ఇస్రో శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు. అవార్డు రావడం పట్ల మనోజ్ కుమార్ ను తల్లిదండ్రులు, బంధుమిత్రులు, గ్రామస్తులు, సహచర ఉపాధ్యాయులు అభినందిస్తూ కొనియాడారు...

# ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం ఉద్యమిద్దాం

## - ఓలా ఓపర్ ర్యాపిడో సంస్థలు రద్దు చేయాలి

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:
ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం వాహన మిత్ర పథకం కింద ఇస్తున్న 15000 రూపాయల నుంచి 25 వేలకు పెంచాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అందరి కార్మికులకు వాహన మిత్ర వర్తింపుచేయాలని కోరుతూ సిఐటియు ఏఐటీయూసీ ఐఎఫ్టియు అనుబంధ ఆటో యూనియన్ల ఆధ్వర్యంలో భారీ ఎత్తున తిరుపతి కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి సిఐటియు జిల్లా అధ్యక్షులు జి బాలసుబ్రమణ్యం ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షుడు కేతారి రాధాకృష్ణ ఆటో యూనియన్ గౌరవాధ్యక్షుడు ఎస్ జయచంద్ర, ఐఎఫ్టియు నగర కార్యదర్శి లోకేష్ ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి శివ,విజయ్ కుమార్ బి. వి రమణయ్య ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మయ్య ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి నగర కార్యదర్శి ఎన్ డి రవి తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనంతపూర్ సభలో ప్రతి ఆటో కార్మికుడికి 15 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించాడు కానీ ప్రభుత్వం ప్రకటించిన



తీరుతనులు పరిశీలిస్తే కేవలం 2.90 వేల మందికి మాత్రమే వర్తింప చేస్తామని దీనికి 470 కోట్లు కేటాయించడం జరిగింది . అయితే రాష్ట్రవ్యాప్తంగా ఆటో కార్మికులు 13 లక్షల 25 వేల మంది ఉన్నారు. వీరందరికీ ఈ పథకం కింద డ్రైవర్ కం ఓనర్ మరియు డ్రైవర్లు ఎక్కువమంది వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని యువగలం పాదయాత్రలో నారా లోకేష్ గారు ఇచ్చిన హామీ ప్రకారం వాటిని ఇప్పటివరకు అమలు చేయలేదు. దీనివల్ల చాలామంది ఆటో కార్మిక కుటుంబాలకు బాగుపడడానికి ఉపయోగపడుతుంది. ఆటో డ్రైవర్లు ఎక్కువమంది ప్రమాదవశాస్తా చనిపోతుంటారు. వారికి ప్రభుత్వం నుంచి ఎక్కడ కూడా ఎక్స్రేసియా గాని ఇన్సూరెన్స్ ఇవ్వడం కానీ చేయడం లేదు. దీని ఫలితంగా వారి కుటుంబాలు తీవ్రంగా నష్టపోవడానికి అవకాశం ఉంది. అదే విధంగా జీవో నెంబర్ 21 వలన ఎక్కువ మంది కార్మికులకు నష్టం జరుగుతున్నది. విపరీతమైన




పెనాల్టీలు వేయడం జరుగుతున్నది. కాబట్టి దీనిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. విదేశీల యాప్లను ఫలితంగా రాపిడో ఓలా ఉబర్ వలన ఆటో కార్మిక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. తక్షణమే ఈ యాప్ల రద్దుచేసి ప్రభుత్వమే యాప్ ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఏటీసీ సెంటర్ల వల్ల ఫిట్నెస్ లేవనే కారణంతో రిజెక్ట్ చేస్తున్నారు. మీ సెంటర్లన్నీ ప్రైవేటు వాళ్లకు అప్పజెప్తున్నారు. దీనివల్ల నష్టం చేకూరుస్తుంది. కాబట్టి తక్షణమే ఈ సెంటర్ ను రద్దు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు పురుషోత్తం రెడ్డి,వాసు, బాదుల్లా గోపి దీప,కుమార్ రాము ప్రసాద్ వెంకటేష్ సురేష్ వెంకటేష్ సతీష్ ప్రమీల రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన వైకాపా నేతలు

**మరువు రాని వ్యక్తి గుంటమడుగు రఘురామరాజు**
**ప్రతినిత్యం ప్రజా సమస్యల పై పోరాటం చేసేవాడు**
**వైయస్సార్సీపి రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి దేశి రెడ్డి.మధుసూదన్ రెడ్డి**



ప్రజాభూమి ప్రతినిధి - ఓజిలి
ఆరిమేను పాడు ఎంపీటీసీ సభ్యులు గుంటమడుగు రఘురామరాజు కుటుంబాన్ని వైకాపా ఓజిలి వైకాపా మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు వైఎస్ఆర్సిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి, వైకాపా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండూరు వెంకట సుబ్బరాజు, కో - ఆప్షన్ సభ్యులు షేక్. ఖాదర్ బాషా, గ్రద్ద గుంట వైకాపా సీనియర్ నాయకులు ప్రసాద్ నాయుడు, అజమతుల్లా సోమవారం పరామర్శించారు. ఇటీవల ఆరిమేను పాడు ఎంపీటీసీ సభ్యులు గుంటమడుగు రఘురామరాజు గుండె పోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చే ధైర్యం చెప్పారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆయన వెంట పలువురు వైకాపా నాయకులు తదితరులు ఉన్నారు...

# చెత్తలో గూడూరు మాలవ్య నగర్

ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్
తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని మాలవ్యనగర్ ప్రాంతంలో చెత్త సమస్య రోజు రోజుకు తీవ్రంగా మారుతోంది. వీధుల పక్కన చెత్త బుట్టలు ఏర్పాటు చేసినా వాటి నుంచి చెత్త వాహనాలు సకాలంలో తరలించకపోవడంతో చెత్త కుప్పలు రోడ్ల పై పేరుకుపోతున్నాయి.





చెత్త బుట్టలు నిండిపోయి రోడ్డు పై చెత్త చెల్లా చెదురుగా పడిపోవడం, ఆహార మిగులు పదార్థాల పై జంతువులు తిరగడం వంటివి స్థానికుల ఆరోగ్యానికి ముప్పు కలిగిస్తున్నాయి. దుర్వాసనతో పాటు దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి స్థానికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రానున్న రోజులో వర్షాల వల్ల ఈ సమస్య ఎక్కువగా అవుతుంది అని ప్రజలు అంటున్నారు. మున్సిపల్ సిబ్బంది చెత్త సేకరణలో నిర్లక్ష్యం వహించడం వల్లే ఈ సమస్య మరింత పెరుగుతోందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు ఈ దుర్వాసనతో శ్వాస సమస్యలకు గురవుతున్నారని తక్షణమే మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి శుభ్రత చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు...

# దళిత నాయకుల పై కూటమి ప్రభుత్వం అరాచకాలు-ఎమ్మెల్సీ మేరగ మురళీధర్

ప్రజాభూమి ప్రతినిధి - కోట
తిరుపతి జిల్లా కోట మండలం కర్లపూడి గ్రామం నందు వైయస్సార్ పార్టీ కోట మండలం ప్రధాన కార్యదర్శి పాముల.సురేంద్ర ప్రహరీ గోడను గత నెల 25వ తేదీన కూటమి నాయకులు అక్రమంగా ఇంటిలోకి ప్రవేశించి ప్రహరీ గోడను పగలగొట్టడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక సంస్థల



ఎమ్మెల్సీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మేరగ.మురళీధర్ వైకాపా నాయకులతో కలిసి పాముల సురేందర్ ను పరమర్శించారు. ఈ సందర్భంగా మేరగ మురళీధర్ మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి దళిత నాయకుల పై కార్యకర్తల పై దాడులు చేస్తున్నారన్నారు. కాలం ఎప్పటికీ ఒకేలా ఉండదని రాబోవు రోజుల్లో దీనికి మూల్యం చెల్లించుకోక తప్పదు అని అన్నారు. వైసిపి నాయకులకు కార్యకర్తలకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుంది అన్నారు. ఇకనైనా దళిత నాయకుల పై అరాచకాలు ఆపండి అని వైఎస్ఆర్ పార్టీ మెరుగ మురళీధర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోట మండల కన్వీనర్ పలగాటి.సంపత్ కుమార్ రెడ్డి, కర్లపూడి సర్పంచ్ సన్నారెడ్డి.చెంచు రాఘవరెడ్డి, వాయు గుండ్లా.నాగరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ రాజారాంరెడ్డి, తన్నమాల కోటారెడ్డి, సుంకర. నాగూర్ యాదవ్, పెళ్లూరు. కోటేశ్వర రెడ్డి, మాజీ జడ్పిటిసి మంగమూరు.సుబ్రహ్మణ్యం, ఉలస.కస్తూరి యాదవ్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కనుపూరు. జగదీష్, శశిధర్ రెడ్డి, బీసీ నాయకులు ముని కుమార్, భాస్కర్, శివశంకర్, పాండు, జరుగుమల్లి బుజ్జయ్య, స్వరూప్, రాయపు.రవీంద్ర, మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు...

# పాచి పెంచులయ్యకు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే

ప్రజాభూమి ప్రతినిధి - తొట్టంబేడు :
మండలం లోని ఇలగనూరు గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాచి పెంచులయ్య ఆకస్మిక మృతి చెందారు. మంగళవారం ఆయన పార్థివ దేహానికి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి పున్నం వాసుదేవ నాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను



పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వారి కుటుంబానికి తోడుగా ఉంటుందని ధైర్యం చెప్పారు ఆయన తో పాటు నివాళులర్పించిన వారిలో పాచి చిన్న వెంకటయ్య, సుబ్రమణ్యం నాయుడు, సుబ్రమణ్యం యాదవ్, పాచి కాలయ్యా, పెంచులయ్య, మణి, బుల్లెట్ జయశ్యామ్, పసల సురేష్, నక్క రమణ తదితరులు ఉన్నారు.

# గూడలి ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన

## జనతా క్లినిక్ సేవలు అభియందనీయం - షనీల్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - కోట
తిరుపతి జిల్లా కోట మండలం గూడలి గ్రామం లోని కోట - నాయుడుపేట రోడ్డు మార్గం ప్రక్కనే ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో కోట పట్టణంలోని జనతా క్లినిక్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.



ఈ సందర్భంగా గూడలి వైసీపీ నాయకులు వేమారెడ్డి షనీల్ రెడ్డి వైద్య శిభిరాన్ని ప్రారంభించారు. మండలంలోని పలు గ్రామాలు నుంచి వచ్చిన రోగులకు డాక్టర్ ఉమేర, డాక్టర్ జగదీష్, జనతా క్లినిక్, కోట, డాక్టర్ విక్రమ్ రెడ్డి, అపోలో నెల్లూరు హాస్పిటల్, స్త్రీల వ్యాధులు, రక్తహీనత, కీళ్ళ నొప్పులు, మోకాలి నొప్పి, నడుము నొప్పి, బిపి, షుగర్, రక్తహీనత, గ్యాస్ ట్రబుల్, కీళ్లు, ఎముకలు, నరముల సంబంధిత వ్యాదులకు పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వేమారెడ్డి షనీల్ రెడ్డి, పల్లెమల్లు విజయసారధి రెడ్డి, దాసరి కోటయ్య, లక్కు క్రిష్ణ రెడ్డి, ముచ్చకాల.వెంకటకృష్ణయ్య, కటికలా.సత్యనారాయణ నిర్వాహకులు పల్లోలు.రాజనాల, ఆములూరు.నాగార్జున, తదితరులు పాల్గొన్నారు...

# ఏవీకేఆర్ జడ్పీహెచ్ఎస్ లో 69వ స్కూల్ గేమ్స్ క్రీడలు

ప్రజాభూమి ప్రతినిధి - కోట
తిరుపతి జిల్లా కోట పట్టణంలోని అల్లారెడ్డి వెంకటకృష్ణారెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్లో 49వ స్కూల్ గేమ్స్ 16వ తేదీ నుంచి జరగనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి పేర్కొన్నారు. మండల స్థాయిలో ఈ నెల 16,17, 18 తేదీలలో కోట బాలుర ఉన్నత పాఠశాల నందు జరుగుతాయని 16వ తేదీ బాలికలకు 17 ,18 తేదీలలో బాలురకు ఎంపికలు జరుగుతాయన్నారు. ఇందులో అండర్ 14, 17 ,19 విభాగాలలో పోటీలు కోటలో జరిపి ఎంపికైన క్రీడాకారులను గూడూరులో జరిగే డివిజన్ స్థాయి క్రీడా పోటీలకు పంపుతామని పేర్కొన్నారు. ఈ క్రీడలకు అవసరమైన ఏర్పాట్లన్నీ పూర్తయినట్లు తెలియజేశారు. అండర్-14కు 1-1- 2012, అండర్ -17కు 1-1-2009, అండర్ - 19 1-1- 2007, తర్వాత పుట్టిన వాళ్ళు ఈ క్రీడా పోటీలకు అర్హత గా పేర్కొన్నారు...

# అలివేలు మంగమ్మ గుడి - భక్తులకు మౌలిక సదుపాయాల లోపం

ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు
తిరుచానూరు శ్రీ అలివేలు మంగమ్మ గుడికి ప్రతి రోజూ 30 వేల మందికి పైగా భక్తులు తరలి వస్తున్నారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి నిలబడుతున్నప్పటికీ వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు మాత్రం లేకపోవడం తీవ్ర అసౌకర్యంగా మారింది. ఆలయానికి లక్షల



రూపాయల ఆదాయం వస్తున్నప్పటికీ భక్తుల కోసం ఏర్పాటు చేసిన టాయిలెట్లు చాలా కాలంగా పని చేయకపోవడం గమనార్హం. ప్రస్తుతం భక్తులు వాడుకుంటున్నవి కేవలం పంచాయతీ బాత్రూములు మాత్రమే. టాయిలెట్లు ఎక్కడున్నాయో చూపించే సైన్ బోర్డులు కూడా లేవు. దీని వల్ల బయట నుండి వచ్చే మహిళలు, వృద్ధులు, పిల్లలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. భక్తులు చెబుతున్నట్లు అంత పెద్ద ఆలయం ఉన్నా, కనీస బాత్రూముల సదుపాయాలు కూడా సరిగా లేకపోవడం బాధాకరం. పరిశుభ్రమైన వసతులు కల్పించడం ఆలయ అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. ఆలయ ప్రతిష్ఠకు తగ్గట్టుగా తక్షణమే మౌలిక వసతులు, ముఖ్యంగా పరిశుభ్రమైన టాయిలెట్లు, తాగునీరు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు...

# మోక్షగుండం సేవలు ఆదర్శనీయం

## -ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కె. సంతోష రావు

ప్రజాభూమి - తిరుపతి నగరం

సమాజా భివృద్ధికి మోక్షగుండం విశ్వేశ్వరాయ సేవలు ఆదర్శనీయమని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోషరావు పేర్కొన్నారు. ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం మోక్షగుండం విశ్వేశ్వరాయ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి సంతోషరావు మాట్లాడుతూ..ఇంజనీరుగా భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరాయ అనేక నిర్మాణాత్మక పనులను చేపట్టి ప్రజల మదిలో శాశ్వతంగా నిలిచారన్నారు. పేద కుటుంబంలో జన్మించినప్పటికీ ఆయన నిబద్ధత, అంకిత భావంతో పనిచేస్తూ సమాజాభివృద్ధిలో మరపురాని పాత్రను పోషించారన్నారు. పనినే దైవంగా భావిస్తూ రోజుకు 18 గంటల పాటు పని చేసిన ఆయనను అప్పట్లో భారత ప్రభుత్వం భారతరత్న బిరుదుతో గౌరవించడం గొప్ప విషయమన్నారు. నేటి ఇంజనీర్లు మోక్షగుండం అడుగు జాడల్లో నడుస్తూ..ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) పి. అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్ హెచ్ఆర్డి ఎన్. శోభా వాలెంటీనా, జనరల్ మేనేజర్లు రామచంద్రరావు, కృష్ణా రెడ్డి, రమేష్, ప్రసాద్, సురేంద్ర రావు, మురళీ కుమార్, వెంకటరాజు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



**మోక్షగుండం విశ్వేశ్వరాయ విగ్రహావిష్కరణ :** భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరాయ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని ఎపిఎస్ఇబి ఇంజనీర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం అసోసియేషన్ అతిథి గృహ ప్రాంగణంలో మోక్షగుండం విగ్రహాన్ని ఎపిఎస్పిడిసిఎల్ సీఎండి కె. సంతోషరావు, పూర్వపు సిఎండిలు కలాల రంగనాథం, పంగూరు గోపాల్ రెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. మోక్షగుండం సమాజానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్ఇబి ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆదనపు ప్రధాన కార్యదర్శి డి.నాగరాజు, డిస్కమ్ కార్యదర్శి పుల్లా.బాలాజీ, ఉపాధ్యక్షులు ఉయ్యాల రమేష్, బ్రాంచ్ సెక్రటరీ కె. జయప్రకాష్, సభ్యులు మునిప్రసాద్, భాస్కర్ నాయుడు, స్వాతి, రవికుమార్, వెంకటలక్ష్మి, గుణశేఖర్, మాధవ రావు తదితరులు పాల్గొన్నారు...

# రైతులకు గిట్టుబాటు ధర కల్పించండి - తలపా దామోదరం రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :



రైతులు వరి పంటకు గిట్టుబాటు ధర లేక అప్పుల ఊబిలో కూరుకుపోతూ తమ కుటుంబాలను పణంగా పెట్టే పరిస్థితి ఏర్పడిందని, వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకుని రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కాంగ్రెస్ పార్టీ తలపా దామోదరం రెడ్డి డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ రైతులే దేశానికి వెన్నెముకలని, కానీ నేడు పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం, వ్యవసాయ వ్యయం అధికమవడం, దిగుబడి తగ్గిపోవడం వలన రైతులు అనేక రకాలుగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల నష్ట నివారణకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, మండలం యువజన అధ్యక్షులు నవీన్, నాగరాజు, మహేష్, సంతోష్, జోసెఫ్, చరణ్, అల్లావుద్దీన్, సారథి, రాజేష్ పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి సబ్ జైల్లో హెచ్ఐవి, హెపటైటిస్-సి పై అవగాహన



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్: ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు స్టెప్స్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సోమవారం శ్రీకాళహస్తి సబ్ జైలులో ఖైదీలకు హెచ్ఐవి హెపటైటిస్-సి పై అవగాహన కార్యక్రమం నిర్వహించి పరీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా స్టెప్స్ ప్రాజెక్ట్ మేనేజర్ భాస్కర్ మాట్లాడుతూ, హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాప్తి కారణాలు, నిరోధక చర్యలు, సుఖవ్యాధుల ప్రభావం, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు గురించి వివరించారు. అలాగే, 2017లో అమలులోకి వచ్చిన భారత ప్రభుత్వ చట్టం ప్రకారం హెచ్ఐవి సోకిన వారికి కూడా సమాన హక్కులు ఉన్నాయని ఖైదీలకు స్పష్టంచేశారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ సిబ్బంది పవన్, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర ఆలయ దర్శనానికి రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరి వంశీ

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :



రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరి వంశీ, రాజ్యసభ సభ్యురాలు సుధా నారాయణ సోమవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనానికి విచ్చేశారు. దేవస్థానం కార్యనిర్వాహ ణాధికారి బాపిరెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ కుమార్ రెడ్డి దంపతులు, బొజ్జల బృందమ్మ సాదరంగా ఆహ్వానించి వారికి అంతరాలయ దర్శనంతో పాటు వేదాశీర్వచన ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో ఈవో బాపిరెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దంపతులు, బృందమ్మతో పాటు దేవస్థానం, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి సేవలో ప్రిన్సిపల్ సెక్రటరీ...



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :

శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి ఈరోజు దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ ఎం. హరి జవహర్ లాల్, ఐఏఎస్ విచ్చేశారు ఆలయ కార్యనిర్వాహణాధికారి టి. బాపిరెడ్డి సాదరంగా ఆహ్వానించి, వారికి అంతరాలయ దర్శనంతో పాటు వేదాశీర్వచన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం ప్రిన్సిపల్ సెక్రటరీ ఆలయంలో క్యూలైన్లు, లడ్డూ ప్రసాదం పోటు, భక్తులతో ముఖాముఖి వంటి అంశాలను పరిశీలించారు. భక్తుల సౌకర్యార్థం పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో టి. బాపిరెడ్డి, డిప్యూటీ ఈవో బిఎన్.ఆర్. కృష్ణారెడ్డి, ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఆలయ ఏఈఓ విద్యాసాగర్, పర్యవేక్షకులు నాగభూషణం, ఇన్స్పెక్టర్ సుదర్శన్, ఏపీఆర్ ఓ రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు నిలయంగా రాయలచెరువు అనుపల్లి రోడ్డు -పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు



ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం

రామచంద్రపురం మండలంలోని రాయల చెరువు కట్ట దగ్గర నుంచి అనుపల్లి వరకు ఉన్న రోడ్డును బాగు చేయాలని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారిన పరిస్థితులు మాత్రం మారడం లేదని ప్రజలు వాపోతున్నారు. రాయల చెరువు కట్ట నుంచి అనుపల్లి వారికి రోడ్డులో గుంతలకు గుల్ల మిక్సింగ్ వేసి వదిలేశారని వర్షాల కారణంగా ముళ్ళ మిక్సింగ్ మొత్తం తేలిపోయిందని రోడ్లు చెరువులను తలపిస్తున్నాయని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు ఆర్ అండ్ బి అధికారులకు తెలియపరిచిన ఫలితం శూన్యమని ఆవేదన చెందారు. ప్రతి రోజు ఈ రోడ్డులో ఏదో ఒక ప్రమాదం జరుగుతుందని కావున ఇకపైనైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయాలని పలు గ్రామాల ప్రజలు కోరుచున్నారు. తిమ్మరాజు పల్లి దళిత వాడ వద్ద రోడ్డు చెరువును తలపిస్తుందని చిన్న పిల్లలు, ద్విచక్ర వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు...

# బ్రహ్మర్షి గురూజీ ఆశ్రమాన్ని సందర్శించి లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా





ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రాపురం

తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రపురం మండలంలో సి.రామాపురం గ్రామంలో ఉన్న బ్రహ్మర్షి ఆశ్రమంను లోకసభ స్పీకర్ ఓం బిర్లా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం, దేశ రక్షణ సాధ్యమని శ్రీ బ్రహ్మర్షి ఆశ్రమ పీఠాధిపతి బ్రహ్మర్షి గురువానంద గురూజీ అన్నారు. తిరుపతిలో జరిగిన జాతీయ మహిళా సాధికారత కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లోకసభ స్పీకర్ ఓం బిర్లా ఆదివారం రాత్రి 8 గంటలకు సి.రామాపురం గ్రామంలో ఉన్న బ్రహ్మశ్రీ గురూజీ ఆశ్రమాన్ని సందర్శించారు. స్పీకర్ కి పూర్ణ కుంభంతో మంగళ మేళంతో సిద్దేశ్వర తీర్థ ఆశ్రమ పీఠాధిపతి బ్రహ్మర్షి గురువానంద గురూజీ బ్రహ్మర్షి గురూజీ ఘన స్వాగతం పలికారు. భారత దేశం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, హోరీంశాఖా మంత్రి అమిత్ షాల నేతృత్వంలో అన్ని రంగాలలో పురోభివృద్ధితో ముందుకి సాగుతున్నదని పేర్కొన్నారు. లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ..దేశంలోని మహిళల ఆర్థిక సౌలంబనకు కేంద్ర ప్రభుత్వం పెద్దపేట వేస్తున్నదని తెలిపారు. ఎన్డీఏ పదకొండేలా పాలనలో ప్రజలకు సుపరిపాలన అందించామని తెలిపారు.

అనంతరం ఆశ్రమంలో ఉన్న లక్ష్మీనారాయణ స్వామిని, జైన్ మందిరాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్పక్టర్ ఓం బిర్లాకు బ్రహ్మశ్రీ గురవానంద గురుజీ స్వామి వారి శేష వస్త్రాన్ని బహుకరించి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వాదించారు. ఆశ్రమ నిర్వాహకులు స్పకర్ ఓం బిర్లాను శాలువా కప్ప చందన మాలతో సన్మానించి లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, ఎస్పై భక్తవత్సలం, ఆశ్రమ నిర్వాహకులు రాజేష్, కొఠారి, శాంతి లాల్, సరళ బోత్ర, ఆశిష్ మెహతా, రాంప్రకాష్, తదితరులు పాల్గొన్నారు...

# బాధితులకు అండగా ఉంటా - ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

- బాధితులకు రూ.1.20 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ
- ప్రత్యేక అవసరాల విద్యార్థులకు మదింపు సర్టిఫికెట్ పంపిణీ

ప్రజాభూమి ప్రతినిది-సత్యవేడు ఆర్సీ ఇంచార్జి: బాధితులకు అన్నీ విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం భరోసా ఇచ్చారు. సోమవారం సత్యవేడు నియోజకవర్గంలోని పిచ్చాటూరు మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వివిధ మండలాలకు చెందిన ముగ్గురు బాధితులకు రూ. 1.20 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఇందులో పిచ్చాటూరుకు చెందిన ఓ.కృష్ణయ్య కు రూ. 36, 660లు, బుచ్చినాయుడు కండ్రిగ మండలం లోని కుక్కం బాక్కంకు చెందిన ఎన్.మునస్వామి కి రూ. 68,987లు, వరదయ్య పాలెం మండలం కడూరుకు చెందిన సి.గురవయ్యకు రూ. 14,000లు, ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాదితులు వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతూ సాయం కోసం తనను ఆశ్రయించారన్నారు. వెంటనే స్పందించి బాదితుల ఆసుపత్రి ఖర్చులకు సంబంధించిన బిల్లులతో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయాలని దరఖాస్తు చేశామన్నారు. తక్షణం స్పందించి ముఖ్యమంత్రి కార్యాలయం తన సిఫార్సును పరిశీలించి ముగ్గురు బాధితులకు రూ. 1.20 లక్షలు మంజూరు చేసిందని ఎమ్మెల్యే వివరించారు. తాను కోరిన వెంటనే బాధితులను ఆదుకున్న ముఖ్యమంత్రి కార్యాలయానికి, సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమల కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేక అవసరాల విద్యార్థులకు మదింపు సర్టిఫికెట్ పంపిణీ ప్రత్యేక అవసరాల విద్యార్థులకు మదింపు సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమం శుక్రవారం పిచ్చాటూరు జడ్పీ ఉన్నత పాఠశాల లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ మదింపు కార్యక్రమం ద్వారా ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉచితంగా ప్రభుత్వం సర్టిఫికెట్లు ను జారీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ డి.ఇలంగోవన్ రెడ్డి, టిడిపి నేతలు పద్దు రాజు, వాసు రెడ్డి, డిల్లీ బాబు, శ్రీనివాసులు రెడ్డి, ఎంఈఓ హేమ మాలిని, హెచ్ ఎమ్ గిరి ప్రకాష్, బాధితులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# మహాజన టీచర్స్ సభ్యత్వ నమోదు విజయవంతం

ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు

తిరుపతి జిల్లా చిట్టమూరు మండలంలో మహాజన టీచర్స్ అసోసియేషన్ సభ్యత్వ క్యాంపెయిన్ నీ విజయవంతముగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు పలు సమస్యలను మహాజన్ టీచర్స్ అసోసియేషన్ దృష్టికి తీసుకురావడం జరిగింది. ప్రధానంగా ఉన్నత పాఠశాలలో పని ఒత్తిడి ఎక్కువగా ఉండడం సమాంతరంగా తెలుగు మీడియం లేకపోవడం సింగిల్ టీచర్ కష్టాలు కనీసం ఒకరోజు సెలవు దొరకని దుస్థితి నెలల తరబడి చాలా పాఠశాలలో ఉపాధ్యాయులు లేక బోధన కష్టతరం కావడం మొదలైన సమస్యలను సంఘం దృష్టికి తీసుకు రావడం జరిగింది. ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిలు మరియు పిఆర్సి ఐఆర్ తక్షణమే విడుదల చేయాలని చిట్టమూరు ఎంఈవో బివి రమణయ్య ఆధ్వర్యంలో మహాజన టీచర్స్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చేమూరు.మస్తాన్ మాదిగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూడల పెంచలయ్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గొర్రెపాటిపేరయ్య, తిరుపతి జిల్లా అధ్యక్షుడు జడ చలపతి చిట్టమూరు మండలం అధ్యక్షురాలు పాదర్తి.మస్తానమ్మ ప్రధాన కార్యదర్శి ఆరు మూల పెంచల ప్రసాద్, నెల్లూరు జిల్లా అధ్యక్షుడు దుగ్గినపల్లి.రవి ప్రసాద్ పాల్గొనడం జరిగింది...



# ప్రతి మహిళ ఒక ఎంటర్ పెన్యూర్ గా ఎదగాలి

## -పిడి శోభన్ బాబు



ప్రజా భూమి ప్రతినిధి - రామచంద్రపురం

రామచంద్రాపురంమండలంలోని సి. రామాపురం గ్రామ సమైక్య. కార్యక్రమంలో గ్రామంలోని ద్రౌపతి అమ్మవారి గుడి దగ్గర వెలుగు మరియు పశు సంవర్ధక శాఖల సమన్వయముతో గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు ముఖ్య అతిథిగా డిఆర్ డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శోభన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం యొక్క కోరిక మేరకు ప్రతి ఇంటికి ఒక ఎంటర్ పెన్యూర్ గా ఎదగాలన్నారు. పీఎంఈజీపి, పిఎంఎఫ్ఎంఈ లోన్ల ద్వారా ప్రతి మహిళ 35 శాతం సబ్సిడీ పొందవచ్చని తెలియజేశారు. మహిళా సంఘాల సభ్యుల పాడి జీవనోపాధి కోసం లోన్లు రిక్వెస్ట్ పెట్టిన ప్రకారము లోన్లు మంజూరు చేస్తామన్నారు. తద్వారా ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు కొనుగోలు చేయడంలో పశుసంవర్ధన అధికారులు సూచనలు సలహాలు తీసుకుని కొనుగోలు చేయాలన్నారు. వెటర్నరీ డాక్టర్ జయ కిషోర్ మాట్లాడుతూ.. ఇన్సూరెన్స్ మరియు పశువుల నాణ్యత మరియు పాల ఉత్పత్తి కోసం పాటించవలసిన మెళకువలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపియం పి.గురుమూర్తి, సిసి టి.సుధాకర్, వివోఏ వాణి, స్వయం సహాయక సంఘ మహిళలు పాల్గొన్నారు...



ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 11

మంగళవారం 16, సెప్టెంబర్ 2025

# ఇసైజ్ఞాని ఇళయరాజా 50 ఏళ్ళ సంగీత ప్రస్థానం

- అభినందనలు తెలియజేసిన ఆర్.కె.రోజా, శెల్వమణి దంపతులు
- ఆర్.కె.రోజా తొలి సినిమాకు, ఆర్.కె.శెల్వమణి తొలి మూడు సినిమాలకూ సంగీతాన్ని అందించిన ఇళయరాజా

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

తమిళనాడు ప్రభుత్వం ఈనెల 13న నెహ్రూ స్టేడియంలో భారీఎత్తున నిర్వహించిన గోల్డన్ జూబ్లీ ఫంక్షన్ కు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన దర్శక దిగ్గజం ఆర్.కె.శెల్వమణి. రాయల్ అకాడమీ ఆద్వర్యంలో లండన్ నుంచి వచ్చిన 87 మంది సంగీత దర్శకులతో అతిపెద్ద సింఫోనీ కార్యక్రమంతో అఖండ సత్కారం. ఇసైజ్ఞాని గా సినీ సంగీత ప్రపంచంలో 50 ఏండ్లుగా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తూ 1,500 పైగా సినిమాలాకు బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్, 8,500 పైగా పాటలకు సంగీతాన్ని అందించిన గొప్ప సంగీత దర్శకుడు ఇళయరాజా సంగీత దర్శకులుగా 50 ఏండ్లు పూర్తి చేసుకొన్న సంధర్భంగా సెప్టెంబర్ 13 తేదిన చెన్నై నెహ్రూ స్టేడియంలో తమిళనాడు ప్రభుత్వం అతనికి భారీ ఎత్తున సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించింది. తమిళనాడు సియం స్టాలిన్ తో బాటు, సినీ దిగ్గజాలు రజనీకాంత్, కమలహాసన్ లతో బాటు పలువురు సినీ ప్రముఖులు హాజరై సన్మానించారు. ఈ కార్యక్రమానికి లండన్ నుంచి వచ్చిన 87 మంది సంగీత దర్శకులు భారీ సింఫోనీ కార్యక్రమం నిర్వహించగా, సినీ దిగ్గాజాలందరూ ఆయన 50ఏళ్ళ ప్రస్థానంలో తమ అనుభవాలను, మదుర స్మృతులను పంచుకొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆర్ ఆర్.కె.శెల్వమణి కూడా పాల్గొని తన అనుభవాలను పంచుకొన్నారు. తాను దర్శకత్వం వహించిన తొలి మూడు చిత్రాలకూ ఇళయరాజా సంగీతం సమకూర్చారని, ఆ మూడూ సూపర్ హిట్ అయ్యిందన్నారు. ఆ కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన ఏపి మాజీమంత్రి శ్రీమతి ఆర్.కె.రోజా సోమవారం ఉదయం భర్త శెల్వమణి, కుమారుడు కృష్ణ కౌషిక్ తో కలిసి ఇళయరాజా ఇంటికి నేరుగా వెళ్ళి అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా తన తొలి సినిమాకు కూడా ఇళయరాజా



సంగీతం సమకూర్చారని ఆమె గుర్తుచేశారు. ఇళయరాజా గోల్డన్ హ్యాండ్ వల్లే తాము ఇంతగా ఎదిగామని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. రోజా శెల్వమణి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా ఆహ్వానించడమే కాకుండా.. మీలాగే మీ కుమారుడు కూడా సినీ రంగంలో ఉన్నత శిఖరాలకు ఎదుగుతాడని పేర్కొంటూ రోజమ్మ కుమారుడు కృష్ణ కౌశిక్ ను ఆశీర్వదించారు.

# చంద్రగిరి కోటలో అంగరంగ వైభవంగా మహిళా సాధికారత జాతీయ సదస్సు

ప్రజా భూమి ప్రతినిధి – చంద్రగిరి





చంద్రగిరి రాయల్ వారి కోట హలో అంగరంగ వైభవంగా మహిళా సాధికారత జాతీయ సదస్సు సందర్భంగా ఆదివారం రాత్రి లైట్ షో కల్చరల్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. తిరుపతి జిల్లాలో నిర్వహిస్తున్న మహిళా సాధికారత పై పార్లమెంటు మరియు శాసనసభ కమిటీల జాతీయ సదస్సులో భాగంగా ఆదివారం రాత్రి చంద్రగిరి మండల కేంద్రంలోని చంద్రగిరి కోట నందు సదస్సుకు విచ్చేసిన వివిధ రాష్ట్రాలకు చెందిన డెలిగేట్లకు రాష్ట్ర శాసనసభ స్పీకర్ ఆతిధ్యం ఇస్తున్నారు. ఇందులో భాగంగా చంద్రగిరి కోట విశేషాలను తెలుపు సౌండ్ అండ్ లైట్ కార్యక్రమాన్ని సభ్యులకు ప్రదర్శిస్తున్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పార్లమెంటరీ మహిళా సాధికారత కమిటీ అధ్యక్షురాలు డి.పురందేశ్వరి, రాజ్యసభ ఉపాధ్యక్షుడు హరివంశ్ కి, ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ సి. అయ్యన్నపాత్రుడు, ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజు, ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్య దేవరలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ స్వాగతం పలికారు. అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిధులను సతీ సమేతంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాళహస్తి, చిత్తూరు ఎమ్మెల్యేలు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, గురజాల జగన్మోహన్, తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి. తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, అసిస్టెంట్ కలెక్టర్ సందీప్ రఘువంశీ, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్డిఓలు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, పర్యాటక శాఖ రీజన్ డైరెక్టర్ రమణ ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ శాసనసభ అధికారులు మరియు సిబ్బంది, ఇతర జిల్లా అధికారులు తదితరులు. పాల్గొన్నారు. చంద్రగిరి కోటలో అంగరంగ వైభవంగా మహిళా సాధికారిత జాతీయ సదస్సు సందర్భంగా లైట్ షో కల్చరల్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. పాల్గొన్న అతిధులు మరియు ప్రజా ప్రతినిధులకు మెమోంట్ లను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీసమేతముగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ..దేశ నలుమూలల నుంచి వచ్చిన అతిరథ మహారధుల రాకతో..చంద్రగిరి కోట సంస్కృతి చరిత్రలకు ప్రతీకగా నిలిచింది అన్నారు. చంద్రగిరి కోటలో జరిగిన సాంస్కృతిక వేడుకలు అతిరథ మహారధుల సమక్షంలో మరుపురాని అనుభూతిని అందించాయి. చరిత్ర సాక్షిగా నిలిచిన ఈ కోటలో ప్రతి కార్యక్రమం మనసును హత్తుకునేలా సాగింది. ఈ వేడుక విజయవంతం కావడానికి కిందిస్థాయి శ్రామికులు నుండి ఉన్నతాధికారులు వరకు అందరూ కృషి చేశారన వారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు...

# శెట్టిపల్లి ప్లాటుదారులకు న్యాయం చేస్తాం - ఆర్డిఓ హామీ




ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

శెట్టిపల్లి భూముల్లో మిగిలిపోయిన ప్లాటుదారులకు జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి న్యాయం చేస్తామని బాధితులను ఉద్దేశించి తిరుపతి ఆర్ డి ఓ హామీ ఇచ్చారు. సోమవారం బాధితులు తిరుపతి ఆర్ డి వో ఆఫీస్ వద్ద తమకు కూడా కనీసం రెండు సెంట్లు ప్లాట్లు ఇచ్చి న్యాయం చేయాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ ల్యాండ్ పూలింగ్ చర్చల సందర్భంగా శెట్టిపల్లికి సంబంధించి ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని ఆనాటి జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న స్పష్టంగా హామీ ఇచ్చారు. డబల్ రిజిస్ట్రేషన్ జరిగి మోసపోయి ఉన్నప్పటికీ వారికి న్యాయం చేయడం తమ ధర్మం అని తెలిపారు. వీరు లక్షలాది రూపాయలు రిజిస్ట్రేషన్ రూపంలో ప్రభుత్వానికి చెల్లించి ఉన్నారన్నారు .ప్రభుత్వం తరఫున పత్రికలో ఇచ్చిన నోటిఫికేషన్ లో వారు అనుభవంలో ఉన్నట్టు పేర్లను ప్రకటించి ఉన్నారు. ప్రభుత్వం ఈ ఆధారాలను పరిగణలోకి తీసుకొని ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని ఆయన కోరారు. శెట్టిపల్లి ప్లాట్ల పోరాట కమిటీ అధ్యక్షులు ఏ. రాధాకృష్ణ మాట్లాడుతూ అందరికి న్యాయం జరిగితేనే ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందని తెలిపారు.పి ఈ పోరాటానికి ప్రొసీడింగ్ వచ్చిన ప్లాటుదారులు రైతులు అండగా ఉంటామని తెలిపారు. అనంతరం ఆర్డీవో గారికి వినతి పత్రం సమర్పించారు. ఆర్డిఓ గారు మాట్లాడుతూ గతంలోనే సిపిఎం నాయకులు ఈ సమస్యను తన దృష్టికి తీసుకు వచ్చినట్లు ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేటట్లు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చినబాబు, శ్రావణ్, రాజశేఖర్, మధుమోహన్, అమ్ములమ్మ, కుప్పమ్మ జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ..

### - స్కూల్ మేళా స్వచ్ఛంద సంస్థ ఆదర్శ కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :

మండలం లోని ముచ్చువోలు, ఓబులాయిపల్లి, అక్కుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పేద మరియు మెరిట్ విద్యార్థులను గుర్తించి 6 మంది విద్యార్థులకు స్కూల్ మేళా స్వచ్ఛంద సంస్థ విద్యాసామగ్రి పంపిణీ చేసింది. ఈ సందర్భంగా ముచ్చువోలు జిల్లా పరిషత్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ శర్మ మాట్లాడుతూ పేద విద్యార్థులను గుర్తించి వారిని ప్రోత్సహించడం అభినందనీయమని తెలిపారు. స్కూల్ మేళా సంస్థ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత పదేళ్లుగా శ్రీకాళహస్తి, ఏర్పేడు, తొట్టంబేడు మండలాల్లో 20 పాఠశాలల్లో 250 మంది మెరిట్ విద్యార్థులకు విద్యాసామగ్రి అందిస్తున్నామని చెప్పారు. ప్రగతి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరమని అభినందించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి ప్రియదర్శిని, ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ అసిస్టెంట్ చందన, అక్కుర్తి ఓబులాయిపల్లి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# పురందరేశ్వరి ని కలిసిన డాక్టర్ చంద్రప్ప

### - జాతీయ మహిళా సాధికారత సదస్సు సందర్భంగా శుభాకాంక్షలు

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :



తిరుపతి పట్టణంలో జరుగుతున్న జాతీయ మహిళా సాధికారత సదస్సు సందర్భంగా రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు, బీజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందరేశ్వరి ని బీజేపీ తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప తనయుడు తరుణ్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పురందరేశ్వరి కి శ్రీకాళహస్తి ప్రసిద్ధ కలంకారి వస్త్రాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. మహిళా సాధికారత అంశంపై జరుగుతున్న సదస్సులో పాల్గొనడం పట్ల పురందరేశ్వరి ఆనందం వ్యక్తం చేశారు. మహిళల ఆర్థిక, సామాజిక, రాజకీయ ప్రగతికి అందరూ తోడ్పాటు అందించాలని ఆమె పిలుపునిచ్చారు.

# ఎన్.బి.కె.ఆర్ ఐఎస్టి లో ఇంజనీర్స్ డే

ప్రజాభూమి ప్రతినిధి – కోట





తిరుపతి జిల్లా విద్యానగర్ లోని స్థానిక ఎన్.బి.కె.ఆర్ ఐఎస్టిలో భారతరత్న డా.మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డేని నిర్వహించారు. ఇందులో భాగంగా కళాశాల డైరెక్టర్ డా.వి. విజయ కుమార్ రెడ్డి, విశ్వేశ్వరయ్య, చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తూ తన ఇంజనీరింగ్ నైపుణ్యం, పరిజ్ఞానంతో దేశాన్ని అభివృద్ధి వైపు అడుగులు వేసేలా అహర్నిశలు కష్టపడిన మోక్షగుండం విశ్వేశ్వరయ్యను భారతీయ ఇంజనీరింగ్ పితామహుడిగా అభివర్ణించారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా.పి.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ..నేటి భారతీయ నవయువ ఇంజనీర్లు సమాజంలో ప్రస్తుతం మనం ఎదురుకుంటున్న వరదలు వంటి సమస్యలకు ఇంజనీరింగ్ రంగం ద్వారా పరిష్కారం వెతికి దేశం ముందుంచాలని అప్పుడే మనం విశ్వేశ్వరయ్య కన్న కలలు ఆశయాలు సాధించిన వారమవుతామని తెలియజేసారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు వ్యాస రచన, టెక్నికల్ క్విజ్, పోస్టర్ ప్రెజెంటేషన్ పోటీలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు కళాశాల డైరెక్టర్ చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా.వి.విజయ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.ఎం.శ్రీనివాసులు, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా.పి.వి.సుబ్బారెడ్డి, డీన్ అడ్మినిస్ట్రేషన్ డా.డి. శ్రీనివాస్, సివిల్ ఇంజనీరింగ్ అసోసియేషన్ ఇంచార్జ్ పి.దిలీప్ కుమార్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# గ్రామ, వార్డు స్థాయి నుంచి జనసేన పార్టీని బలోపేతం చేయండి

### -చంద్రగిరి నియోజకవర్గం వర్గ ఇంచార్జ్, దేవర, మనోహర్

ప్రజాభూమి – తిరుపతి రూరల్



చంద్రగిరి నియోజక వర్గ వ్యాప్తంగా తిరుపతి రూరల్ మండలం జనసేన పార్టీ ఇంచార్జ్, పగడాల యువరాయల్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జనసేన పార్టీని గ్రామ స్థాయి, వార్డు స్థాయి నుండి బలోపేతం చేయాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర, మనోహర పార్టీ నాయకులు, కార్యకర్తలకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా దేవర, మనోహర మాట్లాడుతూ..చంద్ర గిరి నియోజకవర్గంలో 34 గ్రామ పంచాయతీలు ఉన్నాయని ప్రతి పంచాయతీ నందు బూతు స్థాయి నుంచి పార్టీ ఏజెంట్లకు జాగ్రత్తలు, సూచనలు ఇవ్వాలన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కూటమి నాయకుల ఐకమత్యంతో అన్ని స్థానాలు గెలుపొందాలని దేవర, మనోహర సూచించారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర కార్యదర్శి, సుభాషిని, పాకాల మండల అధ్యక్షుడు, గురునాథ్, సీనియర్ నాయకులు గోపి రాయల్, విజయనిర్మల, న్యూ మంగళం జనసేన పార్టీ నాయకుడు, బాబు యాదవ్ మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు...

# ప్రభుత్వ అనాదీనం భూములను ఆక్రమించి రొయ్యల సాగు



ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు

తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం పిట్టివానిపల్లి గ్రామంలో ప్రభుత్వ అనాదినం భూములను ఆక్రమించి రొయ్యలు సాగు చేస్తున్నారని గ్రామస్తులు తాసిల్దార్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. గ్రామంలో కొందరు భూస్వాములు ఇష్టా రాజ్యంగా ప్రభుత్వ భూములు ఆక్రమించి రొయ్యల సాగు చేస్తున్నారని ఈ విషయమే గతంలో కూడా తాసిల్దార్ తెలియ చేయడం జరిగింది అన్నారు. కనీసం పొలాల్లోకి వెళ్లేందుకు దారి కూడా లేకుండా అనాధనం భూములు అక్రమంగా రొయ్యలు గుంటలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ భూములు కాపాడవలసిన విఆర్ఓ భూస్వాములు కొమ్ముకాస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. రోడ్డు పక్కన భూమిని సైతం జెసిబితో చదును చేసి రొయ్యల గుంటలు చేస్తున్నారు. కాపాడాల్సిన అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్థలు ఆరోపిస్తున్నారు. తాహిసిల్దారు నరేష్ కూ గ్రామస్థులు భూమి ఆక్రమణలు పై గ్రామస్తులు ఫిర్యాదు చేయడం జరిగిందని వీఆర్వో ఆర్ఐ సర్వేయర్ ని పంపి విచారిస్తామన్నారు. ప్రభుత్వ అన్నదినం భూములను ఆక్రమించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తాహసిల్దార్ నరేష్ హెచ్చరించారు..

# సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ - ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమి ప్రతినిధి – తిరుపతి రూరల్



తిరువతి రూరల్ మండలం పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్‌లోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తిరుపతి, పాకాల, చంద్రగిరి, రామచంద్రాపురం, చిన్నగొట్టుగల్లు, యర్రావారిపాలెం మండలాలకు సంబందించిన పలువురికి సిఎంఆర్ఎఫ్ సహాయనిధి ద్వారా సుమారు 27 లక్షల 50వేల 470 రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం అనారోగ్య ,ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుదు దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే తక్షణమే స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనారోగ్య, ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయాలని ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కష్టకాలంలో మా కుటుంబాలను ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన భాధిత కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# ఉద్యోగులకు డిఏను ప్రకటించాలి

ప్రజాభూమి ప్రతినిధి –సత్యవేదు ఆర్సీ ఇంచార్జి:



ఏపీఎన్జీవో ఉద్యోగులకు దసరాకు ఒక డిఏను ప్రకటించాలని ఏపీ ఎన్జీవో జిల్లా అడ్ హక్ కమిటీ చైర్మన్ సురేష్ బాబు కోరారు. సోమవారం సత్యవేదు ఎన్జీవో భవనంలో ఏపీఎన్జీవో సభ్యుల సమావేశాని నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ ఏపీ ఎన్జీవోస్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. ఇందులో భాగంగా పెండింగ్ బకాయిలను విడుదల చేయాలన్నారు. పిఆర్సి కమిషన్ను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడచిన ఏపీ ఎన్జీవో ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని ఆయన కోరారు.తదనంతరం ఏపీ ఎన్జీవో సత్యవేదు తాలూకా నూతన కార్యవర్గం ఎన్నికపై చర్చించారు.వచ్చే నెలలో నూతన కార్యవర్గం ఏర్పాటు కానుంది. ఈ నేపథ్యంలో సభ్యత్వ నమోదు ప్రారంభమయ్యాయి. ఈ సమావేశంలో ఏపీ ఎన్జీవో జిల్లా అడ్ హక్ కమిటీ కన్వీనర్ రఘు, ట్రెజరర్ లలిత్ కుమార్, సభ్యులు శ్యాముల్, ఓం ప్రసాద్, ముత్యాలయ్య, నితిన్, వినోద్, కాంచన తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంగిలాల మస్తానయ్య కుటుంబాన్ని పరామర్శించిన కొడవలూరు

ప్రజా భూమి ప్రతినిధి – వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండలం వాకాడు గ్రామంలో రెండు రోజుల క్రితం ఇంగిలాల చిన్న మస్తానయ్య చనిపోవడంతో విషయం తెలుసుకుని తిరుపతి జిల్లా వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు కొడవలూరు దామోదర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు ఏనుగు సుధాకర్ నాయుడు సోమవారం మధ్యాహ్నం వాకాడులోని చిన్న మస్తానయ్య కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ సాగరం ఫౌండర్ దామా విజయ్ కుమార్ వాకాటి రవికుమార్ పాల్గొన్నారు...

# మొబైల్ ఐఈసి వాహనం ప్రారంభ కార్యక్రమము

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆదేశాలతో జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ – టిబి కార్యాలయం ఆధ్వర్యంలో మొబైల్ ఐఈసి ప్రచార రథం ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి డా.బాలకృష్ణ నాయక్ ప్రారంభించిన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం విడుదల చేసిన నూతన ప్రచార పుస్తకాలు, పత్రికలు మరియు క్యూ ఆర్ కోడ్ పత్రాలు ఆవిష్కరించారు. ఈ ప్రచార రథం జిల్లా లో నిర్దేశించిన ప్రదేశాలు, కాలేజీ లు, పాఠశాలలు తిరిగి హ్చ్ఐవి గురించి అవగాహన కల్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమములో జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు టిబి అధికారి డా. శైలజ గారు,జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం నుండి కోటిరెడ్డి, సురేంద్ర , మంజునాథ్ పుల్లయ్య,డా.రాజు నాయక్ , మురళి , పలు స్వచంద సంస్థలు సిబ్బంది పాలొన్నారు.

ప్రజాభూమి

తూర్పుగోదావరి 12

మంగళవారం , 16 సెప్టెంబర్, 2025

## కుడోలో గోల్డ్ మెడల్ సాధించిన మోడరన్ కాలేజి విద్యార్థిని కీర్తి అమూల్య



ప్రజాభూమి, రామచంద్రపురం

రామచంద్రపురం మోడరన్ జూనియర్ కాలేజీ నందు ఫస్ట్ ఇయర్ సీఈసీ చదువుతున్న వి. కీర్తి అమూల్య ఈ నెల 14 న వైజాగ్ లో జరిగిన కుడో స్టేట్ లెవెల్ కాంపిటీషన్ లో గోల్డ్ మెడల్ సాధించి సత్తా చాటింది. అనకాపల్లి ఎమ్మెల్యే కొనతల రామకృష్ణ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకుంది.ఈ సందర్భంగా సోమవారం మోడరన్ కాలేజీ నందు జరిగిన అభినందన సభలో కీర్తి అమూల్యను మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు. ప్రిన్సిపాల్ సి.హెచ్.రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్.ప్రకాష్,అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్, మోడరన్ జూనియర్ కాలేజ్ స్టాఫ్ అభినందించారు. ఈ సందర్భంగా జి.వి.రావు మాట్లాడుతూ కీర్తి అమూల్య భవిష్యత్తులో మరిన్ని జాతీయ,అంతర్జాతీయ టోర్నమెంట్లలో ప్రతిభ చాటి ఉన్నత స్థానాన్ని చేరాలని ఆకాంక్షించారు. అనంతరం కీర్తి అమూల్య మాట్లాడుతూ తమ కుటుంబం హాసన్ బాద గ్రామంలో నివాసం ఉంటామని, తండ్రి ఆనందబాబు ఫీల్డ్ అసిస్టెంట్ కాగా, తల్లి పద్మ గృహిణి అని పేర్కొన్నారు. అక్టోబర్ లో గుజరాత్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో మెరుగ్గా రాణించడానికి కృషి చేస్తున్నానని, అలాగే అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని దేశానికి పేరు తీసుకురావడమే తన లక్ష్యమన్నారు.

## ఘనంగా గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ పుట్టినరోజు వేడుకలు



ప్రజాభూమి ,కాజులూరు.

గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ పుట్టినరోజు వేడుకలను మండల పరిధిలో గల కూటమి పార్టీకి చెందిన పలువురు నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు సోమవారం ఎస్సై మోహన్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా కాజులూరు మండల పరిధిలో టిడిపి ,జనసేన, బిజెపి, పార్టీలకు చెందిన పలువురు ప్రముఖులు ఆయనను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మోహన్ కుమార్ ని పలువురు శాలువాలు కప్పి పూలమాలలు వేసి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం గొల్లపాలెం గ్రామానికి చెందిన తోట కృష్ణ ఆధ్వర్యంలో పలువురు కూటమి నేతలు కేకును కట్ చేయించి ఒకరు ఒకరు తినిపించుకుని తమ అభిమానాన్ని చాటుకున్నారు.అలాగే మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ ఆధ్వర్యంలో పలువురు బిజెపి శ్రేణులు ఎస్ఐ మోహన్ కుమార్ ని ఘనంగా సత్కరించారు.అనంతరం ఇక్కడకు విచ్చేసిన ప్రతీ ఒక్కరూ ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించి ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకల్లో బిజెపి కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు,జక్కా శ్రీనివాస రావు, గుండారపు శ్రీను, బండారు సత్యనారాయణ,పైడికొండల రామకృష్ణ,తోటకృష్ణ, వడ్డిశ్రీనివాస రావు , కదలి రాంపండు, వడ్డి చిన వీరబాబు ,ఆకుల సతీష్ , ఒంటెద్దు వెంకటేశ్వరరావు, బళ్ళ ఈశ్వరరావు ,మాతా నాగరాజు ,కోకాహరి ,అయినాల షతీష్ ,బొమ్మిడి సోమాలమ్మ ,రాజు, శ్రీను, మండలానికి చెందిన పలువురు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## హాసన్ బాధలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన సర్పంచ్ సతీష్ రావు



ప్రజాభూమి, రామచంద్రపురం.

రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు గ్రామ మహిళలకు రేషన్ స్మార్ట్ కార్డ్స్ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రేషన్ వినియోగదారులు సరుకులు తీసుకోవడంలో మరింత సులభతరం చేయడానికి, ఎలాంటి అవతావకలు జరగకుండా ఉండడానికి కూటమి ప్రభుత్వం స్మార్ట్ కార్డు ఇవ్వడం జరిగిందని సర్పంచ్ పేర్కొన్నారు.ఈనెల 17వ తేదీ ప్రధాని మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని అక్టోబర్ 2వ తేదీ వరకూ సేవా పక్షోత్సవాలు నిర్వహించనున్నట్లు సర్పంచ్ తెలియజేశారు.అందులో భాగంగా మొక్కలు నాటడం, మెడికల్ క్యాంప్, క్రీడలు,రక్తదాన శిబిరాలు, సామాజిక,సాహిత్య,కళలు, క్రీడలు,విద్య వంటి రంగాలలో విశేష కృషి చేసిన వారిని సన్మానించడం,స్వదేశీ వస్తువుల వాడకంపై ప్రచారం, వికసిత భారత్, ఆత్మ నిర్భల్ భారత్,డిజిటల్ ఇండియాపై చిత్ర లేఖన పోటీలు,ఖాదీ వస్తువులు కొనుగోలు వంటి అనేక సేవా కార్యక్రమాలు రామచంద్రపురం రూరల్ గ్రామాలతో పాటు హసన్ బాద గ్రామంలో కూడా నిర్వహించబడునని,డా:బి. ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ ఆదేశానుసారం ఈ సేవా పక్వాడ 2025 కార్యక్రమానికి మండల బిజెపి అధ్యక్షుడు ఆకిటి శ్రీ కృష్ణ ఆధ్వర్యంలో రామచంద్రపురం మండల కన్వీనర్గా తాను,కో కన్వీనరులుగా ఇంధన సత్యనారాయణ,తోలేటి సూర్య వ్యవహరిస్తున్నట్లు సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాజులూరులో సేవాకార్యక్రమాలకు జనసేన యువనేత నాగేంద్ర శ్రీకారం

### తనయుడు సంకల్పంలో తల్లి దండ్రులు ప్రోత్సాహం

ప్రజాభూమి,కాజులూరు.



జనసేన పార్టీ అధినేత,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో పయనిస్తున్న బందనపూడి సర్పంచ్ దేగల తిరుమల వేణి సత్యనారాయణ తనయుడు జనసేన యువనేత దేగల నాగేంద్ర తాను దేగల నాగేంద్ర ఫౌండేషన్ (డిఎన్ఎఫ్) ద్వారా చేయదలచుకున్న సేవా కార్యక్రమాలను మండల కేంద్రమైన కాజులూరులో శ్రీకారం చుట్టారు. ఈ మేరకు ఆదివారం నాగేంద్ర తల్లిదండ్రులు తిరుమలవేణి సత్యనారాయణలునాగేంద్ర ఇటీవల దత్తత తీసుకున్న అన్యం కృష్ణవేణిని, ఆ కుటుంబాన్ని కలిసారు.ఈసందర్భంగా నాగేంద్రకు సోదరి సామాను రాలు అయిన కృష్ణవేణికి సర్పంచ్ దంపతులు చేతులమీదుగా కొత్తబట్టలు అందజేసి ఆ కుటుంబంతో కొంతసేపు ముచ్చటించి తమ ఆనందాన్ని వారితో పంచుకున్నారు. అంతటితో ఆగకుండా కాజులూరులో ఆదివారం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టారు.ఇందులో భాగంగా గ్రామంలో నిర్మాణంలో ఉన్న రామాలయ షేడ్ నిర్మాణానికి రూ.25,000 రూపాయలు రామాలయ కమిటీకి సర్పంచ్ దంపతులు అందచేసారు.అలాగే ఇదే గ్రామంలో అవసరం కోసం ఎదురు చూస్తున్న రెండు కుటుంబాలకు స్థానిక అభిమానుల కోరికి మేరకు ఒక్కో కుటుంబానికి రూ.5,000 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందచేసారు.దీంతో నాగేంద్ర అభిమాన నేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజున ఇక్కడ గ్రామంలో నాగేంద్ర ఇచ్చిన హామీ మేరకు ఆదివారం దేగల నాగేంద్ర ఫౌండేషన్ ద్వారా ఆయన తల్లిదండ్రులు తిరుమలవేణి సత్యనారాయణ చేతుల మీదుగా ఈ సేవా కార్యక్రమంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. దీంతో గ్రామంలో నాగేంద్ర సేవా దృక్పథానికి స్థానిక గ్రామ సభలు ఫిదా అయిపోయారు. కారణం గతంలో మాటలతో సరిపెట్టే వారిని చవిచూసిన ప్రజలు తాను ఇచ్చిన మాటను తూచా తప్పకుండా అమలు జరిపే సహృదయంతో పార్టీలు,కులమతబేదాలకు అతీతంగా ఆపద వస్తే నేనున్నానంటూ ముందుకు వస్తున్న నాగేంద్రకు పలువురు అభినందనలు, కృతజ్ఞతలు ,దీవెనలు అందజేశారు. కార్యక్రమాన్ని టీం నాగేంద్ర సభ్యులు దగ్గరుండి విజయవంతం చేశారు .ముఖ్యంగా తనయుడు సంకల్పంలో తల్లిదండ్రులైన తిరుమలవేణి సత్యనారాయణ ప్రోత్సాహనికి ప్రజలు జెజేలు కొడుతున్నారనడంలో సందేహం లేదు.





## స్వస్థ నారీ - సశక్త్ పరివార్ అభియాన్" కలెక్టరేట్ లో ప్రచార గోడ ప్రతుల ఆవిష్కరణ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



తూర్పుగోదావరి జిల్లా కలెక్టరేట్లో సోమవారం ఉదయం "స్వస్థ నారీ %-% సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమం ప్రచార గోడ ప్రతులను జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి మాట్లాడుతూ, తూర్పు గోదావరి జిల్లాలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించబడే "స్వస్థ నారీ - సశక్త్ పరివార్ అభియాన్" శిబిరాల ద్వారా వైద్య సేవలు అందించ నున్నట్లు తెలిపారు. మహిళలకు అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్, రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు, క్షయ వ్యాధి స్క్రీనింగ్, పోషణ అభియాన్, తల్లి - బిడ్డ సేవలు, కిశోర బాలికల ఆరోగ్య పరీక్షలు, వయో వృద్ధుల ఆరోగ్య సేవలు, మానసిక వైద్య సేవలు, అలాగే ఆయుష్ వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా డీఎంహెచ్ ఓ డా. కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ - రాష్ట్ర స్థాయి కార్యక్రమం విశాఖపట్నంలో జరగనున్నదని, అందులో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై సత్య కుమార్ యాదవ్ పాల్గొంటారని తెలిపారు. తూర్పు గోదావరి జిల్లాలో ధవళేశ్వరం పి హెచ్ సీ లో సెప్టెంబర్ 17 ఉదయం జరిగే ప్రారంభ కార్యక్రమానికి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి, ఇతర ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్, ఇతర వైద్య ఆరోగ్య అధికారులు, తదితరులు హాజరుకానున్నారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కే వెంకటేశ్వర రావు, సిపివో ఎల్ అప్పల కొండ, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవ రావు, తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యపై గళం విప్పిన ప్రజాప్రతినిధులు

### కాజులూరు మండల సమావేశంలో చర్చ.

ప్రజాభూమి, కాజులూరు.



కాజులూరు మండల పరిదిలో మంచినీటి సమస్య తారాస్థాయిలో ఉందని పలువురు ప్రతినిధులు మండల సమావేశంలో గళం విప్పారు. ఈ మేరకు సోమవారం కాజులూరు మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో రాంబాబు ఆధ్వర్యంలో ఎంపీపీ మాత భారత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ జెఇ రూప మాట్లాడుతుండగా మండలానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు ఒకసారిగా లేచి తమ తమ గ్రామాల్లో త్రాగునీటి సమస్య తారాస్థాయిలో ఉందని ధ్వజమెత్తరు. ముఖ్యంగా గ్రామాల్లో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించలేకపోతున్నామని సవదృష్టికి తీసుకువచ్చారు. అలాగే గ్రామాల్లో ప్రతి చోట మోటర్లు వేయడం ద్వారా వచ్చే కొద్దిపాటి త్రాగునీరు శివారు ప్రాంతాలకు రావటం లేదని , ట్యాంకర్ నుండి నీరు వదిలే సమయంలో కరెంటు కట్ చేస్తే తప్ప త్రాగునీరు ప్రజలకు అందించలేని పరిస్థితి నెలకొందని పలువురు ప్రజాప్రతినిధులు అన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రాంబాబు మాట్లాడుతూ గతంలో జిల్లా కలెక్టర్ అనుమతితో బంధనపూడి గ్రామం నుండే మోటార్లను తొలగించే ప్రక్రియ మొదలు పెట్టమని అయితే ఆ విషయంలో ప్రతి ఒక్కరు ఏకతాటిపై లేకపోవడం కారణంగా విజయవంతం కాలేదన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరు సహకరిస్తే మోటర్లు తీసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని రాంబాబు ప్రజాప్రతినిధులకు తెలియజేశారు. కాజులూరు తాసిల్దార్ ఠాగూర్ మాట్లాడుతూ రెవెన్యూ సంబంధించి మండల పరిధిలో దళారుల నమ్మవద్దని నేరుగా అధికారులు కలిసి తమ తమ అవసరాలు తీర్చుకోవాలని కోరారు. అదేవిధంగా మండలంలో వాస్తవానికి సోమవారం మాత్రమే గ్రీవెన్స్ నిర్వహిస్తామని కానీ తాను ప్రతిరోజు మండల రెవెన్యూ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహిస్తున్నానని రెవిన్యూ పరంగా ఏ పనులు ఉన్నా నేరుగా రావచ్చు అని ఆయన సభలో తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి వి . అశోక్ మాట్లాడుతూ మండలంలో యూరియా కొరత లేకుండా రైతులకు అందజేశామన్నారు. ఆధునిక పరమైన అవసరాలకు రైతులకు డ్రోన్లు కొనుగోలు కోసం రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని పది లక్షల రూపాయల విలువచేసే డ్రోన్లకు రెండు లక్షల రూపాయలు కడితే ఇవ్వనున్నట్లు ఏవో పేర్కొన్నారు. ఇప్పటికే మండల పరిధిలో కోలంక గొల్లపాలెం గ్రామాలకు ఇవ్వడం జరిగిందన్నారు. మంజేరు సొసైటీలో ఎరువులు బ్లాక్ మార్కెట్కు తరలించి అమ్మేసారని వాటిపై ఎంక్వయిరీ చేసి తగు చర్యలు తీసుకోవాలని మంజేరు సర్పంచ్ గుంటూరి అప్పారావు సభ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఏవో మాట్లాడుతూ ఈ విషయంలో ఎంక్వయిరీ చేసి ఆరోపణలు రుజువైతే లైసెన్సుల సైతం రద్దు చేసేందుకు వెనకాడబోమని విచారణ చేపడతామని అశోక్ తెలిపారు. అలాగే మంజేరు సొసైటీ శీల,వంటి తాడి, మంజేరు గ్రామాలకు చెందినప్పటికీ సొసైటీ చైర్మన్ తో పాటు, సీఈవో, అకౌండెంట్ సిబ్బంది మంజూరు గ్రామానికి చెందిన వారే కావటంతో ఆ సొసైటీలో భారీస్థాయిలో అవకతవకలు జరిగి రైతులకు అన్యాయం జరుగుతుందని శీల సర్పంచ్ కోమలి వెంకటరమణ సభదృష్టికి తీసుకువచ్చారు. అలాగే పలు శాఖలు చెందిన అధికారులు సభలో తమ తమ శాఖల గురించి వివరించారు. ద్రాక్షారామ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిస్వంత్ రాయ్ మాట్లాడుతూ సోసైటి పరంగా రైతులకు ఎఅవసరం ఉన్నా మండల పరిధిలో గల డైరెక్టర్లు ద్వారా తమ దృష్టికి తీసుకువస్తే అందుబాటులో ఉంటూ పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.అందరంకలిసి మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేద్దామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, కార్యదర్శులు, సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రులు, జిల్లా కలెక్టర్



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

అమరావతి రాష్ట్ర రాజధాని లోని వెలగపూడి సచివాలయం లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ల సమావేశంలో సోమవారం తొలి రోజు తూర్పు గోదావరి జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు, జిల్లా మంత్రి, రాష్ట్ర పర్యటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం 15 నెలల పాలన పూర్తి చేసుకుందని, దేశాన్ని నెంబర్ 1 స్థాయికి తీసుకెళ్లే ఆకాంక్షతో ప్రధాని మోదీ పనిచేస్తున్నారని పేర్కొన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ 11వ స్థానంలో నుండి 4వ స్థానానికి చేరిందని, మరో 22 ఏళ్లలో స్వాతంత్ర్యం వందేళ్లు పూర్తి అయ్యే సమయానికి భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సంస్కరణలు వద్దన్న రాజకీయ పార్టీలు గతంలో మనుగడ కోల్పోయినట్లు గుర్తు చేశారు. కేంద్రం వికసిత్ భారత్ 2047 ప్రణాళికను రూపొందించగా, ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్ర విజన్ 2047ను సిద్ధం చేసిందని, ఇది అధికారులందరికీ మార్గదర్శిగా ఉండాలని అన్నారు. ప్రస్తుతం వృద్ధిరేటు 10.5 శాతం ఉందని, ఈ ఏడాది తలసరి ఆదాయాన్ని రూ.3.47 లక్షలకు తీసుకెళ్లే లక్ష్యంతో కృషి చేస్తున్నామని తెలిపారు. 2029 నాటికి రాష్ట్ర జీఎస్డీపీని రూ.29 లక్షల కోట్లకు, తలసరి ఆదాయాన్ని రూ.4.67 లక్షలకు చేర్చడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ఆర్థిక అసమానతలను తగ్గించడం తమ విధానమని, జిల్లాల రూపురేఖల్ని మార్చడంలో కలెక్టర్ల బాధ్యత అత్యంత కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు.

## రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీ లు ప్రారంభించి నేటికీ రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మేడపాటి షర్మిళ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆంధ్ర రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీ లు ప్రారంభించి నేటికీ రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సోమవారం రాజమండ్రి లో ఉన్న మెడికల్ కాలేజీ దగ్గరమాజీ మంత్రి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ఆధ్వర్యంలో రాజంపేట నియోజవర్గ శాసనసభ్యులు ఆకేపాటి అమరనాథరెడ్డి మాజీ శాసనసభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డి కోరముట్ల శ్రీనివాసులు జక్కంపూడి గణేష్ తో కలిసి కేక్ కట్ చేసిన మాజీ ఏపీ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్పర్సన్,మాజీ రుడా చైర్పర్సన్ మేడపాటి షర్మిళ రెడ్డి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు

## ధవలేశ్వరంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు ఘన నివాళి

ప్రజా భూమి ప్రతినిధి ధవలేశ్వరం



మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలను పురస్కరించుకొని సోమవారం ధవళేశ్వరం ఇరిగేషన్ కార్యాలయం ఆవరణలో అధికారులు సోమవారం ఘనంగా నివాళులర్పించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.ఇ. కె. గోపినాథ్ మాట్లాడుతూ, మహనీయుడు విశ్వేశ్వరయ్య దేశ అభివృద్ధిలోనే కాకుండా ఇరిగేషన్ రంగంలో విశిష్టమైన కృషి చేశారని పేర్కొన్నారు. కృష్ణరాజసాగర డ్యాం నిర్మాణంలో తన ప్రతిభను ప్రదర్శించి నీటి పారుదల ప్రాజెక్టుల ప్రాధాన్యతను చాటడమే కాకుండా, ఆటోమేటిక్ స్లూయిస్ గేట్ల రూపకల్పనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి వ్యవసాయానికి అనుకూలంగా నీటి నియంత్రణ సాధ్యమయ్యేలా ఆయన కృషి చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ విభాగంలోని ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తమ సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ శాఖ జే ఏ సి డిమాండ్

### నల్ల బ్యాడ్జ్ లు ధరించి విధులకు హాజరు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు జగ్గంపేట జేఏసీ ఆధ్వర్యంలో 1104 యూనియన్ అధ్యక్షులు పి శ్రీనివాసరాజు యర్రవరం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన సోమవారం చేపట్టారు.దశల వారి నిరసన లో భాగంగా నల్ల బ్యాడ్జ్ లు ధరించి విద్యుత్ శాఖ ఉద్యోగుల విధులకు హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ,విద్యుత్ శాఖను ప్రేవేటీకరణ,కు రాష్ట్ర జేఏసీ వ్యతిరేకమని అన్నారు.కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, విద్యుత్ శాఖ లో విధులు నిర్వహిస్తున్న సబ్యులకు నగదు రహిత వైద్యం అందించాలని డిమాండు చేశారు. దళారి వ్యవస్థను రద్దు చేయాలని అన్నారు.13 రకాల డిమాండ్లతో నిరసనలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దశల వారి నిరసనలులో భాగంగా ఈనెల 17, 18వ తేదీల్లో కాకినాడ విద్యుత్ సర్కిల్ కార్యాలయంము వద్ద లంచ్ అవర్ లో నల్ల బెడ్జ్ లతో నిరసన చేపడతామని ఈ నెల 19,20,తేదీల్లో సబ్ స్టేషన్ ల వద్ద రిలే నిరాహారదీక్ష చేపట్టనున్నామనిఈ నెల 22 వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద కలెక్టర్ కు మెమోరాండం అందిస్తాంమని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మా న్యాయమైన సమస్యలు పరిష్కారించాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో లైన్ మెన్లు కె.అప్పారావు,బాబ్జి,ఆపరేటర్లు కేలంగి సతీష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY RNI NO:APTEL/25/A1219 Phone No. Cell : 9502116677